
వరంగల్ వార్త
వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
సోమవారం 29, జూలై 2024 16 పేజీలు


# అంధుడిని ఆదుకున్న పోలీసులు

## ఇల్లులేని అంధునికి ఇల్లు నిర్మించిన ఎస్సై

## గృహ ప్రవేశంలో పాల్గొన్న ఎస్సై




*నర్సింహులపేట, ప్రభాతవార్త*

ఉద్యోగ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ,మానవ సేవయే మాదవసేవను పాటిస్తున్న స్థానిక ఎస్సై వెనుకబడిన వర్గాలకు ఆదుకోవడమే లక్ష్యంగా మండలంలోని పెద్దనాగారం గ్రామంలో మందుల నాగన్నకు చిన్నప్పుడే రెండుకండ్లు

# బెంగాలీల.. వ్యవ'సాయం'



- ములుగు జిల్లాలో బెంగాలీల వరినాట్లు...
- కూలీలు కొరత తీరుస్తున్న బెంగాలీలు
- నారు తీసేది.. నాట్లు వేసేది అంతా వారే..
- అధిక దిగుబడి వస్తుంది అంటున్న రైతులు...

2 లో..

*ములుగు జిల్లా, జులై 28, ప్రభాతవార్త :*

ములుగు జిల్లాలో మంగపేట, ఏటూరు నాగారం, తాడ్వాయి, గోవిందరావుపేట ప్రాంతాల్లో బోర్ల కింద బెంగాలీ కూలీలతో వరి నాట్లు జోరుగా సాగుతున్నాయి. సాధారణ వరి నాట్లకు బెంగాలీ వరినాట్లకు చాలా వ్యత్యాసం ఉంటుంది. బెంగాలీ పద్దతిలో ఒకే క్రమ పద్దతిలో ఒకటి లేదా రెండు మొక్కలు మాత్రమే నాట్లు వేస్తారు. సాధరణంగా సాంప్రదాయ పద్దతిలో వరి నారును మగ కూలీలు తీసి కట్టలు కట్టి నాట్లకు అందిస్తారు. ఈ నారును మనప్రాంతంలోని ఇతర ప్రాంతాల నుంచి వచ్చిన ఆడవాళ్లు నాట్లు వేస్తూ ఉంటారు. ఈ మూడు పద్దతిలో వరి నాట్లు ఒక క్రమ పద్దతి అంటూ లేకుండా గజిబిజిగా ఉంటాయి. కొన్ని చోట్ల ఒత్తుగా, మరికొన్ని చోట్ల నాట్లు పలుచగా కనిపిస్తూ ఉంటాయి. కానీ బెంగాలీ కూలీలు మాత్రం మగవారే నారుమడి నుండి నారు తీసి వారే తిరిగి ఆనారుని ప్రధాన పొలంలోకి చేర్చి నాట్లు వేసేది కూడా వారే ఉంటారు.



## పథకం వర్తించక గృహిణిల ఇబ్బందులు

# అందని ద్రాక్షలా గృహజ్యోతి




*చిన్నగూడూరు, ప్రభాతవార్త*


తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారం లోకి రావడానికి 6గ్యారెంటిలను ఎన్నికల హామిల్లో చేర్చి అధికారంలోకి వచ్చింది. ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకం నిరుపేద కుటుంబాలకు 200యూనిట్ల వరకు ఉచిత






8లో

# వర్షాలు వచ్చే.. చెరువులు నిండకపాయే



## వారం రోజులుగా చిరు జల్లులతోనే సరిపెడుతున్న వర్షం

## భారీ వర్షాల కోసం అన్నదాతల ఎదురుచూపు

## రైతు మోహంలో చిరునవ్వు కనబడేనా..!

*మహబూబాబాద్,ప్రభాతవార్త*

గత వారం రోజుల నుండి రాష్ట్రంలో భారీ వర్షాలు కురు వడంతో కొన్ని జిల్లాలో చెరువులు అలుగు పోస్తున్నాయి. గోదావరి నది సైతం ప్రమాధ హెచ్చరికలను దాటింది. ఇది ఇలా ఉంటే మహ బూబాబాద్ జిల్లాలో దీనికి పూర్తి భిన్నంగా ఉంది. వారం రోజుల నుండి నిర్విరామంగా చిరుజల్లులతో వర్షం కురుస్తూనె ఉన్నా చెరువులు












# బెంగాలీల వ్యవ'సాయం'

మొదటి పేజీ తరువాయి

సాధారణ పద్ధతిలో 25 రోజులు పైబడిన నారును వరి నాటున వేస్తూ ఉంటారు. కానీ బెంగాలీ పద్ధతిలో మాత్రం 20 రోజుల నారును నాట్లు వేస్తుంటారు. నారును లేత వయసులో నాట్లు వేయడం సమాన దూరంలో ఒక క్రమ పద్ధతిలో వరుసగా నాట్లు ఉండటంతో గాలి వెలుతురు తగిలి దుబ్బు ఎక్కువగా చేసి అధిక దిగుబడి కూడా ఎక్కువ వస్తుందని రైతులు చెబుతున్నారు. అందుకే క్రమ క్రమంగా అన్ని గ్రామాల్లో బెంగాలీ కూలీలతో వరినాట్లు వేసే వారి సంఖ్య జిల్లాలో ఏటేటా పెరుగుతూ వస్తోంది. నాట్లు వేసేందుకు కొత్త తరం వారు పొలం బాట పట్టకపోవడంతో ఉన్న స్థానికంగా



ఉన్న పాత వారే వరి నాట్లకు వెళుతున్నారు. గతంలో కన్నా ఇప్పుడు మాగాని ఆయకట్టు జిల్లాలో పెరిగింది. రాను రాను వ్యవసాయ పనులకు కూలీలు దొరకని పరిస్థితులు నెలకొంటున్నాయి. వీరి రాకతో స్థానికంగా ఉన్న కూలీల కొరత తీరుస్తూ సకాలంలో నాట్లు జరిగేందుకు రైతులకు సహకరిస్తున్నారు. వరినాటే కూలీల కొరత ఉన్న సమయంలో 25 రోజులకు లోపు నాట్లు వేయాల్సిన వారు 30 నుండి 40 రోజుల నారును తీసుకొని నాట్లు వేయాల్సిన పరిస్థితి ఏర్పడి దిగుబడి దగ్గిన సందర్భాలు అనేకం ఉన్నాయి. ఇదే బెంగాలీ కూలీలు ఉన్న కొన్ని చోట్ల స్థానిక రైతులు 25 రోజుల లోపు సకాలంలో వరి నాట్లను పూర్తిచేసి మంచి దిగుబడి సాధించిన సందర్భాలు ఉన్నాయి. బెంగాలీ కూలీలు వేసిన నాట్లు పైరు ఆశాజనకంగా ఉండటం, దిగుబడులు కూడా ఆశాజనకంగా ఉండటంతో గ్రామల్లో బెంగాలీ వరినాట్లకు ప్రాధాన్యత పెరిగింది. వీరికి డిమాండ్ ఏర్పడడంతో గతంలో ఎకరానికి నారుతీత, నాట్లు వేయడానికి రూ. 4000 తీసుకుంటే నేడు రైతుల అవసరాన్ని బట్టి రూ. 5000 వరకు బెంగాలీ కూలీలకు చెల్లిస్తున్నారు. ఒకరోజులో 20 మంది బెంగాలీ కూలీలు సుమారు 6 ఎకరాలు ఒక క్రమ పద్ధతిలో వరి నాటగలరు.

**నరేష్, కౌలురైతు రామచంద్రుని పేట..**



నేను 15 ఎకరాలలో కౌలు వ్యవ సాయం చేస్తున్నాను. గత మూడు సంవత్సరాలుగా బెంగాలీ కూలీలతో వరి నాట్లు వేయిస్తున్నాను. సాధరణ పద్ధతిలో వరి నాట్లకు అయ్యే ఖర్చు కన్నా బెంగాలీ పద్ధతిలో ఖర్చు తగ్గుతుంది. దిగుబడి పెరుగు తుంది. సాధారణ వరినాట్లు కన్నా బెంగాలీ కూలీల వరినాట్లు నాటిన చేలో నాలుగు బస్తాల దిగుబడి అదనంగా వచ్చింది.

**వరి సాగులో కాలిబాట వల్ల లాభాలు..**

**వి.విజయచంద్ర,**

**ములుగు జిల్లా వ్యవసాయ శాఖ అధికారి :**

సాంప్రదాయ పద్ధతిలో గజిబిజిగా ఉండే వరినాట్లకు ఒక క్రమ పద్ధతిలో నాటే వరి నాట్లకు వ్యత్యాసం ఉంది. ఒక క్రమ పద్ధతిలో వరి నాట్లలో వరి మొక్కలు సాళ్ల పద్ధతిలో ఉంటున్నాయి. 25 రోజుల లోపు నారు నాటడం వలన వరిలో అధిక పిలకలు వచ్చి దిగుబడి పెరుగుతుంది. తూర్పు, పడమర దిక్కులుగా వరిలో కాలి బాటలు ఏర్పాటు చేయడం వలన సూర్యరష్మి ధారళంగా మొక్కలపై పడటంతో సుడిదోమ ఉధృతి తగ్గుతుంది. క్రమ పద్ధతిలో పెట్టిన నాట్ల వలన వరిలో పిలకలు అధికంగా వస్తాయి. క్రమ పద్ధతిలో నాటిన వరిలో చీడపీడల సస్యరక్షణకి చర్యలు చేపట్టడానికి రైతులకు అనుకూలంగా ఉంటుంది.

## పోచమ్మ తల్లి బోనమెత్తిన చిన్నారి సహస్ర

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

ఆషాఢ మాసంలో జరుపుకునే బోనాల ఉత్సవాల్లో భాగంగా పట్టణానికి చెందిన జర్నలిస్టు సుంక వాసవి మహేష్‌ల కూతురు చిన్నారి సుంక సహస్ర పోచమ్మ తల్లి బోనం నెత్తిన ఎత్తి తల్లికి పూజలు నిర్వహించి, నైవేద్యాలు సమర్పించింది. గత పది ఏళ్ల నుంచి ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఆదివారం పోచమ్మ తల్లి బోన ఎత్తి, ఈ సందర్భంగా పట్టణ ప్రజలందరూ ఆయురారోగ్యాలు, సుఖ సంతోషాలతో ఉండాలని, రైతుల పంటలు సమృద్ధిగా పండి రైతులు ఆర్థికంగా ఎదగాలని తల్లికి మొక్కులు అప్పజెప్పి అమ్మవారిని కోరుకున్నానని పేర్కొంది. ఈ కార్యక్రమంలో సత్యమ్మ, వాసవి, సాయి సత్యక్, శ్యామ్, రమ్య, రుత్విక్, సాయి, అన్విత్ సాయిలు పాల్గొన్నారు.

## ఇద్దరు చిన్నారులకు అండగా అల్లం దంపతులు

*సుల్తానాబాద్, ప్రభాతవార్త.*

ఇటీవల రోడ్డు ప్రమాదంలో నిరుపేద వడ్రంగి శ్రీనివాస్ మృతి చెందాడు. మృతునికి ఇద్దరు కూతుళ్లు కాగా, విషయం తెలుసుకున్న సుల్తానాబాద్ గాంధీ నగర్‌కు చెందిన సామాజిక కార్యకర్తలు, రిటైర్డు ప్రధానోపాధ్యాయులు అల్లం భాగ్యలక్ష్మి సత్యనారాయణ దంపతులు చిన్నారుల ఇద్దరు పేరు మీద స్థానిక పోస్టాఫీస్‌లో ఒక్కక్కరి పేరు మీద 5వేలు డిపాజిట్ చేసి, పాస్ బుక్కులను చిన్నారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో తుమ్మ రాజ్‌కుమార్, చిన్నారుల కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరిఖని పెద్దమ్మ ఆలయంలో ఘనంగా బోనాలు

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

గోదావరిఖని ప్రాంతంలోని పెద్దమ్మ తల్లి దేవాలయంలో ఆదివారం నాడు బోనాల పండుగను ఘనంగా నిర్వహించారు. రామగుండం ప్రజలు సుబిక్షంగా ఉండాలని పెద్దమ్మ తల్లికి బోనం సమర్పించారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకురాలు కందుల సంధ్యారాణి ముదిరాజ్ కులస్తుల ఆరాధ్య దైవం అయిన పెద్దమ్మ తల్లి బోనాల సందర్భంగా గోదావరిఖని గంగానగర్‌లో గల పెదమ్మ తల్లి ఆలయానికి కందుల సంధ్యారాణి, సింగర్ కనుకవ్వ, ముదిరాజ్ కుల మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## సింగరేణి సంస్థను రక్షించుకుందాం

**- సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య**

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

కేంద్ర ప్రభుత్వ ప్రైవేటీకరణ విధానాలను తిప్పి కొట్టి, సింగరేణి సంస్థను రక్షించుకుందామని సిపిఎం జిల్లా కార్యదర్శి వై.యాకయ్య అన్నారు. గోదావరిఖనిలోని పార్టీ కార్యాలయంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. కేంద్ర ప్రభుత్వ బొగ్గు గనుల వేలానికి వ్యతిరేకంగా సిపిఎం రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో ఈ నెల 29 నుంచి ఆగస్టు 5 వరకు సింగరేణి పరిరక్షణ యాత్ర నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 31న ఈ యాత్ర గోదావరిఖనికి చేరుకుంటుందని, ఆర్జీ1లోని పలు మైన్లలో గేట్ మీటింగ్, బైక్ ర్యాలీలు నిర్వహించడం, సాయంత్రం గోదావరిఖని ప్రధాన చౌరస్తాలో బహిరంగ సభ నిర్వహించడం జరుగుతుందని, విజయవంతం చేయాలని పిలుపు నిచ్చారు. సమావేశంలో నాయకులు ఎ.ముత్యం రావు, వేల్పుల కుమార స్వామి, ఎ.మహేశ్వరీ, ఎం.రామాచారి, జిల్లా కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

## గోదావరిఖనిలో సిపిఐ నేతల నిరసన

*గోదావరిఖని, ప్రభాతవార్త.*




గోదావరిఖనిలోని రాజీవ్ రహదారికి ఇరువైపులా సర్వీస్ రోడ్ల నిర్మాణాన్ని సరిగ్గా చేపట్టకపోవడంతో నిత్యం అనేక ప్రమాదాలు జరుగుతున్నాయని సిపిఐ నగర కార్యదర్శి కె.కనకరాజ్ అన్నారు. ఆదివారం స్థానిక బస్టాండ్ సమీపంలోని సర్వీస్ రోడ్డు వద్ద సిపిఐ నగర సమితి ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా సిపిఐ నాయకులు గోషిక మోహన్, గౌతం గోవర్ధన్‌తో కలిసి మాట్లాడారు. గోదావరి బ్రిడ్జీ నుంచి రామగుండం తహశీల్దార్ కార్యాలయం వరకు సర్వీస్ రోడ్లు అక్కడక్కడ చేపట్టి వదిలేశారని అన్నారు. బస్టాండ్ ఏరియాలో సర్వీస్ రోడ్డు గుంతల మయంగా మారి వర్షపు నీటితో నిండి వాహనదారులు ఆ గుంతల గుండా వెళ్లినప్పుడు ప్రమాదాలకు గురవుతున్నారని అన్నారు. సర్వీస్ రోడ్ల నిర్మాణం పూర్తి చేయకుండానే టోల్ గేట్‌ను ఏర్పాటు చేసి కోట్లాది రూపాయలు వసూళ్ల చేస్తున్నారని, వెంటనే సర్వీస్ రోడ్లు నిర్మించాలని, లేకపోతే టోల్ గేట్ వద్ద భారీ ఎత్తున ఆందోళణ చేపడుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాళ్ళపల్లి మల్లయ్య, మాటేటి శంకర్, తొడుపునూరి రమేష్, మార్కపురి సూర్య తదితరులున్నారు.

## గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్‌గా శైలజ

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త*

ఇటీవల బల్దియాలో బదిలీలో భాగంగా గ్రేటర్ వరంగల్ టౌన్ ప్లానింగ్ విభాగం సిటీ ప్లానర్‌గా హైదరాబాద్ జిహెచ్ఎంసిలో డిప్యూటీ సిటీ ప్లానర్‌గా పని చేస్తున్న శైలజను నియమించారు. డిప్యూటీ డైరెక్టర్ నుంచి జాయింట్ డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించి ఇక్కడికి స్థాన చలనం కల్పించారు. కాగా శైలజ స్వస్థలం వరంగల్ నగరంలోని ఎల్బీనగర్ ప్రాంతం కావడం విశేషం. గతంలో గ్రేటర్ వరంగల్‌లో అసిస్టెంట్ సిటీ ప్లానర్‌గా పని చేసిన అనుభవం ఉంది. ఇంత కాలం సిటీప్లానర్‌గా పని చేసిన బి.వెంన్నను హైదరాబాద్ జిహెచ్ఎంసి అదనపు చీఫ్ సిటీ ప్లానర్‌గా బదిలీ అయ్యారు. గ్రేటర్ వరంగల్ డిప్యూటీ సిటీ ప్లానర్‌గా హైదరాబాద్ డిటిసిపి కార్యాలయంలో పని చేస్తున్న డి.రవీంద్రను నియమిస్తూ తెలంగాణ రాష్ట్ర పురపాలక శాఖ ముఖ్యకార్యదర్శి దాన కిశోర్ ఉత్తర్వులు జారీ చేయడం జరిగింది. దీంతో బల్దియా టౌన్ ప్లానింగ్ విభాగంలో బదిలీల ప్రక్రియ దాదాపు పూర్తయినట్లే.

## ఈ నెల 30న నిరసన దీక్ష

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

సింగరేణి గనులలో జరుగుతున ్ వరుస ప్రమాదాలకు కారణమవుతున్న యాజమాన్య నిర్లక్ష్య విధానాలను నిరసిస్తూ ఈ నెల 30న ఆర్జీ 1 జిఎం కార్యాలయం ముందు టిబిజికెఎస్ ఆధ్వర్యంలో నిరసన దీక్షను చేపట్టనున్నట్లు ఆర్జీ 1 ఉపాధ్యక్షులు వడ్డెపల్లి శంకర్ తెలిపారు. ప్రమాదాలకు కారణమవుతున్న అధికారులపై చర్యలు తీసుకొని, ప్రమాదాలను నివారించాలని డిమాండ్ చేస్తూ చేపట్టే నిరసన దీక్షలో కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

## గాయపడ్డ కార్మికులను పరామర్శించిన రామగుండం మాజీ ఎమ్మెల్యే

*గోదావరిఖని, ప్రభాతవార్త.*



సింగరేణి యాజమాన్యం గని కార్మికుల ప్రాణాలతో చెలగాటం ఆడుతుందని, ఉత్పత్తిపై ఉన్నత శ్రద్ధ కార్మికుల రక్షణపై లేదని, గని ప్రమాదానికి కారకులైన వారిపై క్రిమినల్ కేసులు పెట్టాలని రామగుండం మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ అన్నారు. సింగరేణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న 2వ ఇంక్లయిన్ గని ప్రమాద బాధితులు శంకర్, నోయల్‌ను మాజీ ఎమ్మెల్యే కోరుకంటి చందర్ పరామర్శించారు. వారి ఆరోగ్య పరిస్థితిని, ప్రమాదం జరిగిన తీరును వారి నుంచి అడిగి తెలుసుకున్నారు. కార్మికుల కుటుంబాలను కలిసి మనోధైర్యాన్ని కల్పించారు. గాయపడిన బాధితులకు మెరుగైన చికిత్స అందించాలని సింగరేణి ఉన్నతాధికారులకు సూచించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల వరుస గని ప్రమాదాలతో కార్మికులు భయాందోళనకు గురవుతున్నారని అన్నారు. బొగ్గు ఉత్పత్తితోపాటు రక్షణపై అధికారులు దృష్టి సారించాలని అన్నారు. ప్రమాదాలకు సంబంధించి బాధ్యులపై క్రిమినల్ చర్యలు తీసుకొని, వారిని సస్పెండ్ చేయాలని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక సింగరేణి అధికారులు ముఖ్యమంత్రి, ఎమ్మెల్యేలను ప్రసన్నం చేసుకోవడానికే పని చేస్తున్నట్లు కనబడుతుందని, కార్మికుల సంక్షేమ పట్ల గానీ రక్షణ పట్ల గానీ యాజమాన్యానికి పట్టింపు లేదని అన్నారు. ప్రమాద బాధితులకు బిఆర్ఎస్, టిబిజికెఎస్ అండగా ఉంటుందని అన్నారు. ఈ కార్యక్రమంలో టిబిజికెఎస్ నాయకులు మాదాసు రామ్మూర్తి, వడ్డెపల్లిశంకర్, చెల్పూరి సతీస్, జెవి రాజు, రవి, రవీందర్, నారాయణదాసు మారుతి, శ్రీనివాస్, శేషగిరి, కిరణ్ తదితరులున్నారు.

## శ్మశానం సందర్శించి, నిరసన

*గోదావరిఖని, ప్రభాతవార్త.*

స్వచ్ఛంద సంస్థల ఐక్య వేదిక నాయకులు గోదావరిఖని గోదావరి నది తీరాన ఉన్న హిందూ శ్మశాన వాటికను ఆదివార సందర్శించి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా నాయకులు మద్దెల దినేష్, 32వ డివిజన్ కార్పొరేటర్ ఐత శివ, ప్రధాన కార్యదర్శి పల్లెర్ల రమేష్, ఉపాధ్యక్షురాలు గోలివాడ చంద్రకళ మాట్లాడుతూ హిందూ శ్మశాన వాటికలో అంత్యక్రియలు నిర్వహించాలంటే భారీ ఖర్చుతో కుడుకుందని, నిరుపేద, పేద, మధ్య తరగతి వారెవరైనా మృతి చెందితే అంత్యక్రియలు వారి బంధువులు నిర్వహించాలంటే నేడు వ్యాపారంగా మారిపోయిందని అన్నారు.




# పంచాయతి కార్మికుల ధర్నాకు తరలివెళ్లాలి

*కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త*

గ్రామపంచాయతి కార్మికుల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ ఈనెల 30న హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న ధర్నా కార్యక్రమానికి పంచాయతి కార్మికులు పెద్దెత్తున తరలివెళ్లి జయప్రదం చేయాలని సిఐటియు మండల కార్యదర్శి జల్లె జయరాజ్ కోరారు. కేసముద్రంలో ఆదివారం జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ పంచాయతి కార్మికుల సమస్యలు పరిష్కరించడంలో గత పాలకులు విఫలమయ్యారని ఆరోపించారు. తెల్లవారింది మొదలు రోజంతా అనేక విధులు నిర్వహిస్తున్న కార్మికులు సరైన వేతనాలు లేక కుటుంబ పోషణ భారంగా మారిందన్నారు. గత ప్రభుత్వం అమలులోకి తెచ్చిన మల్టీపర్పస్ విధానాన్ని తొలిగించాలని, కనీస వేతనంగా నెలకు రూ.26వేలు చెల్లించాలని, ఉద్యోగ భద్రత కల్పిస్తూ పిఎఫ్, ఇఎస్ఐ సౌకర్యం కల్పించాలని డిమాండ్ చేసారు. ఈ సమావేశంలో




టేకుల శ్రీనివాస్, బిర్రు కనకలక్ష్మి, లింగాడపు యాకయ్య, కొంగర కవిత, తేళ్ల సుజాత, సగురం సుమలత, దుర్గం వెంకన్న, తేళ్ల సంజీవ, వంతడుపుల లలిత పాల్గొన్నారు.

# కార్యకర్తలకు కాంగ్రెస్‌పార్టీ అండగా ఉంటుంది

*కేసముద్రం రూరల్, జూలై 28, ప్రభాతవార్త*



కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలకు ఎల్లప్పుడు అండగా ఉంటుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. ఆదివారం మండలంలోని ఉప్పరపల్లి గ్రామానికి చెందిన పెద్ది జనార్ధన్ సతీమణి పెద్ది పూలమ్మ మరణించగా జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డితో కలసి పూలమ్మ బౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. వారి వెంట మండలపార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు, దయాకర్, దస్రునాయక్, వెంకటేశ్వర్లు, విజేందర్, ఉపేందర్, వెంకన్న, రవీందర్, పరిపూర్ణాచారి, శ్రీనివాస్, శ్రీను, రాములు, మల్లయ్య తదితరులు ఉన్నారు.

# మృతకుటుంబాలకు పరామర్శ

*కేసముద్రం రూరల్, జూలై 28, ప్రభాతవార్త*

మండలంలోని కల్వల గ్రామంలో ఇటీవల అనారోగ్యంతో మరణించిన కత్రోజు సోమయ్య, చెక్కల పూలమ్మ, రామిలి, ఆరేపు సోమయ్యల కుటుంబాలను కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మాజీ సర్పంచ్ గంట సంజీవరెడ్డి ఆదివారం పరామర్శించి 50కేజిల బియ్యాన్ని అందజేశారు. వారి వెంట శ్రీనివాస్, ఎల్లాగౌడ్, బాలకృష్ణరెడ్డి, శ్రీనివాస్, మల్సూర్, బిక్షం, యాదగిరి, శేఖర్‌రెడ్డి, దినేష్, రాజు, శరత్, రాజయ్య, శ్రీను, సమ్మయ్య, వీరస్వామి, శంకరయ్య తదితరులు పాల్గొన్నారు.

# పోలీసుల గుడుంబా దాడులు

*కేసముద్రం, జూలై 28, ప్రభాతవార్త*



మండలంలోని గిర్నితండాలో పోలీసులు ఆదివారం గుడుంబా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా బెల్లం పానకాన్ని ధ్వంసం చేసి 15 లీటర్ల గుడుంబాను స్వాధీనం చేసుకున్నట్లు ఎస్ఐ మురళీధర్‌రాజు తెలిపారు. ఎవరైనా గుడుంబా తయారు చేసినా, అమ్మినా వారిపై చట్టపరంగా చర్యలు తీసుకుంటామన్నారు. ఈ దాడుల్లో స్థానిక పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# రెండు జెసిపిలు,టిప్పర్ సీజ్

*ఐనవోలు,ప్రభాతవార్త*

ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేకుండా అక్రమంగా ఇసుక,మొరం తరలిస్తున్న టిప్పర్‌తో పాటు రెండు జెసిపిలను పట్టుకొని సీజ్ చేసినట్లు ఐనవోలు ఎస్సై పస్తం శ్రీనివాస్ ఆదివారం తెలిపారు.ఎస్సై తెలిపిన వివరాల ప్రకారం లింగమోరిగూడెం గ్రామంలో అక్రమ ఇసుక డంపింగ్ వద్ద జెసిపిని,అలాగే పున్నేలు గ్రామ వడ్డెరగూడెంలో ఎలాంటి అనుమతులు లేకుండా జెసిపి సహాయంతో టిప్పర్ మొరం తరలిస్తున్న క్రమంలో 100 డయల్ ఫిర్యాదు మేరకు వెంటనే చేరుకుని రెండు జెసిపిలు,ఒక టిప్పర్‌ను పట్టుకుని పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.టిప్పర్‌తో పాటు జెసిపిల యజమానులపై కేసు నమోదు చేసినట్లు ఎస్సై తెలిపారు.




# ప్రమాదకరంగా కోమట్లగూడెం రోడ్డు



*గంగారం, జూలై 28, ప్రభాతవార్త*

గంగారం నుండి కోమట్లగూడెం, కామారం వెళ్లే రహదారిపై భారీ గుంతలు ఏర్పడి వచ్చిపోయే వాహనదారులకు ఇబ్బందికరంగా మారింది. దీనికి తోడు రోడ్డుకు ఇరువైపులా అల్లుకుపోయిన పొదలతో రోడ్డు పూర్తిగా ఇరుకుగా మారిపోయింది. దాదాపు 20 గ్రామాలకు వెళ్లే ఈ రహదారి నిత్యం వాహనాల రాకపోకలతో రద్దీగా ఉంటుంది. రహదారిపై కమ్ముకుపోయినట్లుగా పొదలు ఉండడంతో ఎదురెదురుగా వచ్చే వాహనాలకు తరచు ప్రమాదాలు జరుగుతున్నాయి. వర్షాకాలం కావడంతో రోడ్డు పొడవునా పెద్దపెద్ద గుంతలు ఉండడంతో వాహనదారులు ఎప్పుడు ఏ ప్రమాదం ఎదుర్కోవలసి వస్తుందోనని ఇబ్బంది పడుతున్నారు. ఇప్పటికైనా సంబంధిత అధికారులు ఈ రహదారిపై ధృష్టి సారించి ఇరువైపులా ప్రమాదకరంగా ఉన్న పొదలను తొలిగించాలని, గుంతలను పూడ్చి ప్రమాదాలు జరగకుండా చూడాలని మండల ప్రజలు కోరుతున్నారు.

# సైబర్ నేరగాళ్ల చేతిలో మోసపోయిన వ్యక్తి

*గంగారం, జూలై 28, ప్రభాతవార్త*




గంగారం మండలంలోని పెద్ద ఎల్లాపురం గ్రామానికి చెందిన గుండగాని శ్రీధర్ సైబర్ నేరగాళ్ల వలలో చిక్కుకొని తన బ్యాంకు ఖాతా నుండి రూ.2.30 లక్షలు పోగుట్టుకున్నాడు. తాను మోసపోయానని గుర్తించిన శ్రీధర్ పోలీసులను ఆశ్రయించాడు. ఇండియన్ బ్యాంక్ యాప్ పేరుతో జరిగిన ఈ మోసంలో ఆయన తన ఖాతాలో డబ్బు పోగొట్టుకున్నాడు. యాప్ అప్‌డేట్ చేసుకోవాలని మెసేజ్ రావడంతో దానిని శ్రీధర్ తన మొబైల్‌లో డౌన్‌లోడ్ చేసుకున్నాడు. ఆ తర్వాత ఓ గుర్తుతెలియని వ్యక్తి కాల్ చేసి మీకు లోన్ వస్తుందని, మొబైల్‌కు ఓటిపి వస్తే చెప్పాలని కోరడంతో శ్రీధర్ దానికి తిరస్కరించాడు. కాగా నాలుగు గంటల తర్వాత తన ఖాతా నుండి రూ.2.30లక్షలు డ్రా చేసినట్లు మెసేజ్ వచ్చిందని శ్రీధర్ తెలిపాడు. తన బ్యాంకు ఖాతాలో డబ్బులు ఖాజేసిన వ్యవహారంపై శ్రీధర్ సైబర్ క్రైం పోలీసులకు వెంటనే ఫోన్ చేసాడు. గంగారం పోలీస్‌స్టేషన్‌లో కూడా ఫిర్యాదు చేసినట్లు తెలిపాడు. ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ ఈ నెల 26 నుండి తన మొబైల్‌ను ఎవరో హ్యాక్ చేసారని, ప్రతి మెసేజ్ సైబర్ నేరగాళ్లకు వెళుతున్నదని తెలిపాడు. తన సెల్‌లో ఉండే ఆధార్ నంబర్‌తో లింక్ అయి ఇండియన్ స్మార్ట్‌యాప్ డౌన్‌లోడ్ చేసి తన డబ్బులు కాజేసారని శ్రీధర్ వాపోయాడు.

# ఇండ్ల స్థలాల పరిష్కారంతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి

**-తెలంగాణ మీడియా అకాడమీ**

**చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి**

**గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో**

**ఘనంగా సన్మానం**



*హన్మకొండజిల్లాబ్యూరో‌- ప్రభాతవార్త:*

సుదీర్ఘ కాలంగా పెండింగ్‌లో ఉన్న ఇండ్ల స్థలాల సమస్య పరిష్కారించడంతో పాటు జర్నలిస్టుల సంక్షేమానికి కృషి చేస్తూ సమస్యల సాధనకు చర్యలు తీసుకుంటానని తెలంగాణ మీడియా అకాడమీ చైర్మన్ కే.శ్రీనివాస్‌రెడ్డి తెలిపారు. మీడియా అకాడమీ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించిన తరువాత తొలిసారిగా వరంగల్ ప్రెస్‌క్లబ్‌కు వచ్చిన ఆయన గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ టీయూడబ్ల్యూజే(ఐజేయు) ఆధ్వర్యంలో ఘనంగా సన్మానం చేశారు. ఈ సందర్భంగా జర్నలిస్టు నాయకులు సమస్యలను మీడియా అకాడమీ చైర్మన్ శ్రీనివాస్‌రెడ్డి దృష్టికి తీసుకొచ్చారు. ముఖ్యంగా మూడు దశాబ్ధాలుగా వరంగల్ జర్నలిస్టులు ఇండ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని తెలిపారు. ఈ సందర్భంగా కే.శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ ఇండ్ల స్థలాలు, జర్నలిస్టులకు అక్రిడేషన్స్‌తో పాటు హెల్త్ కార్డులు అందజేసేందుకు సత్వర చర్యలు తీసుకుంటున్నామని, చాలా చోట్ల జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు రాక ఇబ్బందులు పడుతున్నారని, వాటి పరిష్కారం కొరకు ప్రశుత్వం దృష్టికి తీసుకుపోతానని తెలిపారు. వరంగల్ జర్నలిస్టుల ఇంటి స్థలాల విషయమై త్వరలో స్థానిక శాసనసభ్యులు, మంత్రుల సహకారంతో ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో గ్రేటర్ వరంగల్ ప్రెస్‌క్లబ్ అద్యక్ష కార్యదర్శులు వేముల నాగరాజు, బొల్లారపు సదయ్య, కోశాధికారి బోళ్ల అమర్, టీడబ్ల్యూజే(ఐజేయు) రాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపల్లి మదు, జిల్లా ప్రధాన కార్యదర్శి తోట సుధాకర్, వరంగల్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులురామచందర్, దుర్గాప్రసాద్, రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కంకణాల సంతోష్, పి.వేణుమాధవరావు, ప్రెస్‌క్లబ్ యూనియన్‌ల నాయకులు, సీనియర్ జర్నలిస్టులు పాల్గొన్నారు.

# యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంతో నిత్యావసరాలు వితరణ

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :*



అతి చిన్న వయస్సులో మరణించి ఆరుగురికి ప్రాణదానం చేసిన సిద్ధు జ్ఞాపకార్థం దివ్యాంగులకు భద్రాచలం పట్టణంలోని శ్రీవెంకటేశ్వర కాలనీలోని కార్పెంటర్స్ యూనియన్ కార్యాలయం నందు పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి ఆధ్వర్యంలో నిత్యావసర సరుకులు, బియ్యం పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ అధ్యక్షుడు కొమ్మగిరి వెంకటేశ్వర్లు, సామాజిక ఉద్యమ పరివర్తకులు డా.భానుప్రసాద్, అపపన దాసుబాబులు మాట్లాడుతూ .. సిద్ధు చిన్నవయస్సులో మరణించి ఎందరికో ఆదర్శంగా నిలిచాడని, మరణం అనంతరం ఆరుగురి జీవితాల్లో వెలుగు నింపిందని, సిద్ధులును ఆదర్శంగా తీసుకుని మరణం అనంతరం బ్రతికేలా, మూడనమ్మకాలను వదిలి అవయవదానాలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగులు తాళ్లప్రగడ శేషుకుమారి, రేపల్లి పద్మ ,నల్లపోతుల రాణి, గొడ్ల జెస్సి, సత్యానంద శ్రీనివాస్, బర్ల జాన్‌కుమార్, బర్ల సునీత, గూడాల ఆనంద్, బర్ల వెంకట్, కడారి రితీష్, దుద్దుకూరి లక్ష్మయ్య, పరివర్తన యశోద ఫౌండేషన్ సేవా సమితి సభ్యులు కోటి ప్రభాకర్, లంక యుగంధర్, ఈశ్వర్‌రెడ్డి, ఆళ్ల సత్యనారాయణ, భూక్య కిషన్, మహాజన సోషలిస్టు పార్టీ జిల్లా అధికార ప్రతినిధి అలవాల రాజా, మహాజన మహిళ సమైఖ్య జిల్లా అధ్యక్షురాలు మేకల లత, ఎంఎంఎస్ జిల్లా నాయకురాలు కొప్పుల నాగమణి, అంబేద్కర్, తదితరులు పాల్గొన్నారు.

## ఐటీసీ పీఎస్‌పీడీలో పనిచేస్తున్న కార్మికులకు వేతనాలు సకాలంలో చెల్లించాలి

*సారపాక, ప్రభాతవార్త :*

ఐటీసీ పీఎస్‌పీడీ కాంట్రాక్ట్ కార్మికులకు ప్రతి నెల 10వ తేదీ లోపు వేతనాలు చెల్లించాలని కాంట్రాక్ట్ ఎంప్లాయిస్ యూనియన్ సీఐటీయూ కార్మికుల గేట్లో కరపత్రాలను పంచుతూ వారి సమస్యలను యాజమాన్యంకు తెలియజేశారు. ఈ సందర్భంగా జనరల్ సెక్రటరి ఎస్కే పాషా మాట్లాడుతూ .. కాంట్రాక్టర్‌లు 10వ తేదీ లోపు చెల్లించకపోతే యాజమాన్యం చర్యలు తీసుకోవాలని కోరారు. అదేవిధంగా కార్మికులు పడుతున్న బాధలను వివరించారు. కందాల వెంకట్‌రెడ్డి, మర్రి వెంకట్, బత్తుల గోపాల్‌రెడ్డి, డీ.రాము, తదితరులు పాల్గొన్నారు.

## వరద ముంపు ప్రాంతాల్లో అధికారులు, నాయకుల పర్యటన

*సారపాక, ప్రభాతవార్త :*

మండల పరిధిలోని వరద ముంపుకు గురైన ప్రాంతాల్లో ఆదివారం అధికారులు, నాయకులు కలిసి పర్యటంచారు. బూర్గంపహాడ్ మండలం సారపాక పరిధిలో గల గాంధీనగర్, ఎస్టీకాలనీ, మోతెపట్టినగర్, వరద ముంపునకు గురైన ప్రాంతాలను, పొలాలను అధికారులు, నాయకులు కలిసి పరిశీలించారు. ముంపుకు గురైన కుటుంబాలను పునరావాస కేంద్రానికి తరలించి భోజన వసతి కల్పించినట్లు అధికారులు తెలిపారు. పునరావాస కేంద్రంలో బాధితులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు, టిఫిన్, భోజన వసతి కల్పించేందుకు అన్ని రకాల ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. వరద గోదావరిని ఎదుర్కొనేందుకు అధికార యంత్రాంగం సిద్ధంగా ఉందని, ఎవరూ అధైర్యపడవద్దని అన్నారు. బూర్గంపహాడ్ తహసిల్దార్ ఎం.డీ.ముజాహిదుద్దీన్, యంపీడీవో జమలారెడ్డి, ఎస్సై రాజేష్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, పీఏసీఎస్ మాజీ అధ్యక్షుడు పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, ఐఎన్‌టీయూసీ రాష్ట్ర నాయకులు పాల్గొన్నారు.

## ప్రజలకు సేవ చేసే భాగ్యం లభించడం నా అదృష్టం

**-జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత**

*బూర్గంపహాడ్, ప్రభాతవార్త :*



కొత్తగూడెం క్లబ్‌లో జిల్లా పరిషత్ చివరి సర్వ సభ్య సమావేశంతో పాటు జిల్లా పాలకమండలి సభ్యులుగా వచ్చే నెల 6వ తేదీన 5 సంవత్స రాలు దిగ్విజయంగా పూర్తి చేసుకుంటున్న నేపథ్యంలో జిల్లా అధికారుల ఆధ్వర్యంలో జిల్లా పరిషత్ చైర్మన్ కంచర్ల చంద్రశేఖర్‌రావు అధ్యక్షతన జడ్పీటీసీల పాలకవర్గ సభ్యుల సన్మాన కార్యక్రమం జరిగింది. జిల్లా కలెక్టర్ జితేష్ వీ.పాటిల్, ఎస్పీ రోహిత్‌రాజ్, శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు, కోరం కనకయ్య, మాలోత్ రాందాస్‌నాయక్‌లు బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలతను సన్మానించారు. ఈ సందర్భంగా శ్రీలత మాట్లాడుతూ .. ప్రజలు తమకు ఇచ్చిన ఐదు సంవత్సరాల పరిపాలనకు సహకరించిన అధికారులు, పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రామాల అభివృద్ధికి అధికారులు ఎంతో సహకరించారని కొనియాడారు. ప్రతి ప్రజాప్రతినిధి 5 సంవత్సరాలకు తన పదవికి వీడ్కోలు పలగక తప్పదని అన్నారు. కరోనా, గోదావరి వరదల వంటి సమయాల్లో మండల అధికారులు పార్టీ శ్రేణుకలతో కలిసికట్టుగా తమ వంతు సహాయ సహాకారాలు అందించారన్నారు. చివరి పాలకవర్గ సమావేశంలో బూర్గంపహాడ్ మండలంలో ప్రధానంగా ఎదుర్కొంటున్న సమస్యలైన వైద్యం, పారిశుద్ధ్య అంశాలపై అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. సత్వరమే అధికారులు ఈ సమస్యల పరిష్కారానికి చొరవ చూపాలని కోరారు. పలువురు ప్రజాప్రతినిధులు, పలు శాఖల జిల్లా ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




## మంత్రి శ్రీధర్ బాబును కలిసిన ఆత్మకూరి కుమార్ యాదవ్

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబును ఆదివారం ఉదయం ఆదర్శనగర్ కాలనీ అధ్యక్షుడు ఆత్మకూరి కుమార్ యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసినట్లు ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ...ఆదర్శకాలనీ సమస్యలు అదేవిధంగా యాదవ కులస్తుల సమస్యలను మంత్రి శ్రీధర్ బాబు దృష్టికి తీసుకెళ్లినట్లు వారు తెలిపారు. సమస్యల పరిష్కారానికి మంత్రి శ్రీధర్ బాబు సానుకూలంగా స్పందించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబుకు ఆత్మకూరి కుమార్ యాదవ్ ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నట్లు ప్రకటించారు.

## అటవీశాఖ రేంజ్ అధికారిగా ఆసిఫ్ అలీ

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం అటవీశాఖ రేంజ్ అధికారిగా ఆసిఫ్ అలీ నియమితులయ్యారు. ప్రభుత్వం నియమించిన సాధారణ బదిలీల్లో భాగంగా దూదేకులపల్లి అటవీ శాఖ రేంజ్ నుండి కాటారం అటవీశాఖ రేంజ్ అధికారిగా బదిలీపై రానున్నారు. అదేవిధంగా మహబూబాబాద్ నుండి కొయ్యూరు రేంజ్ అధికారిగా రాజేశ్వరరావు, చెల్పూర్ నుండి పలిమెల రేంజ్ అధికారిగా నాగరాజు, కోటపల్లి నుండి మహాదేవపూర్ రేంజ్ అధికారిగా రవి బదిలీలపై రానున్నారు.

## ఎన్నికల్లో రిజర్వేషన్లను శాతం పెంచాల్సిందే

*మొగుళ్ళపల్లి, జూలై 28, ప్రభాతవార్త*

సమగ్ర కులగణన చేపట్టి 42 శాతం బీసీ రిజర్వేషన్లను పెంచుతామని కామారెడ్డి డిక్లరేషన్‌లో మాట ఇచ్చిన సీఎం రేవంత్ రెడ్డి..అది నెరవేర్చి స్థానిక ఎన్నికలకు సిద్ధం కావాలని...లేదంటే బీసీల తిరుగుబాటును చవిచూడాల్సి వస్తుందని బీసీ సంక్షేమ సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షుడు వేముల మహేందర్ గౌడ్ హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చి ఎనిమిది నెలలు గడుస్తున్న బీసీలకు ఇచ్చిన హామీలు నెరవేరడం లేదన్నారు. బీసీ రిజర్వేషన్లను జనాభా దామాషా ప్రకారం పెంచాలనే ప్రధాన డిమాండ్‌తో బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ నేతృత్వంలో బీసీ కుల సంఘాల నాయకులంతా రాష్ట్ర వ్యాప్తంగా పర్యటిస్తున్నారు. సమగ్ర కులగణన చేపట్టి..బీసీ రిజర్వేషన్లను 42 శాతం పెంచుతామని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీని సత్వరం నెరవేర్చాలని ఆయన డిమండ్ చేశారు.

## వరల్డ్ కన్జర్వేషన్ డే

*మణుగూరు, ప్రభాతవార్త, జూలై 28 :*

మణుగూరు లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో ఆదివారం వరల్డ్ కన్జర్వేషన్ డే కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రతి ఒక్కరూ ప్రకృతి వనరులు, వృక్ష జంతు సంపదను సంరక్షించుకోవాలని క్లబ్ అధ్యక్షులు నల్లగట్ల సత్యప్రకాష్, సెక్రటరీ మీరా హుస్సేన్ అన్నారు. మారుమూల ఏజెన్సీ ప్రాంతంలో క్లబ్ ఆధ్వర్యంలో సమాజహితం కోసం ఎన్నో సామాజిక సేవా అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ క్లబ్ ఫాస్ట్ ప్రసిడెంట్ పిల్లారి శెట్టి హరిబాబు, గాజుల పూర్ణచందర్‌రాజు, గాజుల రమేష్‌కుమార్, కౌజు చంద్రమోహన్, బేతంచెర్ల వెంకటేశ్వర్లు, చింతపల్లి శ్రీరాములు(రాంబాబు), ముత్తంశెట్టి నాగేశ్వరరావు, అడబాల నాగేశ్వరరావు, భూక్య ప్రసాద్, భూక్య తారా, జాగిరపు చంద్రశేఖర్, ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

# పాఠశాలల్లో సర్వీస్ పర్సన్లను వెంటనే నియమించాలి

**నన్నెబోయిన తిరుపతి,**

**టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు**




హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 28, ప్రభాతవార్త : ఆదివారం తెలంగాణ ప్రోగ్రెసివ్ టీచర్స్ ఫెడరేషన్ హనుమకొండ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి అధ్యక్షతన హనుమకొండలోని జిల్లా కార్యాలయంలో జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన టిపిటిఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు నన్నెబోయిన తిరుపతి మాట్లాడుతూ పాఠశాలలు ప్రారంభమై రెండు నెలలు గడుస్తున్నప్పటికీ పాఠశాలల పారిశుద్ధ్యం పైన ప్రభుత్వము స్పందించకపోవడం శోచనీయమన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పాఠశాలకు సర్వీస్ పర్సన్‌లను వెంటనే నియమించాలని డిమాండ్ చేశారు. మన ఊరు మన బడి పథకం కింద పాఠశాలల్లో ప్రారంభమైన పనులు అసంపూర్తిగా ఉన్నాయని. వంటగది, టాయిలెట్స్, డైనింగ్ హాల్, చిన్నచిన్న రిపేర్లు పూర్తికాలేదన్నారు. పాఠశాలలో ఉన్న విద్యార్థులు ఉపాధ్యాయులు ఇబ్బందులకు గురి కావాల్సి వస్తుందని తెలిపారు. ప్రభుత్వం మన ఊరు – మన బడి పథకానికి వెంటనే నిధులు కేటాయించి అసంపూర్తిగా ఉన్న పనులు పూర్తి చేయించాలని డిమాండ్ చేశారు. పెండింగ్‌లో ఉన్న నాలుగు డిఏలను మరియు వివిధ రకాల బిల్లులను వెంటనే విడుదల చేయాలని కోరారు. సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలన్నారు. 317 జీవో బాధితులకు జాప్యం జరగకుండా న్యాయం చేయాలని డిమాండ్ చేశారు. కేజీబీవీ టీచర్ల సర్వీస్‌ను క్రమబద్ధీకరణ చేసి, రెగ్యులర్ పేస్కే ళ్లను వర్తింపచేయాలన్నారు. జిల్లా అధ్యక్షులు ముత్యాల రఘుపతి మరియు జిల్లా ప్రధాన కార్యదర్శి గొడిశాల సత్యనారాయణ గార్లు మాట్లాడుతూ పూర్వ ప్రాథమిక తరగతులను ప్రాథమిక పాఠశాలలకు అనుసంధానం చేయాలని, తరగతికి ఒక గదిని మరియు ఒక ఉపాధ్యాయుడిని నియమించాలని, అంగన్‌వాడీ వారికి బోధనేతర పనులను అప్ప చెప్పాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ప్రాథమిక పాఠశాలలకు ప్రధానోపాధ్యాయులు పోస్టులను వెంటనే మంజూరు చేయాలని కోరారు. ఈ సమావేశంలో సీనియర్ నాయకులు బిల్ల సుబ్బారావు టీపీటీఎఫ్ జిల్లా ఉపాధ్యాక్షులు చంద్రగిరి లక్ష్మయ్య, ఇప్పకాయల కుమారస్వామి, జిల్లా కార్యదర్శులు గొడిశాల రమేష్, అన్నారెడ్డి, పూదరి రమేష్, ఆడిట్ కమిటీ కన్వీనర్లు కుంభాస్కర్, సభ్యులు నిగ్గుల బిక్షపతి, అత్తె శ్రీనివాస్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.




## గుడుంబా తయారి సామాగ్రి పట్టివేత

పర్వతగిరి, జులై 28, ప్రభాతవార్త



మండలంలోని అన్నారం షరీఫ్‌వద్ద పెట్రోలింగ్ చేస్తున్న క్రమంలో అనుమానస్పదంగా ఉన్న ఒక వాహనం నెంబర్‌ప్లేట్ లేకుండా కనిపించగా అట్టి వాహనాన్ని తనిఖీ చేయగా 25 క్వింటాల్ నల్లబెల్లం, 15 కేజీల పటిక కలదు, దీని మొత్తం విలువ సుమారు 2,02,250 ఉండన్నారు. బాదావత్ రాజేష్, డ్రైవర్ భూక్యా రవి,వాహనాన్ని అదుపుకొని తీసుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పర్వతగిరి ఎస్ఐ జీ.వెంకన్న తెలిపారు.

## వివాహాది శుభకార్యములకు వరంగల్-I డిపో నుండి అద్దెకు ఆర్టీసి బస్సులు

**-డిపో మేనేజర్ వంగల మోహన్‌రావు**



ప్రభాతవార్త-బాలసముద్రం: వరంగల్-1 డిపో పరిధిలోనున్న ఆర్టీసి బస్సులను వివాహాది శుభకార్యములకు, విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన పల్లె వెలుగు, ఎక్స్‌ప్రెస్, డీలక్స్, సూపర్‌లగ్జరీ, రాజధాని ఏసి మరియు గరుడ ప్లస్ బస్సులు అద్దెకు ఇవ్వబడునని ఆదివారం వరంగల్-1 డిపో మేనేజర్ వరంగల మోహన్‌రావు ఒక ప్రకటనలో తెలిపారు. వివాహాది శుభకార్యములకు విహారయాత్రలకు అద్దె ప్రతిపాదికన అన్ని రకాల ఆర్టీసి బస్సులు ఇవ్వబడుచున్నవి అని తెలిపారు. ఇట్టి అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకొని సురక్షిత ప్రయాణం చేయాలని కోరారు. వివాహాది శుభకార్యములకు బస్సులు కావాల్సిన వారు 9959226047, 7382855793 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలని డిపో మేనేజర్ కోరారు.

## చింతగట్టులో స్మశాన వాటిక ఇబ్బందులు

హసన్‌పర్తి, ప్రభాతవార్త :



వరంగల్ మహా నగరానికి అతి సమీపంలో ఉన్న చింతగట్టు గ్రామంలో స్మశాన వాటిక లేక ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఎంతో ఆవేదనతో దహన సంస్కారాలు నిర్వహించుకున్న బాధితులకు కనీస సౌకర్యాలు లేక, మహిళలకు స్నానాల గదులు లేక, కనీసం వర్షం వస్తున్న సమయంలో శవం దహనం జరగకుండా అనేక అవరోధాలు ఏర్పడుతున్నాయని హనుమకొండ జిల్లా సీనియర్ సిటిజెన్స్ వెల్ఫేర్ అసోసియేషన్ అధ్యక్షుడు రిటైర్డ్ డీఎస్పీ దామెర నరసయ్య ఆవేదన వ్యక్తం చేశారు. ఆదివారం చింతగట్టు గ్రామంలోని స్మశాన వాటికను సందర్శించిన కమిటీ సభ్యులు అక్కడ నెలకొని ఉన్న దయనీయ పరిస్థితులను చూసి ముక్కున వేలేసుకున్నారు. ఎంతో అభివృద్ధి చెందుతున్నామని ప్రగల్భాలు పలికే నాయకులకు ఈ స్థితి కనిపించడం లేదా అని ప్రశ్నించారు. ఇప్పటికైనా స్థానిక కార్పొరేటర్, నియోజకవర్గ ఎమ్మెల్యే, ఎంపీ ప్రత్యేక చొరవ తీసుకుని స్మశాన వాటికలో కనీస సౌకర్యాలు ఏర్పాటు చేయాలని డిమాండ చేశారు. స్మశాన వాటికను సందర్శించిన వారిలో తేరాల యుగంధర్, కోమటి రాజేందర్, తేరాల రాము, సుధీర్, వేమన్న, సుదర్శన్, హరిప్రసాద్, హరికృష్ణ తదితరులు ఉన్నారు.

## పూజారి శ్యామ్ తల్లి మృతిచెందడం బాధాకరం

**-కాంగ్రెస్ పార్టీ నాయకులు**

ఎల్కతుర్తి, ప్రభాతవార్త :



ఎల్కతుర్తి మండల ంలోని గోపాల్పూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మాజీ ఎల్కతుర్తి మండలం యూత్ అధ్యక్షుడు ప్రస్తుత గోపాల్‌పూర్ శివాలయ పూజారి శ్రీరామోజు శ్యాంసుదర్ తల్లి రంగమ్మ మరణించడం చాలా బాధాకరమని కాంగ్రెస్ నాయకులు తెలిపారు. కాంగ్రెస్ నాయకులు కుటుంబసభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. నివాళులర్పించిన వారిలో మండల నాయకుడు గొర్రె మహేందర్, మండల కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు పెండాల తిరుపతి, సీనియర్ నాయకులు శ్రీపతి మధుకర్‌గౌడ్, రవిప్రసాద్, మొదలగు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, గ్రామస్తులు, కుటుంబసభ్యులు పాల్గొని వారి కుటుంబానికి ప్రగాఢ సంతాపం తెలిపారు.

## వర్షాలకు కూలిపోయిన ఇల్లు

**-నివాసం కోల్పోయిన బాధితులు**

**-ప్రభుత్వ సహాయం కోసం ఎదురుచూపులు**

భీమదేవరపల్లి, ప్రభాతవార్త :



ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షాలకు పెంకుటిల్లు కూలిపోయిన సంఘటన కొప్పూరులో చోటుచేసుకుంది. గత వారం రోజుల నుంచి ఎడతెరిపి వర్షాలు కురవడంతో భీమదేవరపల్లి మండలం కొప్పూరు గ్రామానికి చెందిన గుడికందుల తిరుపతి పెంకుటిల్లు కూలిపోవడంతో వంట సామాగ్రి, ఎలక్ట్రిక్ సామాగ్రి, రోజువారీ వాడుకున్న దుస్తులు, ఇంటిపైకప్పు కూలి ఇంటిలో ఉన్న సామాగ్రి అంతా ధ్వంసమై తీవ్ర నష్టం వాటిల్లింది. రజక కులవృత్తిపై ఆధారపడి కుటుంబాన్ని పోషించుకుంటు న్నానని, తెలంగాణ ప్రభుత్వం స్పందించి ఆర్థిక సహాయం చేసి ఆదుకోవాలని తిరుపతి ఆవేదన వ్యక్తం చేశారు. నివాసం కోల్పోయిన బాధితులకు ప్రభుత్వం వెంటనే స్పందించాలని, త్వరిత గతిన సహాయం చేయాలని గ్రామస్తులు కోరుతున్నారు.

## విషపూరిత ప్రచారమే అధికారంలోకి కాంగ్రెస్ రావడానికి కారణం

భీమదేవరపల్లి, ప్రభాతవార్త :

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ విషపూరిత ప్రచారంతో అధికారంలోకి వచ్చిందని బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్‌గోపాల్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఆదివారం మండల బీజేపీ అధ్యక్షుడు పృధ్వీరాజ్‌గౌడ్ అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు రామ్‌గోపాల్‌రెడ్డి, జొన్నపరెడ్డి సురేందర్‌రెడ్డి, జిల్లా కార్యదర్శి మాచర్ల కుమారస్వామిగౌడ్ జెండా ఆవిష్కరించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ .. బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలు ఒక్కటేనని, పదే పేద అసెంబ్లీ ఎన్నికల్లో ప్రచారంచేసి అధికారంలోకి రావడమే కాకుండా ఎన్నికల హామీలను మరిచారని ఆగ్రహించారు. వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని, ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ రైతులకు చేస్తామని, పేదలకు ఇందిరమ్మ ఇళ్లను మంజూరు చేస్తామని నమ్మబలికి ఓట్లు దండుకుని మరిచారని అన్నారు. ఈ కార్యక్రమంలో బీసీ మోర్చా అధ్యక్షుడు ఊసకోల కిషన్, మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్, కవిత, ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్, సదానందం, అశోక్‌రావు, రవీందర్, దొంగల వేణు, మేకల రాజు, బయలు సదానందం, ప్రసాద్, రాజా, ప్రతాప్, సంపత్, మహేష్, వికాస్, అలుగు భాస్కర్, తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.



## న్యూశాయంపేట బొడ్రాయి పున: ప్రతిష్టాపన కమిటీ ఏర్పాటు

హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 28, ప్రభాతవార్త :

గ్రేటర్ వరంగల్ 31 డివిజన్ న్యూ శాయంపేట బొడ్రాయి పున: ప్రతిష్ట కమిటీ ఏర్పాటు జరిగింది. ఆదివారం న్యూశాయంపేట జీపి కార్యాలయావరణలో స్థానిక కార్పొరేట్ మామిండ్ల రాజు ఆధ్వర్యంలో బొడ్రాయి పున: ప్రతిష్ట ఏర్పాటు కోసం సమావేశం జరిగింది. గత 2010లో తూర్పు వాడలో బొడ్రాయి ప్రతిష్టాపన కార్యక్రమం జరిగింది. కానీ అక్కడ పరిధిలోని ప్రజలకు సౌకర్యంగా లేదని పలువురు కోరడంతో కార్పొరేట్ చొరవ తీసుకొని పలువురు గ్రామ పెద్దల సమక్షంలో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో 28 మందితో కమిటీ ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా కార్పొరేటర్ మామిడ్ల రాజు మాట్లాడుతూ కొత్తగా ఏర్పాటైన బొడ్రాయి పున ప్రతిష్ట కమిటి బుధవారం సమావేశం అవుతుందని కమిటీ ఆధ్వర్యంలో ప్రముఖ పండితుల సూచనలతో డివిజన్ పరిధిలో నూతనంగా బొడ్రాయి పున: ప్రతిష్ట ఎక్కడ ఏర్పాటు చేయాలో నిర్ణయిస్తుందని ఆనిర్ణయానికి డివిజన్ ప్రజలు ఏకగ్రీవంగా ఆమోదం తెలపాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో మాజీ కార్పొరేటర్లు వేల్పుల మోహన్‌రావు, మాడిశెట్టి శివశంకర్, డివిజన్ నాయకులు జానకీరాములు, డాక్టర్ గుండు సదానందం, వేల్పుల వేణు, రావమల్ల రాజు, తదితరులు పాల్గొన్నారు.



# మంత్రి సీతక్కపై ఆరోపణలతో సంబంధం లేదు

**ములుగు తాలూకా లారీ అసోసియేషన్**
**జిల్లా అధ్యక్షులు వేములపల్లి రాజు**
**జిల్లా ఉపాధ్యక్షుడు ఖాజా పాషా**
**ప్రధాన కార్యదర్శి సుంకర రంగరామకృష్ణ**
**అసోసియేషన్ కోశాధికారి ఎస్. గౌస్ పాషా**






ములుగు, జూలై 28, ప్రభాతవార్త : పంచాయతీ రాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి డా. సీతక్కపై చేసిన ఆరోపణలకు ములుగు తాలూకా లారీ అసోసియేషన్ వారికి ఎలాంటి సంబంధం లేదని ములుగు తాలూకా లారీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు వేములపల్లి రాజు, ఉపాధ్యక్షులు ఖాజా పాషా, ప్రధాన కార్యదర్శి సుంకర రంగరామకృష్ణ, కోశాధికారి ఎస్. గౌస్ పాషా తెలిపారు. చెంచు లక్ష్మి ఇసుక సొసైటీ అధ్యక్షులు మరియు నరసింహ స్వామి ఇసుక సొసైటీ అధ్యక్షులు చేసిన ఆరోపణలను ములుగు తాలూకా అసోసియేషన్స్ కమిటీ వారు తీవ్రంగా ఖండిస్తున్నామని పేర్కొన్నారు. మేము ములుగు జిల్లా లో ఉన్న రైతులకు మరియు వాణిజ్య వ్యాపార వేత్తలకు, ప్రజలకు మా సేవలు అందించడమే తప్ప ఎవరి మీద మేము ఆరోపణలు చేయాల్సిన అవసరం మాకు లేదని ఆయన తెలిపారు. ప్రజలకు నిస్వార్థంగా సేవలు చేస్తున్న మంత్రి సీతక్కను విమర్శించే స్థాయి మాది కాదని తప్పుడు ప్రచారం చేయాల్సిన అవసరం కూడా మాకు లేదని ప్రజలు మరియు ఇసుక సొసైటీల అధ్యక్షులు గమనించాలని కోరుతున్నామని అన్నారు. గత కొన్నేళ్లుగా ప్రజా సేవలో నిమగ్నమైన సీతక్క అంటే మాకు ఎంతో గౌరవమని, కరోనా సమయంలో వేలాది మంది నిరుపేదలకు ఆమె ఎంతో సహకారం అందించి ఆదుకుందని తెలిపారు. అలాంటి మహోన్నత వ్యక్తిని విమర్శించడం సరైంది కాదని వారు వివరించారు. మా పేరు చెప్పుకొని ఎవరైనా తప్పుడు ప్రచారాలు చేస్తే సహించేది లేదని ములుగు తాలూకా లారీ ఓనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు వేములపల్లి రాజు, ఉపాధ్యక్షులు ఖాజా పాషా, ప్రధానకార్యదర్శి సుంకర రంగరామకృష్ణ, కోశాధికారి ఎస్. గౌస్ తదితరులు తెలియజేశారు.

## విద్యార్థుల సమస్యలు పట్టించుకోని వార్డెన్‌లు

**కెవిపీఎస్ మండల నాయకులు దేవేందర్**



**వెంకటాపూర్, జూలై 28, ప్రభాతవార్త :** ఎస్సీ, బీసీ సంక్షేమ హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించాలని కుల వ్యతిరేక పోరాట సమితి కేవీపీఎస్ మండల నాయకులు జన్ను దేవేందర్ అన్నారు. ములుగు జిల్లా కేంద్రంలోని హాస్టళ్లలో అనేక సమస్యలు ఉండడం వలన పేద మధ్య తరగతి విద్యార్థులకు సరైన వసతులు లేక ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. హాస్టళ్ల పరసరాలు పరిశుభ్రంగా లేకపోవడంతో విద్యార్థులు జ్వరాల బారిన పడుతున్నారని, ఫ్యాన్లు సరిగా లేవని, మరుగు దొడ్లు పరిశుభ్రంగా లేవని ఆయన పేర్కొన్నారు. వార్డెన్‌లు స్థానికంగా ఉండటం లేదని వారిపై చర్యలు తీసుకోవాలని దేవేందర్ ఉన్నతాధికారులను డిమాండ్ చేశారు. హాస్టల్ విద్యార్థులకు దోమ తెరలు పంపిణీ చేయాలని, మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేయాలని ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ నాయకులు బిక్షపతి, రాజు పాల్గొన్నారు.

## ఒగరు కాల్వ బుంగ పూడ్చి వేత

**ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన ఐబి డీఈ**
**కృతజ్ఞతలు తెలిపిన ఆయకట్టు రైతులు**





**వెంకటాపూర్, జూలై 28, ప్రభాతవార్త :** ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని కాకతీయులు నిర్మించిన రామప్ప చెరువు ఒగరు కాల్వకు కొయ్యల మాటు వద్ద బుంగ పడి సాగునీరు పొలాల మీదుగా పోయి పంట భూములు కోతకు గురై నష్టపోయే పరిస్థితి ఉండగా పత్రికల్లో కథనాలు ప్రచురితమైంది. విషయం తెలుసుకున్న నీటిపారుదల శాఖ అధికారులు వెంటనే స్పందించి డీఈ రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం బుంగను, గండిని పూడ్చివేశారు. స్వయంగా డీఈ రవీందర్ రెడ్డి ఒగరు కాల్వకు కొయ్యల మాటు వద్ద పడిన బుంగ వద్దకు చేరుకొని ఇసుక బస్తాలు వేసి గట్టి మరమ్మతులు చేపట్టారు. సమస్య ఉత్పన్నమైన విషయం తెలుసుకొని వెంటనే స్పందించిన నీటి పారుదల శాఖ డివిజనల్ ఇంజనీర్ రవీందర్ రెడ్డికి ఆయకట్టు రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

## ఎంపీపీ కుటుంబ సభ్యులకు బాదం పరామర్శ

**బుర్ర లక్ష్మి ఆత్మకు శాంతి చేకూరాలి**
**కాంగ్రెస్ జిల్లా నాయకులు బాదం ప్రవీణ్**
**బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు బైరెడ్డి భగవాన్ రెడ్డి**

**వెంకటాపూర్, జూలై 28, ప్రభాతవార్త :** వెంకటాపూర్ ఎంపీపీ బుర్ర రజిత అత్తమ్మ మరియు కాంగ్రెస్ సీనియర్ నాయకుడు బుర్ర సమ్మయ్య గౌడ్ తల్లి బుర్ర లక్ష్మి (80) శనివారం సాయంత్రం మృతి చెందారు. విషయం తెలుసుకున్న బాదం ప్రవీణ్, ములుగు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు బైరెడ్డి భగవాన్ రెడ్డి, వెంకటాపూర్ మండల వర్కింగ్ ప్రసిడెంట్ బండి శ్రీనివాస్, కూరేళ్ల రామాచారి, ఇంచర్ల పీఏసీఎస్ చైర్మన్ చిక్కుల రాములు తదితరులు రామంజాపూర్ గ్రామానికి చేరుకొని లక్ష్మి మృతుదేహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అదే విధంగా మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. ఈ లక్ష్మి మృతికి కారణాలను అడిగి తెలుసుకున్నారు.



# ములుగు వార్త

## గట్టమ్మ తల్లికి కార్ ఓనర్స్ పూజలు

**ములుగు, జూలై 28, ప్రభాతవార్త :**



ములుగు జిల్లా ప్రేమ్ నగర్ గట్టమ్మ తల్లికి ములుగు కాకతీయ కార్ ఓనర్స్ అండ్ డ్రైవర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో కొబ్బరి కాయలు కొట్టి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కారు ఓనర్స్ అండ్ డ్రైవర్ అసోసియేషన్ గౌరవ అధ్యక్షులు బాదం ప్రవీణ్ మరియు అధ్యక్షులు బల్గూరి సంజీవ, కారు ఓనర్స్ పూజల అనంతరం వనభోజనాలు ఆహ్లాదకరమైన వాతాతవరణంలో సంతోషంగా నిర్వహించడం జరిగింది.

## మృతుల కుటుంబాలకు గోవింద్ నాయక్ పరామర్శ

**వెంకటాపూర్, జూలై 28, ప్రభాతవార్త :**



బిఆర్ఎస్ ములుగు జిల్లా అధ్యక్షులు కాకుల మర్రి లక్ష్మణ్ బాబు ఆదేశాల మేరకు రామంజపూర్ లోని ఎంపీపీ బుర్ర రజిత సమ్మయ్య తల్లి మృతి చెందగా ఆదివారం పరామర్శించారు. అలాగే వెంకటాపూర్ మండల కేంద్రంలో మరొకరు మృతి చెందగా వారి కుటుంబ సభ్యులను కూడా పరామర్శించి తమ ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పోశాల వీరమల్లు, కో ఆప్షన్ సభ్యులు జహీర్ పాషా, గ్రామకమిటీ అధ్యక్షుడు నర్ర భద్రయ్య, రవీందర్, ప్రభాకర్, పోషాలు, అల్లిమియా, రాజ్ కుమార్, రాజయ్య తదితరులు పాల్గొన్నారు.

## ములుగు ఉద్యమకారుల సమస్యలు నెరవేర్చాలని తెలంగాణ తల్లికి వినతి

**ములుగు, జూలై 28, ప్రభాతవార్త :** తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ములుగు జిల్లా అధ్యక్షులు మురహరి బిక్షపతి పిలుపు మేరకు గోవిందరావుపేట లో తెలంగాణ తల్లికి ఆదివారం వివిధ సమస్యలతో కూడిన వినతి పత్రం అందజేశారు. ఈ కార్యక్రమానికి ఉద్యమ కారుల మండల అధ్యక్షులు మేడదుల వెంకన్న హాజరై మాట్లాడుతూ ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని కోరారు. ప్రతి ఉద్యమ కారుడికి 250 గజాల స్థలం గౌరవ పెన్షన్ ఇతర హామీలు నెరవేర్చాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో డా. హేమాద్రి, అజ్మీర సురేష్, బత్తుల రాణి కొండ రమేష్, బానోతు గోపి, లకావత్ చందూలాల్, కొండి రమేష్, రేండ్ల శ్రీను పాల్గొన్నారు.



# అనుక్షణం...అప్రమత్తం....!

మావోయిస్టు సంస్మరణ సభలపై తుపాకీ గురి
సరిహద్దులను కట్టుదిట్టంగా కట్టడి చేసెను
ఏజెన్సీలోని ప్రధాన రహదారుల దిగ్భంధన
పట్టణాల నుండి పల్లెలకు రాకపోకలపై నిఘా నేత్రం
జిల్లా ఎస్పీ శబరీష్ సైతం బైనోకిలర్ ద్వారా బహుదూరం నజర్
దామెరతోగు గుట్టపై పేలిన తుపాకీ తూటాతో పసిగట్టిన పోలీసులు
నేటి నుండి ఆగస్టు 3 వరకు వారోత్సవాల నిర్వహణ



*మేడారం, జూలై 28, ప్రభాతవార్త:*

అనుక్షణం అణువణువు గాలిస్తూ అప్రమత్తంగా చేశారు. మావోయిస్టుల అమరవీరుల సంస్మరణ సభలపై తుపాకి గురి పెట్టారు. సభలను నిర్వహించకుండా అడ్డుకట్ట వేసినట్లు తెలుస్తుంది. జూలై 28 నుండి ఆగస్టు 3 వరకు ఉత్సవాహలను నిర్వహించాలని ప్రజలు పాల్గొనాలని మావోయిస్టు పార్టీ పిలుపునిచ్చింది. ఈ క్రమంలో ములుగు జిల్లాలోని ఏజెన్సీ మండలాల్లో సరిహద్దు అడవులు పచ్చబడ్డాయి. నక్సల్స్ కు ఆయుపట్టుగా మారాయి. వారోత్సవాలని వెల్లడి కావడంతో పోలీసులు నిఘా నేత్రం పెట్టారు. చత్తీష్ఘడ్ నుండి డివిజన్ కమిటీలు ఏజెన్సీ అడవుల్లోకి వచ్చినట్లు ఇంటిలిజెన్స్ వర్గాలు హెచ్చరించాయి. అప్రమత్తమైన పోలీసులు ఆ దిశగా అడుగులు వేస్తూ





స్పెషల్ బలగాలను మోహరించాయి. ఏజెన్సీ అడవులపై మసక వేసిన మబ్బు వల్లే నిఘా నడుస్తుంది. సరిహద్దులను కట్టుదిట్టంగా కట్టడి చేశాయి. వారోత్సవాలు రెండు రోజులు ఉండగానే సరిహద్దుల్లో దామెరతోగు ఏరియా గుట్టపై మకాం పెట్టిన మావోయిస్టులను పసిగట్టారు. ఇన్ఫార్మర్ల నెట్ వర్క్ ద్వారా నిఘాను పెంచారు. గుట్టపై గల మావోయిస్టుల మకాంను చుట్టుముట్టారు. ఇరు వర్గాల మధ్య ఎ దురు కాల్పులకు దారి తీశాయి. కాల్పుల అనంతరం మావోయిస్టులకు చెందిన దళ సభ్యులు మృతి చెందిన విషయం విధితమే. దీనిని బట్టి చూస్తే పోలీసులదే పై చేయి అయింది. ఈ క్రమంలో ఏజెన్సీలోని ప్రధాన రహదారులను దిగ్భంధించారు.

పట్టణాల నుండి పల్లెలకు రాకపోకలపై నిఘా పెట్టారు. ములుగు జిల్లాలోని అన్ని స్టేషన్లను అప్రమత్తం చేసిన జిల్లా ఎస్పీ శభరీష్ తనదైన శైలిలో డ్రోన్ కెమెరాలు, బైనోకిలర్ ద్వారా సంస్మరణ సభలను మావోల రాకపోకలపై నజర్ వేశారు. దామెర తోగుగుట్టలో మావోయిల మకాంపై తుపాకి తూటా పేలింది. ఏలాగైనా వారోత్సవాలను అడ్డుకునే దిశగా స్పెషల్ బలగాలు మోహరించి అడవులను జల్లెడ పడుతున్నారు.

ఏటూరునాగారం వార్త
మంగపేట, తాడువాయి, వాజేడు, వెంకటాపురం, కన్నాయిగూడెం

## ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్‌ను వెంటనే అమలు చేయాలి

**ఎస్‌టియు రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి**

*ఏటూర్‌నాగారం, జూలై 28, ప్రభాతవార్త:*



తెలంగాణ రాష్ట్రంలో పని చేస్తున్న ఉపాధ్యాయులకు సర్వీస్ రూల్స్ ను వెంటనే అమలు చేయాలని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు పర్వత రెడ్డి అన్నారు. ఆదివారం ఏటూర్‌నాగారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఆదివారం ఎస్‌టియు ములుగు జిల్లా ఆధ్వర్యంలో సమీక్షా సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రాథమిక కార్యకర్తలకు, సర్వీస్, లీవ్ రూల్స్ మరియు పెన్షన్ రూల్స్ పై జిల్లా స్థాయి శిక్షణా కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. కార్యక్రమానికి ముఖ్య అతిధిగా విచ్చేసిన రాష్ట్ర అధ్యక్షులు పర్వతరెడ్డి మాట్లాడుతూ ఎస్‌టియు సంఘం రాష్ట్రంలోని ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారం కోసం అనునిత్యం పోరాడుతుందని 77 సంవత్స రాల సంఘ చరిత్ర కలిగి ఉందని అన్నారు. రాష్ట్రంలో ఉపాధ్యాయుల ఏకీకృత సర్వీస్ రూల్స్ పై ప్రభుత్వం చొరవ తీసుకొని ఎంఈవో, డిప్యూటి డీఈఓ, డీఈఓ ప్రమోషన్లు, మరియు జూ నియర్ లెక్చరర్ల ప్రమోషన్లు వెంటనే చేపట్టాలని ఈ సందర్భంగా ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదే విధంగా మోడల్ స్కూల్ ఉపాధ్యాయులకు ప్రమోషన్లు మరియు బధిలీలు చే పట్టాలని, సమగ్ర శిక్ష పరిధిలోని ఉద్యోగులకు మినమం టైమ్ స్కేల్ వర్తింప జేస్తూ రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ఈ కార్య క్రమంలో రాష్ట్ర ఆర్థిక కార్యదర్శి సదయ్య, అధనపు కార్యదర్శి ఎవి. సుధా కర్, జిల్లా అధ్యక్షులు తిరుప సతీష్ కుమార్, ప్రధాన కార్యదర్శి ఏళ్ల మధు సుధన్, ఉపాధ్యక్షుడు కృష్ణయ్య, మండల నాయకులు పాల్గొన్నారు.

## బీసీ కులగణన తరువాతనే ఎన్నికలు చేపట్టాలి


**మాజీ సర్పంచ్ మేకల మహేందర్**

*వెంకటాపూర్, జూలై 28, ప్రభాతవార్త :*

బీసీ కుల గణన చేపట్టిన తరువాతనే స్థానిక సంస్థల ఎన్నికలు జరుపాలని అడవిరంగాపూర్ తాజా మాజీ సర్పంచ్ మేకల మహేందర్ అన్నారు. కాంగ్రేస్ ప్రభుత్వం హామీ ఇచ్చిన విధంగా కాకుండా ఇప్పుడు బిసి కుల గణన చేపట్టకుండానే స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని చూస్తుందని, అలాగైతే న్యాయపరమైన చిక్కులు తప్పవని అన్నారు. సర్పంచుల పెండింగ్‌ల బిల్లులు ఇంత వరకు చెల్లించలేదని, సర్పంచుల పదవీ కాలం అయిపోయాక ప్రజలు అనేక ఇబ్బందులు పడుతున్నారని పేర్కొన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం త్వరగా బిసి కుల గణన చేపట్టి బిసి రిజర్వేషన్‌లు పెంచి స్థానిక సంస్థల ఎన్నికల నిర్వహించాలని ప్రభుత్వాన్ని కోరారు.

## మృతుని కుటుంబానికి స్నేహితుల ఆర్థిక సహాయం

*చొప్పదండి ప్రభాతవార్త:*



మండల పరిధిలోని భూపాలపట్నం గ్రామంలో నివసిస్తున్న పులి అంజయ్య అనారోగ్యంతో సౌదిలో చనిపోగా ఇక్కడికి తీసుకువచ్చి దహన సంస్కారాలు చేయడం జరిగిందని అన్నారు. అతనితో పాటుగా చదువుకున్న పూర్వ విద్యార్థులైన చిన్ననాటి స్నేహితులు 53580/- రూపాయలను జమ చేసి వాటి కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు మునిగాల సుధాకర్ గౌడ్, మిత్ర బృందం ఆరెల్లి చంద్రశేఖర్‌గౌడ్, పచ్చునూరి తిరుపతి, మునిగాల రవీందర్, తాటిపెల్లి శివ, మాచర్ల ఆశీర్వాద్, సామల తిరుపతి, దేవసాని మార్కండేయ, శాఖల్ల నరేంద్రచారి తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటి చైర్మెన్ కొత్తూరి మహేష్‌కు ఘన సన్మానం

*చొప్పదండి ప్రభాతవార్త:*



ఇటీవల పదవి బాద్యతలు చెపట్టిన చొప్పదండి వ్యవసాయ మార్కెట్ కమిటి పాలకవర్గ సభ్యులను పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ అద్యక్షులు ఇప్ప శ్రీనివాస్ రెడ్డి ఆద్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శాసన సభ్యులు మేడిపల్లి సత్యం, మంత్రి పొన్నం ప్రభాకర్ ఆశీస్సులతో ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని అన్నారు. మార్కెట్‌కి వచ్చే రైతాంగానికి అన్ని వసతులు కల్పించడంతో పాటు వారికి ఎటువంటి ఇబ్బందులు రాకుండా ఎప్పటికప్పుడు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. కాంగ్రెస్ పార్టీతో వచ్చిన అవకాశాన్ని ఉపయోగించుకుని ప్రతి రైతు యొక్క సమస్యలు వింటూ వాటి పరిష్కార దిశగా ప్రయత్నం చేయడంతోపాటు ఎటువంటి బేషజాలు లేకుండా అందరిసలహాలు సూచనలు తీసుకుని మార్కెట్టును అభివృద్ధి విషయంలో జిల్లాలోనే మొదటి స్థానంలో ఉంచేలా కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ చైర్మెన్ కొత్తూరి మహేష్, వైస్ చైర్మెన్ మునిగాల రాజేందర్, పట్టణ అద్యక్షులు ముద్దం తిరుపతి, జిల్లా కిసాన్ సెల్ అద్యక్షులు పురం రాజేశం, కౌన్సిలర్లు కొట్టె అశోక్, పెరుమాండ్ల గంగయ్య గౌడ్, మాజీ ఎంపిటిసి ముద్దసాని రంగన్న, ఎస్సీ సెల్ ఉపాధ్యాక్షులు కడారి శంకర్, బిసి సెల్ జిల్లా ప్రధాన కార్యదర్శి గుర్రం రమేష్ గౌడ్, మార్కెట్ డైరెక్టర్ చుప్ప శ్రీనివాస్, జక్కుల అనిల్‌కుమార్, ఈర్ల స్వామి, పెరుమాండ్ల రవీందర్, ఎల్లాల ఆదిరెడ్డి, గోస్కుల కొమురెల్లి, పత్తిపాక నరేష్, నాయకులు నిజానపురం చందు, గాజంగి రాములు, మావురపు రాములు, పెద్ది రాజేందర్, సత్తు శ్రీనివాస్, పెరుక శ్రీనివాస్, ఉదారం వేణు, కాసు వేణుగోపాల్‌రాజు, మచ్చ రమేష్, మణిశంకర్ రెడ్డి, బండారి రాజేష్, నల్లాల అఖిల్, ఇరుకుల్ల సంతోష్, గడమల్ల గంగారాం, జక్కుల జనార్ధన్, జహంగీర్,కళ్యాణపు శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## రోడ్ల పక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్లను తొలగించిన ఇఎన్ఆర్ బ్లడ్ డోనర్స్

*ఏటూర్‌నాగారం, జూలై 28, ప్రభాతవార్త:*



ఏటూర్‌నాగారం నుండి చిన్న బోయినపల్లి ప్రధాన రహదారి ప్రక్కన ప్రమాదకరంగా ఉన్న చెట్లను ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ప్రత్యేక చొరవతో ఆదివారం జేసీబి సాయంతో రోడ్డుకు ఇరు ప్రక్కల ఉన్న చెట్లను తొలగించారు. ఇటీవలే చిన్న బోయినపల్లి సమీపంలో ద్విచక్రవాహనం పై వెళ్తున్న వ్యక్తిపై పెద్ద వృక్షం ఉన్నట్లుండి పడిపోవడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందడంతో ఆ రహదారిపై ప్రయాణిస్తున్న ప్రయానికులు భారీ వర్షాల దృష్ట్యా ఎప్పుడు ఏం జరుగుతుందోనని ఆందోళనకు గురవడతో వెంటనే స్పందించిన ఏటూర్‌నాగారం బ్లడ్ డోనర్స్ ఇరు వైపులా ఉన్న చెట్లను తొలగించి శభాష్ అనిపించుకున్నారు. ఈ సందర్బంగా వారిని పలువురు అభినందించారు. ఈ కార్యక్రమంలో సయ్యద్ వాహిద్, గంపల శివ, రాజు, సర్వ అక్షిత్ కుమార్, జేసిబి దాత బ ండారు రంజిత్, శంకర్ తదితరులు పాల్గొన్నారు.

# జర్నలిస్టుల సంక్షేమానికి ప్రభుత్వం కట్టుబడి ఉంది

**- జనగామలో జర్నలిస్టులకు శిక్షణ తరగతులు**

**- ఇండ్లస్థలాల సమస్యను త్వరలో పరిష్కరిస్తాం**

**-ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి**

*జనగామ టౌన్, జూలై 28 ప్రభాతవార్త :*

జర్నలిస్టుల సంక్షేమానికి తెలంగాణ ప్రభుత్వం కట్టుబడి ఉందని రాష్ట్ర ప్రెస్ అకాడమీ చైర్మన్ కె.శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఆదివారం హైదరాబాద్ నుంచి వరంగల్ వెళ్లుతున్న ఆయనకు జనగామలో టీయుడబ్ల్యుజే-ఐజేయూ జిల్లా అధ్యక్షుడు ఇర్రి మల్లారెడ్డి, ప్రధాన కార్యదర్శి సురిగెల భిక్షపతి ఆధ్వర్యంలో జనగామ జర్నలిస్టులు ఘనస్వాగతం పలికారు. జనగామ ఆర్టీసీ చౌరస్తాలో పెద్దసంఖ్యలో చేరుకొని ఆయనకు శాలువాలు కప్పి ఆహ్వానం పలికారు. అనంతరం ఆయన అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి నివాళులర్పించారు. ఈసందర్భంగా శ్రీనివాస్‌రెడ్డి మాట్లా డుతూ జనగామ జిల్లాకేంద్రంలో జర్నలిస్టుల శిక్షణ తరగతులు ఏర్పాటు చేస్తా మని హామీ ఇచ్చారు. విలేకరులకు ఇండ్లస్థలాలు ఇచ్చే విషయమై సీఎం రేవంత్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి త్వరలో పంపిణీ జరిగేలా చూస్తామన్నారు. జర్నలిస్టులకు ఎలాంటి సమ్యలు ఎదురైనా తన దృష్టికి తీసుకరావాలని తెలిపారు. అర్హు లందరికి అక్రిడిటేషన్ కార్డులు అందించడంతోపాటు పక్కా గృహాల నిర్మాణానికి కృషిచేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ప్రింట్ అండ్ ఎలక్ట్రానిక్ జర్నలిస్టులు పాల్గొన్నారు.



# మానవాళి మనుగడకు చెట్లే జీవనాధారం...

**-కాటారం అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం...**

**-మొక్కలు నాటి ఆదర్శంగా నిలిచిన అటవీశాఖ అధికారులు...**

*కాటారం, జూలై 28, ప్రభాతవార్త*



మొక్కలతోనే మానవ మనుగడ సాధ్యమని కాటారం అటవీశాఖ ఇన్చార్జ్ అధికారి కిరణ్ కుమార్ అన్నారు. కాటారం మండల కేంద్రంలోని ప్రభుత్వ గిరిజన గురుకుల బాలుర పాఠశాల కళాశాల ఆవరణలో సిబ్బంది, విద్యార్థులతో కలిసి ఆదివారం వనమహోత్స వం కార్యక్రమాన్ని చేపట్టి మొక్కలు నాటారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ...పర్యావరణ పరిరక్షణ ప్రతి పౌరుడుపై ఉందన్నారు. మొక్కలు నాటి వాటిని పరిరక్షించాలని కోరారు. కాలుష్యం వల్ల అనేక శ్వాసకోశ వ్యాధుల భారినపడి అనేకమంది ప్రజలు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. కాలుష్య నివారణలో సంపూర్ణ ఆరోగ్యం అలవడుతుందని చెప్పారు. ప్రతి ఒక్కరూ విరివిగా మొక్కలు నాటి వాతావరణాన్ని పరిరక్షించాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో కాటారం డిప్యూటీ రేంజ్ అధికారి సురేందర్ నాయక్, యామన్‌పల్లి, చింతకాని, దామరకుంట సెక్షన్ అధికారులు సుమన్, అర్చన, చంద్రశేఖర్, కాటారం బీట్ అధికారి అశోక్, అటవీశాఖ సిబ్బంది జయలక్ష్మి, రాజ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# వర్షాలు వచ్చే..చెరువులు నిండకపాయే

**మొదటి పేజి తరువాయి**

గత వారం రోజుల నుండి రాష్ట్రంలో భారీ వర్షాలు కురువడంతో కొన్ని జిల్లాలో చెరువులు అలుగు పోస్తున్నాయి. గోదావరి నది సైతం ప్రమాధ హెచ్చరికలను దాటింది. ఇది ఇలా ఉంటే మహబూబాబాద్ జిల్లాలో దీనికి పూర్తి భిన్నంగా ఉంది. వారం రోజుల నుండి నిర్విరామంగా చిరుజల్లులతో వర్షం కురుస్తూనె ఉన్నా చెరువులు నిండకపోవడంతో రైతన్నలు దిగాలు చెందుతున్నారు. జిల్లాలో ఒకటి రెండు మండలాలు మినహా మిగిలిన మండలాల్లో చెరువులు నిండకపోవడంతో రైతులు దిక్కుతోచని పరిస్థితిలో పడ్డారు. చెరువులు నిండే భారీ వర్షాలు ఎప్పుడు పడుతాయోనని రైతులు ఎదురుచూస్తున్నారు. మరోవైపు పంటకాలం దాటి పోతుండడంతో రైతన్నలు దిగులు చెందుతున్నారు.

**-రైతు ఎస్.కె మీరాసాబ్:**



జిల్లాలోని చిన్నగూడూరు మండలం జయ్యారం గ్రామానికి చెందిన రైతు మీరాసాబ్ చిన్నచిన్న వర్షాలతో నారు పోసుకు న్నామని పెద్ద వర్షాలు వస్తే నాటు వేయాలని ఎదురు చూస్తున్నామని తెలిపారు. ఇప్పటి వరకు చిన్నా వర్షాలే తప్పా ఒక్క భారీ వర్షం కూడా పడలేదు. చిరుజల్లులకు కనీసం భూమి అడుగు భాగం కూడా తడవక పోవడంతో బావుల్లో జల రాకపోవడంతో నీటి పారకానికి తీవ్ర ఇబ్బందులు పడాల్సి వస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. అప్పులు తెచ్చి నార్లు పోసుకున్నామని ఇలాగే వర్షాలు పడకపోతే తెచ్చిన అప్పులకు వడ్డీలు పెరిగిపోతాయని ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఎస్సారెస్పి కాలువలతో చెరువులు నింపి రైతుల మోహంలో ఆనందాన్ని నింపాలని వేడుకుంటున్నారు.

**-రైతు, మాజీ వైస్ ఎంపిపి బానోత్ భద్రునాయక్:**



మున్సిపాలిటి పరిధిలో శనిగపురం గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపిపి, రైతు బానోత్ భద్రునాయక్ నారుపోసి చాలా రోజులవుతుందని తెలిపారు. సరైన వర్షాలు పడకపోవడంతో చెరువుల్లోకి నీరు రాలేదని చిన్న చిన్న గుంతలకు మాత్రమే నీరు వచ్చిందని నాట్లు వేద్దామంటే నీరు లేక పోవడం మరో వైపు నారు ముదిరి పోవడంతో ఎం చేయాలో దిక్కుతోచని స్థితిలో పడ్డామని అన్నారు. ప్రతి రోజు దేవుళ్లను మొక్కుతూనె ఉన్నామని ఎదో ఒక సమయంలో భారీ వర్షం వస్తుందోనని వెయ్యికళ్లతో ఎదురు చూస్తున్నట్లు తెలిపారు.

# ల్యాబ్ టెక్నీషియన్ ఉద్యోగాలకు దరఖాస్తులు

**ఈ నెల 29,30 తేదీలలో ఇంటర్వ్యూలు**

*ములుగు, జూలై 28, ప్రభాతవార్త :*

సిఎస్‌సి హెల్త్ కేర్ వెల్ నెస్ సర్వీసెస్ సంస్థలో ల్యాబ్ టెక్నిషియన్స్ (ఫ్లెబోటమిస్ట్) ఉద్యోగానికి అర్హులైన అభ్యర్థుల నుండి దరఖాస్తులను ఆహ్వానించడం జరుగుతుందని డివిజనల్ మేనేజర్ రామంచ సుమన్ ఒక ప్రకటనలో తెలిపారు. తెలంగాన భవన నిర్మాణ కార్మిక సంక్షేమ బోర్డు నందు రిజిష్టర్ అయిన కార్మికులకు ఉచిత వైద్య పరీక్షలు చేయుటకు ఎంఎల్‌టి/డిఎంఎల్‌టి/జియన్‌ఎం/ఏఎన్‌ఎం/డిగ్రీ కోర్సు చేసిన వారు అర్హులని పేర్కొ న్నారు.0 ఈ నెల 29, 30 తేదీలలో ఉదయం 10 గంటల నుండి సాయ ంత్రం 4 గంటల వరకు జిల్లా కేంద్రం కార్యాలయంలోని ఎస్‌బిఐ రోడ్డు, పాత బిఎస్‌పి కార్యాలయంలో ముఖాముఖి పరీక్షలు నిర్వ హించబడుతాయని తదుపరి వివరాల కోసం 9652076728 నెంబరు కు సంప్రదించాలని సూచించారు.

# కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేదలకు న్యాయం

**-కష్టపడే తత్వం గల వ్యక్తి బెల్లయ్యనాయక్**

**-గజమాలతో సత్కరించిన కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు**

*మహబూబాబాద్,జూలై28,ప్రభాతవార్త*

కాంగ్రెస్ పార్టీతోనే నిరుపేద బడులు,బలహీన వర్గాలకు సరైన న్యాయం దక్కుతుందని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర షెడ్యూల్డ్ ట్రైబల్ కోఆపరేటివ్ ఫైనాన్స్ డెవలప్‌మెంట్ కార్పోరేషన్ లిమిటెడ్ చైర్మన్‌గా తేజావత్ బెల్లయ్యనాయక్ నియామకం అయిన తర్వాత తొలిసారి మహబూబాబాద్‌కు వచ్చిన నేపథ్యంలో ఆదివారం



స్థానిక బ్రహ్మంగారి ఆలయ మందిరంలో జిల్లా డిసిసి అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి అధ్యక్షత వహించగా రాష్ట్ర ఎస్టిసెల్ కోఆర్డినేటర్ గుగులోతు వెంటక్‌నాయక్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన సన్మాన సభలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడుతూ కష్టపడే తత్వం గల మనసున్న వ్యక్తి బెల్లన్న అని కొనియాడారు. గత 30 సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి తన వంతు కృషి చేశారని పార్టీ కష్టకాలంలో అండగా ఉన్నారన్నారు. కాంగ్రెస్ అధినేత రాహుల్‌గాంధీ చేపట్టిన జోడోయాత్రలో రాహుల్ వెన్నంటు ఉంటూ కాశ్మీర్ నుండి కన్యాకుమారి వరకు పాదయాత్ర చేశారన్నారు. అంతేగాకుండా గత అసెంబ్లీ ఎన్నికల్లో మహబూబాబాద్ అసెంబ్లి నుండి బెల్లయ్యనాయక్‌తో పాటు బలరాంనాయక్, నేను టికెట్ కోరగా అధినాయకత్వం నాకు టికెట్ కేటాయించిన తర్వాత మొదటగా బెల్లన్న వద్దకు వెళ్లి మద్ధతు కోరగా తాను శుభాకాంక్షలు తెలిపి నీ గెలుపు కొరకు కృషిచేస్తానని హామి ఇవ్వడంతో పాటు ప్రచార కార్యక్రమంలో పాల్గొని పార్టీని విజయతీరాలకు చేర్చారని అన్నారు. గత ప్రభుత్వంలో రైతుకు చెందిన భూములను బిఆర్‌ఎస్ నాయకులపై చేర్చుకొని రైతుబంధు తీసుకున్నారని ఆరోపించారు. ప్రస్తుతం అలాంటి అవకతవకలకు చోటు లేదని రాష్ట్ర ముఖ్యమంత్రి ప్రణాళిక బద్ధంగా పథకాలు అమలు చేస్తున్నారని తెలిపారు. -బెల్లయ్యనాయక్ మాట్లాడుతూ మహబూబాబాద్ నుండి ఏ అభివృద్ధి పని వచ్చిన మొదటి ప్రాధాన్యత ఇచ్చి అభివృద్ధిలో కృషిచేస్తానన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన హామిల అమలుకు కట్టుబడి ఉన్నారని అమలు చేసి తీరుతారని ధీమా వ్యక్తం చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో రాహోల్‌గాంధీని ప్రధాని చేయడమే లక్ష్యంగా పని మొదలు పెట్టామని 300సీట్లకు తగ్గకుండా గెలిచి తీరుతామని అన్నారు. గత పదేండ్ల పాలనలో కనీసం ఫోన్‌లో కూడా మాట్లాడలేని పరిస్థితి నెలకొందని ఎవరు ఎప్పుడు హాక్ చేస్తున్నారో అయోమయ పరిస్థితిలో ఉన్నారని ఇప్పుడు ఆ పరిస్థితి లేదని ప్రజలందరు నిర్భంయంగా మాట్లాడుకుంటున్నారని టిఆర్ఎస్ హయాంలో ప్రజల ఫోన్‌లు సైతం హాక్ చేసిన నీచపు చరిత్ర ఆ పార్టీదని అన్నారు. గతంలో బిఆర్‌ఎస్ పార్టీకి చెందిన ఈ ప్రాంతానికి చెందిన గిరిజన మంత్రి అయి ఉండి కనీసం గిరిజనులకు నిధులు కూడా తీసుకరాలేకపోయిందని ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ఒక్క గిరిజనులకే 407కోట్లు నిధులు తీసుకరావడం జరిగిందన్నారు. పార్టీ నాయకులందరు సమన్వయంతో పనిచేయాలని చిన్నచిన్న లోపాలను సరిదిద్దుకొని పార్టీ బలోపేతానికి కృషిచేయాలని పిలుపునిచ్చారు. పార్టీ డిసిసి



అధ్యక్షుడు గత 45సంవత్సరాల నుండి కాంగ్రెస్ పార్టీనే అంటిపెట్టుకొని ఉన్నారని ఏ పదవి దక్కకున్నా పార్టీ కష్టకాలంలో అండగా ఉంటూ తన సొంత ఖర్చులతో అనేక కార్యక్రమాలు నిర్వహించారని కొనియాడారు. గత అసెంబ్లీ ఎన్నికల్లో భారీ మెజార్టీ రావడానికి ఆహర్నిశలు కృషిచేశారని అన్నారు. వారికి పార్టీలో సముచిత స్థానం కల్పించాలని హైకమాండ్‌ను కోరుతున్నట్లు తెలిపారు. అనంతరం బెల్లయ్యనాయక్, వారి సతీమణి సుజాతలను గజమాల, శాలువాతో కాంగ్రెస్ ప్రజాప్రతినిధులు ఘనంగా సత్కరించారు. కాంగ్రెస్ పార్టీ క్రమశిక్షణ గల పార్టీ కాబట్టి మానుకోట అభివృద్ధి పనుల నిమిత్తం జిల్లా డిసిసి అధ్యక్షుడు, ఎమ్మెల్యే ద్వారానే రావాలని నాయకులకు, కార్యకర్తలకు సూచించారు. ఈ సన్మాన సభలో అధికార ప్రతినిధి చుక్కల ఉదయ్‌చందర్, భూక్య శ్రీను, పట్టణ అధ్యక్షులు ఘనపురం అంజయ్య, దస్రునాయక్, జిన్నారెడ్డి వెంకటేశ్వర్లు, గుగులోతు కిషన్‌నాయక్, గుగ్గిళ్ల పీరయ్య, ఓబిసి పట్టణ అధ్యక్షుడు లింగాల వీరభద్రం, ఎం.డి హరుణ్, రవి, రాజేందర్‌గౌడ్, కొండ్ర ఎల్లయ్య, గుంజె హన్మంతు, సత్యమనోరమ, దేవి, లక్ష్మి, వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సమాజాన్ని చైతన్య పరిచే రచయితలే

## తెలంగాణ మీడియా ఆకాడమీ చైర్మన్ శ్రీనివాసరెడ్డి

## కాయిత వెంకటి "నేను - నా జీవిత ప్రస్థానం" పుస్తకాన్ని ఆవిష్కరణ

*హనుమకొండ ఎడ్యుకేషన్, జులై 28, ప్రభాతవార్త :*



సమాజాన్ని చైతన్య పరిచేది రచయితలు, మేధావులేనని తెలంగాణ మీడియా అకాడమీ ఛైర్మన్ కె.శ్రీనివాస్ రెడ్డి అన్నారు. ఆదివారం అభ్యుదయ రచయితల సంఘం ఆధ్వర్యంలో రిటైర్డ్ అధికారి డాక్టర్ కాయిత వెంకటి రచించిన "నేను - నా జీవన ప్రస్తానం" పుస్తకాన్ని తెలంగాణ మీడియా అకాడమి ఛైర్మన్ కె.శ్రీనివాసరెడ్డి ఆవిష్కరించారు. హనుమకొండ వడ్డేపల్లి రోడ్డులోని పీఆర్‌రెడ్డి భవవన్‌లో జరిగిన ఈకార్యక్రమానికి కె.శ్రీనివాస్‌రెడ్డి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈసందర్భంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల మాజీ ప్రిన్సిపాల్ బన్న అయిలయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ దేశానికి స్వాతంత్ర్యం వచ్చి ఏడు దశాబ్ధాఉల గడిచినా సమాజంలో అసమానతలు తొలగలేదని అన్నారు. సమాజం సామాజికంగా పరిణామం చెందినా ఆశించిన ఫలితాలు రాలేదని అన్నారు. ముఖ్యంగా అందరకీ సమానంగా అందాల్సి న విద్యావకాశాలను సైతం డబ్బుతో కొనుగోలు చేస్తున్నారని. తద్వారా నిమ్నవర్గాలు నష్టపోతున్నాయన్నారు. నష్టాల పేరుతో కేంద్ర ప్రభుత్వం ప్రభుత్వ రంగ సంస్థలను మూసి వేస్తున్నదని, దాని వలన పేదలు, దళితులు, గిరిజనులే ఎక్కువగా నష్టపోతారని చెప్పారు. అసమానతలు సమాజాన్ని మార్చాల్సి న అవసరం ఉందన్నారు. ఈ క్రమంలో కాయిత వెంకటి అనేక ఒడిదుడుకులను ఎదుర్కొని స్వయం కృషితో ఉన్నత స్థానానికి ఎదిగి అందరికి ఆదర్శంగా నిలిచారని కొనియాడారు. డాక్టర్ బీఆర్ అంబేద్కర్, కాయిత వెంకటి జీవితానికి సారూప్యత ఉందన్నారు. ఒక పట్టుదలతో ఏదైన సాధించవచ్చునని కాయిత వెంకటి నిరూపించారని, ఆయన రచనలు ప్రజలను చైతన్య పరుస్తాయని అన్నారు. ఈ కార్యక్రమంలో గౌరవ అతిథులుగా డాక్టర్ గిరిజా మనోహర్ బాబు, నెల్లుట్ల రమాదేవి, డాక్టర్ వల్లంపట్ల నాగేశ్వరరావు, అరసం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నిధి, డాక్టర్ పల్లేరు వీరస్వామి, కార్యదర్శి డాక్టర్ మార్కు శంకర్, నారాయణ, జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వెంకటయ్య, వెటర్నరీ అధికారి, డాక్టర్ యస్. హరినాధ రావు, రచయిత కాయిత వెంకటి దంపతలు తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా పుస్తక రచయితను అరుణా కీర్తి పతాక పరిచయం చేయగా సభలో పలువురు రచయితలు తమ కవితలను వినిపించారు.

# పచ్చని పల్లెల్లో గంజాయి వనం

## బెల్ట్ షాపుల ముసుగులో గంజాయి దందా

*వరంగల్‌క్రైమ్, జులై 28, ప్రభాతవార్త :*

పట్టణ ప్రాంతాల్లో గుప్పు మంటున్న గంజాయి దందా ప్రస్తుతం పట్టణ ప్రాంతాలను వదిలి పచ్చని పల్లె ప్రాంతాలను విస్తరిస్తుంది. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రధానంగా వరంగల్ పోలీస్ కమీషనర్ అంబర్ కిశోర్ గత కొన్ని రోజులుగా వరంగల్ పట్టణ ప్రాంతాల్లో ప్రత్యేక దృష్టి పెట్టి గంజాయి డ్రగ్స్‌ను అదుపులోకి తేవడానికి తీవ్ర కృషి చేస్తున్న నేపథ్యంలో గంజాయి దందా చేస్తున్న ఏజెంట్లు ప్రస్తుతం పట్టణ ప్రాంతాలను వదిలి పచ్చని పల్లెల్లో చదువుకుంటున్న యువతనూ ఆకర్షిస్తూ గంజాయి, డ్రగ్స్‌ను పల్లె ప్రాంతాలకు చాప కింద నీరులా విస్తరిస్తున్నారు. పట్టణ ప్రాంతాల్లో ఉన్న పోలీసుల పకడ్బందీ చర్యలు పల్లెప్రాంతాల్లో లేకపోవడంతో రోజు రోజుకు గ్రామీణ ప్రాంతాలలో ఉంటున్న యువత విపరీతంగా గంజాయి, డ్రగ్స్ బారిన పడుతున్నారు. గత కొన్ని రోజులూ పట్టణ ప్రాంతాల్లో కంటే గంజాయి, డ్రగ్స్ ఏజెంట్లు గ్రామీణ ప్రాంతాల్లో తమ దృష్టిని కేంద్రీకరిస్తూ తమ వ్యాపారాన్ని విస్తరిస్తున్నారు. ప్రధానంగా గత కొన్ని రోజులుగా వరంగల్ పోలీస్ కమిషనర్ గంజాయి, డ్రగ్స్‌ను ఆణచివేయడానికి పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఉక్కుపాదం మోపుతున్నారు. ప్రధానంగా యువత చదువుకుంటున్న కాలేజీల్లో కౌన్సిలింగ్ పేరుతో ప్రతిరోజుఏదో ఒక కాలేజీలో యువతను ఉద్దేశించి ప్రసంగిస్తున్నారు. ఈ నేపథ్యంలో గంజాయి, డ్రగ్స్ సరఫరా చేస్తున్న ఏజెంట్లు పట్టణ ప్రాంతాలను వదలి పల్లెటూర్లలో తమ దృష్టిని కేంద్రికరిస్తున్నారు.

**బెల్ట్ షాపుల ముసుగులో గంజాయి దందా..**

వైన్స్, బార్లు లేని గ్రామీణ ప్రాంతాల్లో ప్రస్తుతం విచ్చలవిడిగా బెల్ట్ షాపులు నడుస్తున్నాయి. అయితే బెల్ట్ షాపుల్లో గత కొంతకాలంగా లిక్కర్‌తోపాటు యువతకు డ్రగ్స్, గంజాయి విపరీతంగా అమ్ముతున్నట్లు సమాచారం మండల కేంద్రల్లో ఉన్న పోలీసులకు కూడ అనుమానం రాకుండా బెల్ట్ షాపుల్లో విచ్చలవిడిగా డ్రగ్స్, గంజాయి అమ్ముతున్నట్లు గ్రామీణ ప్రాంతాల ప్రజలు గగ్గోలు పెడుతున్నారు.


పల్లెల్లో కూడా పోలీస్ కమిషనర్ దృష్టి కేంద్రీకరించాలి. పట్టణ ప్రాంతాల్లో గంజాయి డ్రగ్స్‌ను నిర్మూలించదానికి ప్రత్యేక చర్యలు చేపడుతున్న పోలీస్ కమిషనర్ గ్రామీణ ప్రాంతాల్లో కూడా తమ దృష్టిని కేంద్రీకరించి గ్రామీణ ప్రాంతాల్లో ఉన్న యువతను డ్రగ్స్, గంజాయి బారిన పడకుండా ప్రత్యేక చర్యలు చేపట్టాలని గ్రామీణ ప్రాంతాల ప్రజలు కోరుకుంటూన్నారు,

# గోర్ బంజార బృందం ఆధ్వర్యంలో సన్మాన కార్యక్రమం

## ఆత్మీయ వీడ్కోలు పలికిన గోర్ బంజార అడిషనల్ చీఫ్ సిటీ ప్లానర్ బానోత్ వెంకన్న నాయక్

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త*

గ్రేటర్ వరంగల్ సిటీ ప్లానర్‌గా బల్దియా సుస్థిర స్థానాన్ని సంపాదించుకుని దాదాపు మూడేళ్లుగా గ్రేటర్ వరంగల్ అభివృద్ధికి ఉన్నతమైన సేవలు అందించారు. అంతేకాకుండా గోర్ బంజార అణిముత్యంగా, గోర్ బంజార జాతి గుండెల్లో సముచిత స్థానం సంపాదించుకుని వరంగల్ ట్రై సిటీ అభినవ సేవాలాల్ మహరాజ్‌గా గుర్తింపు పొందిన గోర్ సిక్వాడి నేషనల్ హసాబి, అడిషనల్ సిటీ ప్లానర్ బానోతు వెంకన్న నాయక్ హైదరాబాద్‌కు బదిలీపై వెళ్లుతున్న సందర్భంగా వరంగల్ గోర్ బంజార ఆధ్వర్యంలో సన్మానించారు. ఈ సందర్భంగా వెంకన్న నాయక్ హైదరాబాద్ చీఫ్ అడిషనల్ సిటీ ప్లానర్‌గా పదోన్నతి పొంది బదిలీ అయిన సందర్భంగా బంజార మిత్రులు, ప్రము ఖులతో ఆత్మీయ మిత్రులు జిల్లా నలుమూలల నుంచి విచ్చేసి ఆయనకు పుష్ప గుచ్చాలు అందజేసి సన్మానించి ఆత్మీయ శుభా కంక్షలు తెలిపారు.



# ఏకగ్రీవంగా మార్వాడి సమాజ్ అధ్యక్షుడి ఎన్నిక

*పోచమ్మ మైదాన్/ కార్పొరేషన్, జులై 28, ప్రభాతవార్త*



భగీరథ్ పాండే వరంగల్ సిఖ్వాల్ బ్రాహ్మణ సమాజ్ (మార్వాడి సమాజ్) అధ్య క్షుడిగా ఏకగ్రీవంగా ఎన్ని కయ్యారు. ఈ ఎన్నికల కార్యక్రమం సంఘం సమాజంలోని ప్రముఖుల మధ్య జరిగింది. ఈ కార్యక్రమంలో దేవిలాల్ జోషి, జగదీష్ జి జోషి, మాజీ అధ్యక్షుడు రాధేశ్యామ్ జి జోషి, రమేష్ జి, కొలారియా, హరీష్ వ్యాస్, బంకట్ జి పాండియా, సురేష్ జి జోషి, చంద్ర ప్రకాశ్ జి జోషి, గోపాల్ జి. పండిత్, మోహన్ జి జోషి, రాజు జి. జోషి, జగదీష్ జి. ఉపాధ్యాయ, కపిల్ జి పాండియా, గోరు జి పాండియా, సంఘంలోని యువకులు కూడా హాజరయ్యారు. కాగా ఈ ఎన్నికల్లో పోటీలో ఎవరు లేకపోవడంతో ఎన్నిక ఏకగ్రీవం అయిందని నిర్వాహకులు తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఖ్వాల్ బ్రాహ్మణ సమాజానికి కావల్సి న అన్ని అభివృద్ధి పనులను చేయడానికి తన శక్తివంచన లేకుండా కృషి చేస్తానని నూతనంగా ఎన్నికైన భగీరథ్ పాండే తెలిపారు. ఈ సందర్భంగా భగీరథ్ జి కమిటీతో పాటు సమాజ పెద్దలందరూ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.




# 30న పోస్టాఫీస్ పథకాలపై అవగాహన

*శాయంపేట, జులై 28, ప్రభాతవార్త*



డాక్ కమ్యూనిటీ డెవలప్మెంట్ ప్రోగ్రాంలో భాగంగా ఈ నెల 30న అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోస్ట్ అనంతరామ్‌నాయక్ ఆధ్వర్యంలో శాయంపేట మండలం గట్లకానిపర్తి గ్రామంలో పోస్ట్ ఆఫీస్ పథకాలపై అవగాహన కార్యక్రమం నిర్వహించనున్నారు. పోస్ట్ ఆఫీస్‌లో ఉన్న అన్ని పథకాలు ప్రజలకు చేరవేయడంతో పాటు ప్రజలందరు ఉపయోగించుకునేలా అవగాహన కల్పించడం ఈ కార్యక్రమ ముఖ్య ఉద్దేశమని తెలిపారు. గ్రామ ప్రజలందరు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# ప్రమాద రహిత వారోత్సవాల సందర్భంగా మెయింటెనెన్స్‌డే

*ప్రభాతవార్త- బాలసముద్రం:*



ప్రమాదరహిత వారోత్స వాల సందర్భంగా వరంగల్-1 డిపో నందు ఐదవ రోజు మెయింటెనెన్స్ డేగా పాటించడమైనది. ఇందులో భాగంగా డి(డ్రైవర్) ఎం అదాలత్ అనగా డ్రైవర్ మెకానిక్ల ముఖాముఖి ఏర్పాటు చేశారు. ఇందులో డ్రైవర్లు బస్సుల యొక్క లోపాలను సరి చేయడమైనది. ఇందులో డ్రైవర్లు, బస్సుల యొక్క లోపాలను సరిచేయవలసిందిగా కోరారు. మెకానికులు, కూడా వారు చెప్పిన లోపాలను సరి చేయుటకు అంగీకారం తెలిపారు. మెయింటెనెన్స్‌డే సందర్భంగా గ్యారేజీ నందు ఉత్తమ ప్రతిభ కనబరిచిన ఎండి. మోహినూద్దీన్ మెకానిక్, సిహెచ్ శివప్రసాద్, ఎలక్ట్రీషియన్‌లను డిపో మేనేజర్ శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఎఈ మెకానికల్ శ్రీనివాసులు, ట్రాఫిక్ ఇన్స్పెక్టర్, రవీందర్, మెకానిక్‌లు, డ్రైవర్ సోదరులు పాల్గొన్నారు.

# వరంగల్2 డిపోలో ఆర్టీసి డ్రైవర్ల మెకానిక్‌ల ముఖాముఖి

*ప్రభాతవార్త- బాలసముద్రం:*

వరంగల్ టూ డిపోలో ఆదివారం మద్యాహ్నం మెకానిక్ డ్రైవర్స్‌తో ముఖాముఖి సమావేశం ఏర్పాటు చేసి రూట్ సమస్యలు బీఎస్6 పై అవగాహన, బస్ కండీషన్‌పై డైరెక్ట్‌గా డ్రైవర్ వేసిన ప్రశ్నకు మెకానిక్‌తో నివృత్తి చేయించడం, బడస్ కండీషన్‌పై డ్రైవర్ ద్వారా తెలిచేయించే విధంగా డిప్యూటి రీజినల్ మేనేజర్ మాధవరావు ఏర్పాటు చేయించడానికి డ్రైవర్‌లు హర్షిస్తున్నారు. ఇలాంటి సమావేశం ఏర్పాటు చేయించిన మాధవరావుకి సమావేశంకి అధ్యక్షత వహించిన ఎంఎఫ్ అమలకి డ్రైవర్స్ మెకానిక్స్ తరుపున టీఎంయూ రీజినల్ అధ్యక్షుడు వరంగల్‌టూ డిపో డ్రైవర్ అయిన చొల్లేటి కిరణ్ కృతజ్ఞతలు తెలిపారు.



## 27నుంచి యు.జీ., పీ.జీ. కోర్సులకు ప్రవేశం

*జనగామ టౌన్, జూలై 28 (ప్రభాతవార్త) :*



డాక్టర్ బీఆర్.అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయంలో 2024-25 విద్యాసంవత్సరానికి గాను పలు యు.జీ., పీజీ కోర్సులలో ఈనెల 27నుంచి ఆగస్టు 18వరకు ప్రవేశం పొందవచ్చునని ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఎ.నర్సయ్య, అభ్యాసకుల అధ్యయన కేంద్రం సమన్వయకర్త అనగాని శ్రీనివాస్ ఆదివారం ఒక సంయుక్త ప్రకటనలో పేర్కొన్నారు. యు.జీ. కోర్సులలో ప్రవేశం పొందాలనుకునే విద్యార్థులు జనగామ జిల్లాకేంద్రంలో గల అభ్యాసకుల విద్యాకేంద్రమైన ఏబీవీ ప్రభుత్వ కళాశాలలో సంప్రదించాలన్నారు. లేదా ఆన్‌లైన ద్వారా ప్రవేశం పొందాలనుకునేవారు వెబ్‌సైట్ ద్వారా ప్రవేశం పొందవచ్చునని తెలిపారు. యుజీ కోర్సులలో బీఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో తెలుగు, ఇంగ్లీష్, ఉర్దూ మాధ్యమాలలో ఏవేని మూడు సబ్జెక్టులను ఎంపికచేసుకోవచ్చునని, ఇంటర్/డిప్లమా/ ఓపెన్ ఇంటర్/ ఐటీఐ ఒకేషనల్ కోర్సులు పూర్తిచేసిన విద్యార్థులు మాత్రమే ప్రవేశం పొందడానికి అర్హులని తెలిపారు. అలాగే యు.జీ ద్వితీయ, తృతీయ సంవత్సరం విద్యార్థులు ఈనెల 18వరకు ట్యూషన్ ఫీజును తప్పనిసరిగా చెల్లించాలని, మరిన్ని వివరాలకు ఏబీవీ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో గల అధ్యయన కేంద్రాన్ని నేరుగా గానీ లేదా 7382929687నంబర్‌ను గానీ సంప్రదించగలరని తెలియచేశారు.

## కబడ్డీ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడిగా కుమార్‌గౌడ్

*రఘునాథపల్లి, జూలై 28 (ప్రభాతవార్త) :*




రఘునాథపల్లి మండలకేంద్రంలోని జడ్పీహైస్కూల్‌లో ఆదివారం కబడ్డీ అసోసియేషన్ మండల కమిటీ సభ్యులంతా కలిసి సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లాలోని అన్ని మండలాల కమిటీ సభ్యులంతా కలిసి కబడ్డీ అసోసియేషన్ జిల్లా కమిటీ చైర్మన్‌గా పోగుల సారంగపాణిని ఎన్నుకోగా కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా అధ్యక్షుడిగా రఘునాథపల్లి గ్రామానికి చెందిన ఎర్రోళ్లకుమార్‌గౌడ్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. అదేవిధంగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా ఉపాధ్యక్షులుగా పి.మల్లారెడ్డి, యు.రాజ్‌కుమార్, కె.మోహన్‌రావు, ఎన్.రాజన్న యాదవ్, పి.ఆంజనేయులు, కబడ్డీ అసోసియేషన్ జనగామ జిల్లా ప్రధాన కార్యదర్శిగా తోటకూరి గట్టయ్య యాదవ్, జాయింట్ సెక్రటరీగా డాక్టర్ టి.వెంకటేశ్వర్లు యాదవ్, ఎ.కుమార్, పి.మౌనిక, ఎం.సందీప్, ఓ.సురేష్‌లను ఎన్నుకోగా కబడ్డీ అసోసియేషన్ జిల్లా కోశాధికారిగా ఈ.ఉప్పలయ్య, ఎగ్జిక్యూటివ్ మెంబర్లుగా కె.శ్రీకాంత్‌గౌడ్, బి.శ్రీకాంత్, ఎండి.అస్లాంపాషా, ఎం.చందు, టి.మహేష్, ఎన్.సురేందర్, టి.రమేష్‌గౌడ్‌లను ఎన్నుకున్నారు.

## జక్కినర్సయ్యను పరామర్శించిన మాజీమంత్రి దయాకర్‌రావు

*దేవరుప్పుల, జూలై 28 (ప్రభాతవార్త) :*

దేవరుప్పుల మండలం గొల్లపల్లి గ్రామానికిచెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త జక్కినర్సయ్య అనారోగ్యంతో ఆస్పత్రిలో చికిత్స తీసుకొని ఇంటివద్ద విశ్రాంతి తీసుకుంటున్న విషయం తెలుసుకున్న మాజీమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు నర్సయ్యను కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా ఆయన ఆరోగ్యపరిస్థితులను అడిగి తెలుసుకుని ధైర్యంగా ఉండాలని చెప్పారు. ఈకార్యక్రమంలో మండల బీఆర్ఎస్‌పార్టీ అధ్యక్షుడు తీగల దయాకర్‌గౌడ్, ప్రధాన కార్యదర్శి చింతరవి, బీఆర్ఎస్‌నాయకులు ఏల సోమసుందర్, కారుపోతుల భిక్షపతి, గ్రామశాఖ అధ్యక్షుడు తీగల సత్యనారాయణ, తీగల యాదగిరి తదితరులు పాల్గొన్నారు.



## ప్రతిభతో ఇన్నోవేటర్స్‌గా రాణించాలి

### -ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి

*జనగామ టౌన్, జూలై 28 (ప్రభాతవార్త) :*



ప్రతిభతోనే ఇన్నోవేటర్స్‌గా రాణించాలని జనగామ ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి పిలుపునిచ్చారు. జనగామ జిల్లాకేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ కళ్యాణి ఆధ్వర్యంలో ఆదివారం ఇన్నోవేటర్ ప్రచార పోస్టర్‌ను ఎమ్మెల్యే పల్లా రాజేశ్వర్‌రెడ్డి ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఇన్నోవేటర్ కోఆర్డినేటర్ జిల్లాలో చేపడుతున్న ప్రచార కలాపాలను అడిగి తెలుసుకున్నారు. చదువుతో ఎటువంటి సంబంధం లేకుండా తెలివితేటలు ప్రాతిపదికగా సృజనాత్మకతతో కొత్త అంశాలను వెలుగులోకి తెచ్చేందుకు ఇన్నోవేటర్ ఆవిష్కృతులుగా పేరొందాలని, జిల్లా కీర్తిని ఇనుమడింప చేయాలని ఎమ్మెల్యే ఈసందర్భంగా ఆకాంక్షించారు. కార్యక్రమంలో జనగామ మున్సిపల్ చైర్‌పర్సన్ పోకల జమునలింగయ్య తదితరులు పాల్గొన్నారు.

## బీజేపీ మండల కార్యవర్గ సమావేశం

*పాలకుర్తి, జూలై 28 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలకేంద్రంలో బీజేపీ పార్టీ కార్యాలయంలో రాష్ట్ర, జిల్లా పార్టీ పిలుపు మేరకు ఆదివారం మండల అధ్యక్షులు దుంపల సంపత్ అధ్యక్షతన ఏర్పాటుచేసిన మండల కార్యవర్గ సమావేశానికి ముఖ్య అతిథులుగా రాష్ట్ర కార్యవర్గ సభ్యులు లేగ రామ్మోహన్‌రెడ్డి, క్యర శ్రీనివాస్‌రెడ్డి పాల్గొన్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ పార్టీ అంతర్గత విషయాలపై, పార్లమెంట్ ఎలక్షన్‌లో మండలంలో గ్రామాలలో వచ్చిన ఓట్ల శాతంపై విశ్లేషణ చేయడం, పార్టీ ముందున్న స్థానిక ఎలక్షన్‌లో గెలుపుపై సమీక్ష, కాంగ్రెస్ వైఫల్యాలపై గ్రామాలలో అనుసరించే విధివిధానాలపై చర్చించారు. సమావేశంలో కిసాన్‌సెల్ నియోజకవర్గ కన్వీనర్ మంచినీళ్ల ఉపేందర్‌రెడ్డి, జిల్లా బీజెవైఎం కార్యదర్శి రాణాప్రతాప్, ప్రధాన కార్యదర్శులు పెనుగొండ సోమేశ్వర్, వేల్పుల దేవరాజ్, ఉపాధ్యక్షులు బోనగిరి శ్రీను, కమ్మగాని నాగేష్, ఈర్ల రాజు, కాసోజు సమ్మయ్యచారి, ప్రధాన కార్యదర్శులు ఘన రాజు, పిట్టల సైదులు, గుగ్గిలో ముఖర్జం, గుగ్గిల సురేష్, బీజెవైఎం మండల అధ్యక్షుడు అమరేందర్, ఓబీసీ మోర్చ మండల అధ్యక్షుడు మామిళ్ల వెంకన్న, ధరావత్‌రాజునాయక్, నాయకులు బత్తుజు శ్రవణ్, కనకరాజు, రామ్, సోషల్‌మీడియా కన్వీనర్ ప్రవీణ్ పాల్గొన్నారు.

## రౌడీషీటర్లకు కౌన్సిలింగ్ ఇచ్చిన ఎస్ఐ సృజన్

*దేవరుప్పుల, జూలై 28 (ప్రభాతవార్త) :*



దేవరుప్పుల మండలకేంద్రంలో వివిధ గ్రామాలలో ఉన్న రౌడీషీటర్లను ఎస్ఐ సృజన్ కుమార్ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఆదివారం మండల కేంద్రంలోని పోలీస్‌స్టేషన్‌కు రౌడీషీటర్లను పిలిపించి మండలంలో ఎలాంటి అసాంఘిక కార్యక్రమాలకు పాల్పడిన కఠినచర్యలు తప్పవని ఈసందర్భంగా హెచ్చరించారు. కార్యక్రమంలో ఏఎస్ఐ సదానందం, కానిస్టేబుళ్లు శ్యామ్, యాకూబ్, యాకేష్, అశోక్, భాస్కర్ పాల్గొన్నారు.

# జనగామ వార్త

జనగామ టౌన్, పాలకుర్తి, దేవరుప్పుల, తరిగొప్పుల, లింగాలఘణపురం

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

*చిల్పూర్, జూలై 28 (ప్రభాతవార్త) :*



చిల్పూరు మండలం శ్రీపతిపల్లి గ్రామంలోని జడ్పీహైస్కూల్‌లో 2010-11బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను ఘనంగా జరుపుకున్నారు. ఈసందర్భంగా పద్నాలుగు సంవత్సరాల తరువాత కలుసుకున్న మిత్రులు అందరూ ఒక్కచోట చేరి ఒకరినొకరు వారి తీపి జ్ఞాపకాలను గుర్తుచేసుకున్నారు. అనంతరం వారికి విద్యాబుద్ధులునేర్పించిన గురువులకు మర్యాదపూర్వకంగా సన్మానం చేసి వారి ఆశీస్సులు తీసుకున్నారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు అరుణాదేవి, లక్ష్మీనారాయణ, కళ్యాణి, ప్రతాప్‌రెడ్డి, కిషన్‌రెడ్డి, శ్యాంసుందర్‌రెడ్డి, కొమురయ్య, టీచర్లు, విద్యార్థులు పిట్టల రాకేష్, తుపాకుల ప్రశాంత్, నాగరాజ్, ప్రవీణ్; రాజశేఖర్, రాకేష్, మంగ, రమ్య, లావణ్య, అశ్విని, లత, కల్పన తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

## సైదులు కుటుంబాన్ని పరామర్శించిన మాజీమంత్రి ఎర్రబెల్లి

*పాలకుర్తి, జూలై 28 (ప్రభాతవార్త) :*



పాలకుర్తి మండలం మంచుప్పుల గ్రామానికిచెందిన సీనియర్ బీఆర్ఎస్ కార్యకర్త గుడుగుండ్ల ఉపేందర్ తమ్ముడు సైదులు ఇటీవల మరణించగా మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు వారి ఇంటికి వెళ్లి ఆయన చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో మండల బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పసునూరి నవీన్, మాజీ ఎంపీపీ నల్ల నాగిరెడ్డి, మండల పార్టీ నాయకులు, గ్రామశాఖ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## తీన్మార్ మల్లన్నను కలిసిన సందీప్‌కుమార్

*బచ్చన్నపేట, జూలై 28 (ప్రభాతవార్త) :*



ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను బచ్చన్నపేట యూత్ కాంగ్రెస్ నాయకులు మచ్చ సందీప్ కుమార్ ఆదివారం మర్యాద పూర్వకంగా కలిసారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ త్రిఫ్ట్ ఫండ్ పథకం, చేనేత భీమా పథకానికి సంబంధించిన వివరాలు, చేనేత కార్మికులు ఎదుర్కొంటున్న టువంటి సమస్యలను శాసనమండలి సమావేశాలలో ప్రస్తావించాలని, త్రిఫ్ట్‌ఫండ్ పథకం ద్వారా చేనేత కార్మికులను ఆదుకోవాలని తీన్మార్ మల్లన్నను కోరుతూ ఈ పథకాన్ని కొనసాగించాలని తెలిపారు. అదేవిధంగా నేతన్న భీమా పథకానికి సంబంధించిన వయోపరిమితిని 70సంవత్సరాల పైబడి ఎవరైతే మరణించిన వారికి భీమా వర్తింపచేయాలని కోరినట్లు తెలిపారు. కళ్యాణలక్ష్మి పథకంలో భాగంగా నేతన్నలు తయారు చేసినట్లు పట్టుచీరలను కూడా ఇచ్చి నేతన్నలను ప్రోత్సహించి మండలి సమావేశాలలో ప్రస్తావించాలని కోరినట్లు తెలియచేశారు.

# దళితులపై అసత్య ఆరోపణలు చేయడం సరికాదు

నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త

ముదిరాజ్ నాయకులు దళితులపై అసత్య ఆరోపణలు చేయడం ఏమాత్రం సరికాదని 121 భూపోరాట సమితి కన్వీనర్ మంద ప్రకాష్, కుల పెద్దలు గణిపాక సంజీవ, బాణాల శ్రీనివాస్, మాదాసి రవిలు అన్నారు. శనివారం దళిత నాయకులపై ఆరోపణలు చేస్తున్న దేగల శ్రీను, కృష్ణముదిరాజ్‌లు దళిత ప్రజానీకానికంతటికి క్షమపణలు చెప్పాలని డిమాండ్ చేవారు. మేము ఇప్పటి వరకు ఎంత మంది మీద ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ కేసు పెట్టి వేధింపులకు గురి చేసామో నిరూపించాలన్నారు. అలాగే 121 భూమి విషయమై మేము ఎన్నో సంవత్సరాలు పోరాటం చేసి కేసులపాలై, ఆర్థికంగా, సామాజికంతో ఎంతో నష్టపోయి ఆ భూమిని కాపాడి ప్రభుత్వానికి అప్పగించాము. కానీ ఇప్పుడు సర్వే నెంబర్లు మార్చి దానిపై నర్సంపేట పట్టణంలోని ప్రముఖులు కొందరికి చదివింపులు చేస్తూ మా దళిత నాయకుల మధ్య చిచ్చు పెడుతూ మమ్ములందరినీ అబాసుపాలు చేయడానికి ఒడిగట్టి పెండ్యాల యాదగిరికి, మండల శ్రీనులకు తప్పకుండా తగిన బుద్ది చెప్తు వరకు నిద్రపోము. ఎందుకంటే ఇది ఒక వ్యక్తికి సంబంధించిన విషయాలను ముదిరాజ్, బీసీ సంఘముతో సంబంధాన్ని ఆపాదిస్తూ...



మమ్ములను అనేక మార్లు పోలీస్ స్టేషన్ చుట్టూ తిప్పుతూ... అడ్వకేట్ల నుండి కోర్టు నుంచి మాకు నోటీసులు ఇప్పిస్తూ అనేక వేధింపులకు గురి చేస్తున్నా... ఇప్పటి వరకు చాలా ఓపికతో సమాదానాలు ఇస్తూ ఉన్నాము. అప్పుడు 121 విషయంలో మాపై కేసులయ్యాయన్నారు. ఇప్పుడు అదే తరహాలో యాదగిరి మాపై కేసు పెట్టారు. మమ్ముల్ని స్టేషన్ల చుట్టు తిప్పేస్తున్నారు. అసలు నీ 129 భూమి ఎక్కడ ఉన్నదో అధికారులతో స్పష్టంగా మాట్లాడి అక్కడికి వెళ్లండి. 129 అనే భూమి అది హరిజన కులస్తులకు మాత్రమే చెందినది. అది మీకు ఎట్టి పరిస్థితులలో మీకు ఇది చెల్లుబాటు కాదన్నారు. అయినా సరే మాకు ఆ విషయంలో సంబంధం లేదు. 121 భూమి విషయంలో మేము చాలా రకాలుగా ఇబ్బంది పడుతూ దాన్ని కాపాడి నీలాంటి వాళ్ల చేతుల్లో పెడదామని కొంత మంది అధికారులు మీ మాచేతిలో నీళ్ల తాగి మీకు దారదత్తం చేస్తామంటే ఊరుకునేది లేదన్నారు. ఇట్టి 121 విషయంలో ఎట్టి పరిస్థితుల్లో దళిత ప్రజలు ఊరుకునే ఆలోచనలో లేరు కాబట్టి మాపై చేస్తున్న ఆరోపణలన్నింటిని విరమించుకోకపోతే పరిస్థితి తీవ్రతరం చేయడానికి మేము వెనుకాడమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో గనిపాక సంజీవ, మంద ప్రకాష్, బాణాల శ్రీనివాస్, మాదాసి రవి, బాణాల రాంబాబు, వేల్పుగొండ రాజు, మాదాసి కృష్ణ, కృష్ణపసునూరి యశోద, మాదాసి భారతమ్మ, కంచర్ల మంగమ్మ, బొచ్చు వరమ్మ, గాదె ఇస్సాక్, గొల్కొండ సతీష్, పోగుల ప్రభుదాస్, మంద సుధాకర్, బాణాల భాస్కర్, బొచ్చు భాస్కర్, హనుమకొండ రాము, గణిపాక మహేందర్, గణిపాక ప్రశాంత్, తాండ్ర అశోక్, తడుగుల రాజశేఖర్, బొచ్చు రాము, బోడ సంజీవ, గొర్రె శాంతి,బాబు, మామునూరి శోభన్, తదితరులు పాల్గొన్నారు.

# నర్సంపేట వార్త

నర్సంపేట,నల్లబెల్లి,చెన్నారావుపేట, దుగ్గొండి, నెక్కొండ, ఖానాపురం

## దైవాత్మక చింతనతో ప్రశాంతత

నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త



ప్రతి ఒక్కరు సన్మార్గంలో నడుచుకోవాలంటే దైవాత్మక చింతనలో ప్రశాంతతో పాటు మంచి జీవన శైలి అలవరుతుందని ఆచార్యులు డాక్టర్ రాముబాపూజీయోగ సాధకులు మంత్రోపదేశం చేశారు. ఆదివారం శివాని క్యాంపస్(గీతాంజలి గ్లోబల్ స్కూల్)లో శ్రీ పరివార్ 21 రోజుల యోగ సాధన శిబిరంలో భాగంగా బ్రహ్మోపదేశ కార్యక్రమం జరిగింది. ఈ బ్రహ్మోపదేశ కార్యక్రమంలో సుమారుగా 45మంది యోగ సాధకులు పాల్గొన్నారు. నర్సంపేట, భూపాలపల్లి, హనుమకొండ, పాలకుర్తి నుంచి శ్రీపరివార్ యోగా ఆచార్యులు వంశీకృష్ణబాపూజీ, రాజుబాపూజీ, శంకర్ బాపూజీ, మాధవచారిబాపూజీ, ట్రైనీ బాపూజీ, నరేంద్రచారి వాలంటీర్స్ రోజా-నరేష్, భాస్కర్, నాగరాజులు పాల్గొన్నారు.

## ఛలో హైదరాబాద్‌ను విజయవంతం చేయాలి

నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త



జులై 31న సోమాజిగూడ సివిల్‌సప్లై భవనంలో తలపెట్టిన ఛలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని సివిల్‌సప్లై యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు గుంపెల్లి మునీశ్వర్ అన్నారు. నర్సంపేట పట్టణంలో ఆదివారం సివిల్ సప్లై హమాలీ యూనియన్ నర్సంపేట గోదాము యందు హమాలీ యూనియన్ అధ్యక్షులు కొత్తగట్టు నర్సింగం అధ్యక్షతన జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ సివిల్ సప్లై హమాలీ యూనియన్ నాయకులు, అధికారులు కూర్చొని హమాలీ రేట్లు ఒప్పందం రెండు సంవత్సరాలకు ఒక్కసారి ఒప్పందం ప్రకారం అగ్రిమెంట్ 31 డిసెంబర్ 2023లో ముగియడంతో రాష్ట్ర కమిటీ ద్వారా కమీషనర్‌ను కలిసి కొత్త రేట్లు పెంచాలని జనవరిలో నోటీసు ఇవ్వగా ఇప్పటి వరకు నాలుగు సార్లు కలిసినా కూడా స్పందన లేకపోవడంతో జూన్ 10 2024 రోజున కమీషనర్ ఆఫీస్ యందు ధర్నా చేసి నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. రెండు రోజులలో మీకు తెలియపరుస్తామని చెప్పగా ఇప్పటివరకు ఎటువంటి స్పందన లేదన్నారు. అగ్రిమెంట్ అయిపోయి 7 నెలలు కావస్తున్నా ఎటువంటి జీవోలు రాకపోవడంతో సివిల్ సప్లై భవనం యందు ధర్నా చేయాలని నిర్ణయించారు. ఈ కార్యక్రమంలో జి.కుమార్, ఎం.మహేందర్, రాజు,రవి, మహేందర్, కిషోర్, సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## విప్లవ కమ్యూనిస్టు యోధుడు మార్క్సిస్టు మేదావి నాగిరెడ్డి

నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త



తరిమెల నాగిరెడ్డి 48వ వర్ధంతి సందర్భంగా నర్సంపేటలోని తెలంగాణ అమరవీరుల చౌరస్తాలో సిపిఐ ఎంఎల్ నర్సంపేట జోనల్ కమ్యూనిటీ ఆధ్వర్యంలో జోహార్ అర్పించారు. అనంతరం జరిగిన సమావేశంలో ఏఐఎఫ్‌టియు న్యూ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు మల్లేషం మాట్లాడుతూ తరిమెల్ల నాగిరెడ్డి మరణించి నాలుగు దశాబ్దాలు దాటిన కూడా నేటికి జనం గుండెల్లో కమ్యూనిస్టుల మనస్సుల్లో చిరస్థాయిగా నిలిచే వున్నారన్నారు. కమ్యూనిస్టు విలువలతో కూడిన నాయకత్వపు రోల్ మోడల్‌గా తరిమెల నాగిరెడ్డిని సమాజం గుర్తు చేసుకుంటూనే ఉందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. సిపిఐఎంఎల్ తెలంగాణ రైతు కూలీ సంఘం వరంగల్ జిల్లా నాయకులు ఈర్లపైడి, ఈరెల్లి రామచందర్, మోడెం శ్రీలత, భూమా అశోక్, బర్ల గొరయ్య, గొర్రె మొగిళి, ఎలగంటి కుమారస్వామి, శివరాత్రి కుమారస్వామి, అజ్మీర శివరాం తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ

నెక్కొండ, జులై 28, ప్రభాతవార్త

మండలంలోని రెడ్లవాడ గ్రామంలో గడ్డం సుధాకర్ ఇటీవల మృతిచెందగా తన చిన్ననాటి మిత్రులు 1998-99లో పదవ తరగతి మిత్రులు 11వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించారు. మృతుని కుటుంబ సభ్యులను పరామర్శించి వారి ప్రగాడ సానుభూతి తెలిపారు. స్నేహితులు బర్ల వీరభద్రం, వనం రాజు, పానుగోటి కుమారస్వామి, జలగం శ్రీకాంత్, ఈదుల చంద్రశేఖర్, దుగ్గిరాల వెంకటేష్, మామిండ్ల శ్యాంసుందర్, నవీన్, పరమేష్ తదితరులు పాల్గొన్నారు.



## మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు వడ్లూరి సత్యంకు నాయకుల నివాళ్లు

నల్లబెల్లి, జులై 28, ప్రభాతవార్త



మలిదశ తెలంగాణ ఉద్యమకారుడు వడ్లూరి సత్యం మృతిచెందగా తెలంగాణ జనసమితి రాష్ట్ర ఉపాధ్యక్షులు, సీనియర్ న్యాయవాది, తెలంగాణ ఉద్యమకారుడు అంబటి శ్రీనివాస్ మృతదేహాన్ని సందర్శించి పూలమాల వేసి నివాళ్లర్పించి తన ప్రగాఢ సంతాపాన్ని వ్యక్తం చేశారు. శనివారం వరంగల్‌లో రైలు పట్టాలపై తలపెట్టి ఆత్మహత్య చేసుకోవడం జరిగింది. తెలంగాణ ఉద్యమసమయంలో హైదరాబాద్ ట్యాంక్‌బండ్ జేఏసీ ఆధ్వర్యంలో నిర్వహించిన సాగరహారంలో పాల్గొని పోలీస్ లాఠీ దెబ్బలు తినడం మూలంగా నరాలు దెబ్బతినడంతో వైద్యం చేయించుకునే ఆర్థిక పరిస్థితులు సహకరించక భార్యపై ఆధారపడి ఎన్ని రోజులు ఇలా జీవించాలని మనోవేదనకు గురై ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు. పాలకులు సత్యంకు సరైన సమయంలో వైద్యం చేయించి, వారి కుటుంబానికి ఆర్థికంగా సహకరిస్తే ఇలా జరిగి ఉండేది కాదు అని అన్నారు. రేవంత్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ మేరకు 250 గజాల చదరపు ఇంటి స్థలాన్ని రూ.25000 రూపాయలు ప్రతి నెల పెన్షన్ సత్యం కుటుంబానికి ఇవ్వాలని వారు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. అదేవిధంగా సీఎం రిలీఫ్‌ఫండ్ కింద రూ. 20లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ ఉద్యమకారులు ఎలాంటి ఆత్మహత్యలకు పాల్పడకుండా తన హక్కుల కోసం పోరాటం చేసి సాధించుకోవాలని కోరారు. తెలంగాణ ఉద్యమకారులు షేక్ జావీద్, సోల్తి సాయికుమార్, గాదె శైలజ, మాధవి, బొట్ల పవన్, వేముల రాజు, మామిండ్ల చిన్న ఐలయ్య, కొయ్యడ కుమారస్వామి, ఎన్నమల్ల నర్సయ్య, మామిండ్ల పెద్ద ఐలయ్య, తంగేళ్ల ప్రభాకర్, తంగేళ్ల వేణు పాల్గొన్నారు.

## వంట మనిషి పోస్టుకు దరఖాస్తు ఆహ్వానం

ఖానాపురం, జులై 28, ప్రభాతవార్త

మండలంలోని బుదరావుపేట, చెన్నారావుపేటలోని అమీనాబాద్, నెక్కొండ మండలానికి సంబంధించిన మోడల్ పాఠశాలలో వంట మనిషి, సహాయ వంటమనిషి పోస్టులకి దరఖాస్తు చేసుకోవాల్సింగా మండల విద్యాధికారి రత్నమాల తెలిపారు. వాచ్‌ఉమన్‌కి పదవ తరగతి అర్హతతో పాటు సెక్యూరిటీగా పనిచేసిన అనుభవం ఉండాలని, హెడ్ కుక్ పోస్టులకి పదవ తరగతి అర్హతతో పాటు ఏదైనా ఏజెన్సీలో లేదా సంస్థలో వంట చేసిన అనుభవం ఉండాలి. ఇక సహాయక వంట మనిషి పోస్టుకి 7వ తరగతి అర్హత ఉండాలని, పైన తెలిపిన విద్యార్హతలు కలిగిన దరఖాస్తులను ఆయా మండల విద్యావనరుల కేంద్రంలో 30 తేదీలోగా సమర్పించాలని బుదరావుపేటలో 2 సహాయక వంట పోస్టులు, అమీనా బాద్‌లో 1 వాచ్ ఉమెన్, 1 హెడ్‌కుక్ పోస్టు ఉండగా, నెక్కొండలో 1 హెడ్‌కుక్ 1, సహాయక వంట మనిషి పోస్టులు ఖాళీగా ఉన్నాయని, మండల త్రిసభ్య కమిటీ ద్వారా ఇంటర్వ్యూ డెమో నిర్వహించి ఎంపిక చేస్తారన్నారు.

## చిన్నారికి కాంగ్రెస్ నాయకుల ఆశీర్వాదం

చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త



మండల కేంద్రం చెన్నారావుపేటలో చిన్నారిని కాంగ్రెస్ నాయకులు ఆశీర్వదించారు. మండల కేంద్రానికి చెందిన సీనియర్ కాంగ్రెస్ నాయకులు జోరు వీరయ్య మనువడు విరాట్‌మహదేవ్ పుట్టిన రోజు వేడుకలు ఆదివారం జరిగాయి. ఇందులో పాల్గొన్న కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు భుక్య గోపాల్‌నాయక్ చిన్నారి విరాట్ మహదేవ్‌ని ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలిపారు. కుండె కుమారస్వామి, మెంతుల రమేష్, చెన్నారావుపేట గ్రామ కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లక్క విజేందర్, నాని, భుక్య శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

గార్ల, జూలై28 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మత్స్యశాఖ సొసైటికి అందిస్తున్న ప్రోత్సహకాన్ని సంక్షేమఫలాలను సద్వినియోగం చేసుకుంటు ఆర్థికంగా ఎదగాలని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. పుల్లూరు పంచాయితీలో గిరిజన మత్స్యకారుల సొసైటి నూతన కమిటి సభ్యులకు రాష్ట్ర మత్స్య సహకార సొసైటి జారిచేసిన గుర్తింపు కార్డుల పంపిణి కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మండల సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మత్స్యసొసైటి సంఘంతో కలిసి మత్స్య సొసైటి నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు అందజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను సద్వినియోగం చేసుకొని సొసైటిని బలోపేతం చేసుకుంటు మత్స్యకారులు అభ్యున్నతిని సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయమార్కెట్ కమిటి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, కీసర మోహన్‌రెడ్డి, భాను, మాళోత్‌సురేష్, కాంట్రాక్టర్ బాణోత్‌రవి, మత్స్యశాఖ అధ్యక్షులు కిషన్, లింగాల నాగేష్, నెల్లూరు శ్రీను, జాటోత్ రమేష్, యాకూబ్‌పాష, కోలకుమార్‌గౌడ్, చాంద్‌మల్, జగదీష్‌రెడ్డి, తదితరులున్నారు.

# గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

గార్ల, జూలై28 (ప్రభాతవార్త):



క్షణికావేశానికి గురై గడ్డిమందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాధసంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి చిన్నబంజరా తండా గ్రామానికి చెందిన బాణోత్ శ్రీనివాస్(23) శేరిపురం పంచాయితీ చెవిటితండాకు చెందిన ధరావత్ సుమతితో వివాహం కాగా వీరికి పాప సంతానం కలిగింది. బతుకు తెరువు కోసం చెవిటి తండాలోనే ఉంటు సూతారి, కూలీపనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 25న మోటారు సైకిల్ ఫైనాన్స్ సొమ్ము చెల్లించే విషయంలో భార్యభర్త,ల మధ్య చిన్నపాటి గొడవ జరగడంతో క్షణికావేశానికి గురై కూలీపనికి వెళ్తున్నానని ఇంట్లో భార్యకు చెప్పి గార్ల సమీపం లోని అప్పసముద్రం చెరువు కట్టపై గడ్డిమందు తాగి పడిపోవడంతో అటుగా వెళ్తున్న బాటసారులు చూసి మృతుడు శ్రీనివాస్ తమ్ముడికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా బంధువులతో కలిసి వచ్చి గార్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ఇప్పించి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు శనివారం రాత్రి మృతిచెందినట్లు మృతుడి సోదరుడు బాణోత్ హనుమంతు ఫిర్యాదులో పేర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి 3సంవత్సరాల కూతురు సంతానంగా ఉంది.

# మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ

గార్ల, జూలై28 (ప్రభాతవార్త):



మండల పరిధి పుల్లూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన గుండ్లపల్లి ఎల్లయ్య కుటుంబానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య 1క్వింటా బియ్యం అందజేశారు. మృతుడి దశదిన కర్మలలో భాగంగా ఆదివారం మృతుడి కుటుంబాన్ని మండల వ్యవసాయ సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి ధైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. నాయకులు కీసర మోహన్‌రెడ్డి, భాను, మాళోత్ సురేష్, కాంట్రాక్టర్ బాణోత్ రవి, లింగాల నాగేష్, నెల్లూరు శ్రీను, జాటోత్ రమేష్, షేక్ యాకూబ్‌పాష, చాంద్‌మల్, కోలకుమార్ గౌడ్, జగదీష్‌రెడ్డి, తదితరులున్నారు.

# వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మురళినాయక్

కురవి, జూలై28, (ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ సాదరగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఎమ్మెల్యే వెంట సతీమణి ఉమ, కుమారుడు ఉన్నారు.

# రేపటితో ముగియనున్న రైతుభీమా సవరణల గడువు

బయ్యారం, జూలై28, (ప్రభాతవార్త




మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు రైతుభీమా కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఏవో రాంజి తెలిపారు. 18నుండి 59సంవత్సరాల లోపు వయసు కలిగిన రైతులు అర్హులన్నారు. నేటి వరకు మండలంలో 154మంది రైతులు కొత్తగా రైతుభీమా చేసుకున్నారన్నారు. నూతనంగా చేసుకునే వారు రైతుభీమా ఎన్‌రోల్‌మెంట్ ఫారం, భూమిపట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జిరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేదీ లోపు మీమీ క్లస్టర్లలో వ్యవసాయ శాఖలో అందజేయాలని తెలిపారు. అలాగే గతంలో రైతుభీమా కొరకు ధరఖాస్తు చేసుకున్న రైతులు ఏమైనా ఇతరత్రా కారణాల వల్ల మార్పులు చేర్పుల కోసం ఈ నెల 30న చివరి తేది అని రైతులు గమనించి మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు.

# ఇండియన్ ఆయిల్ బంక్‌లో చోరీ

దేవరుప్పుల, జూలై 28 (ప్రభాతవార్త :

అర్ధరాత్రి బంక్‌లో డీజిల్‌కోసం ఆటోలో వచ్చిన వ్యక్తి చోరికి పాల్పడిన సంఘటన దేవరుప్పుల మండలకేంద్రంలోని సూర్యాపేట నుంచి జనగామకు వెళ్లే రహదారిలో ఉన్న ఇండియన్ ఆయిల్‌బంక్‌లో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితులు చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలకేంద్రంలోని ఇండియన్ ఆయిల్‌బంక్‌కు అర్ధరాత్రి డీజిల్‌కోసం ఆటోలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి డీజిల్‌కోసం అటూ ఇటూచూసి తిన్నగా బంక్ కార్యాలయంలోకి వెళ్లినట్లు తెలిపారు. బంక్‌లో పనిచేసే నరేష్, నర్సింహ ఇద్దరు అక్కడ నిద్రిస్తుండగా వారిని గుర్తుతెలియని వ్యక్తి డీజిల్‌పోయాలని లేపగా వారు ఎంతకీ లేవకపోవడంతో ఇదే అదనుగా పక్కనే ఉన్న టేబుల్‌డ్రాలో డబ్బులు కనిపించే సరికి సదరు వ్యక్తి డబ్బులకట్ట పట్టుకుని అక్కడినుంచి ఉడాయించినట్లు తెలిపారు. కాగా, ఉదయం నరేష్, నర్సింహులు లేచి టేబుల్ డ్రాలో డబ్బులు కనిపించక పోవడంతో ఒక్కసారిగా ఖంగుతిని బంకు యజమాని రవీందర్‌కు ఫోన్‌లో విషయం తెలియచేయడంతో వెంటనే సీసీ ఫుటేజ్‌లో గుర్తుతెలియని వ్యక్తి చోరికి పాల్పడినట్లు తెలిసింది. రవీందర్ సూచనమేరకు నరేష్, నర్సింహులు ఇద్దరు కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.





# బిగ్ టివి న్యూస్ ఆధ్వర్యంలో కంబాలపల్లిలో హెల్త్‌క్యాంపు

బయ్యారం, జూలై28, (ప్రభాతవార్త



వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాదుల పట్ల మండల ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గార్ల, బయ్యారం బిగ్‌టివి న్యూస్ ప్రతినిధి పిల్లల నర్సింహరావు ఆధ్వర్యంలో మెగ్ హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ శిభిరానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు, ఈగల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు, బోదకాలు, వాంతులు విరోచనాలపై వైద్యసిబ్బంది ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు తమతమ ఇండ్ల పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా నీటి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. సీజన్‌లో వచ్చే వ్యాదుల పట్ల ప్రజలు వైద్యులను సంప్రదించి వైద్యం తీసుకోవాలని సూచించారు. వైద్యులు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటి నాలుగో వార్డు కౌన్సిలర్ మృతి

మరిపెడ, జూలై28, (ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి నాలుగో వార్డు కౌన్సిలర్ మాచర్ల ప్రవంతి (30) ఆదివారం ఉదయం మృతిచెందారు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ప్రవంతి ఆదివారం ఉదయం కడుపునొప్పి లేస్తుందని చెప్పడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్ తీసుకెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో హైద్రాబాద్ తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కౌన్సిలర్ మృతితో మున్సిపల్ సిబ్బంది శోకసంద్రంలో మునిగిపో యారు. ప్రజాప్రతినిధిగా మంచి పేరు సంపాదించుకోవడంతో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి రవినాయక్, పలువురు నివాళులు అర్పించారు. అనంతరం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, 14మంది వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



# వ్యవసాయ మార్కెట్ దడ్వాయి కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై28, (ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ దడ్వాయి కమిటీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరసాని సురేందర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా చింతల ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా బీసు అశోక్, ఉపాధ్యక్షులుగా మంగిలాల్, సహాయ కార్యదర్శిగా డిల్లీ రమేష్, కార్యవర్గ సభ్యులుగా రాజు, కరుణాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## మత్స్యకారులు ఆర్థికంగా అభివృద్ధి సాధించాలి

గార్ల, జూలై28 (ప్రభాతవార్త):



తెలంగాణ రాష్ట్రప్రభుత్వం మత్స్యశాఖ సొసైటికి అందిస్తున్న ప్రోత్సహకాన్ని సంక్షేమఫలాలను సద్వినియోగం చేసుకుంటు ఆర్థికంగా ఎదగాలని ఇల్లందు నియోజకవర్గ శాసన సభ్యులు కోరం కనకయ్య అన్నారు. పుల్లూరు పంచాయితీలో గిరిజన మత్స్యకారుల సొసైటి నూతన కమిటి సభ్యులకు రాష్ట్ర మత్స్య సహకార సొసైటి జారిచేసిన గుర్తింపు కార్డుల పంపిణీ కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని మండల సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, మత్స్యసొసైటి సంఘంతో కలిసి మత్స్య సొసైటి నూతన సభ్యులకు గుర్తింపు కార్డులు అందిజేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతు అన్ని వర్గాల ప్రజల ఆర్థికాభివృద్ధియే లక్ష్యంగా రాష్ట్రప్రభుత్వం పనిచేస్తుందని, ప్రభుత్వం అందిస్తున్న అభివృద్ధి ఫలాలను సద్వినియోగం చేసుకొని సొసైటిని బలోపేతం చేసుకుంటు మత్స్యకారులు అభ్యున్నతిని సాధించాలని కోరారు. ఈకార్యక్రమంలో ఇల్లందు వ్యవసాయమార్కెట్ కమిటి మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, కీసర మోహన్‌రెడ్డి, భాను, మాళోత్‌సురేష్, కాంట్రాక్టర్ బాణోత్‌రవి, మత్స్యశాఖ అధ్యక్షులు కిషన్, లింగాల నాగేష్, నెల్లూరు శ్రీను, జాటోత్ రమేష్, యాకూబ్‌పాష, కోలకుమార్‌గౌడ్, చాంద్‌మల్, జగదీష్‌రెడ్డి, తదితరులున్నారు.

## గడ్డి మందు తాగిన వ్యక్తి చికిత్స పొందుతు మృతి

గార్ల, జూలై28 (ప్రభాతవార్త):



క్షణికావేశానికి గురై గడ్డిమందు తాగిన వ్యక్తి ఆసుపత్రిలో చికిత్స పొందుతు మృతి చెందిన విషాధసంఘటన మండలంలో జరిగింది. ఎస్సై ఎన్. జీనత్‌కుమార్ తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధి చిన్నబంజరా తండా గ్రామానికి చెందిన బాణోత్ శ్రీనివాస్(23) శేరిపురం పంచాయితీ చెవిటితండాకు చెందిన ధరావత్ సుమతితో వివాహం కాగా వీరికి పాప సంతానం కలిగింది. బతుకు తెరువు కోసం చెవిటి తండాలోనే ఉంటు సూతారి, కూలీపనులు చేసుకుంటు కుటుంబాన్ని పోషించుకుంటున్నాడు. ఈక్రమంలో ఈనెల 25న మోటారు సైకిల్ ఫైనాన్స్ సొమ్ము చెల్లించే విషయంలో బార్యభర్త,ల మద్య చిన్నపాటి గొడవ జరగడంతో క్షణికావేశానికి గురై కూలీపనికి వెళ్తున్నానని ఇంట్లో భార్యకు చెప్పి గార్ల సమీపం లోని అప్పసముద్రం చెరువు కట్టపై గడ్డిమందు తాగి పడిపోవడంతో అటుగా వెళ్తున్న బాటసారులు చూసి మృతుడు శ్రీనివాస్ తమ్ముడికి సమాచారం ఇవ్వడంతో హుటాహుటీనా బంధువులతో కలిసి వచ్చి గార్లలోని ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స ఇప్పించి మెరుగైన వైద్యం కోసం మహబూబాబాద్ ఆసుపత్రికి తరలించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతు శనివారం రాత్రి మృతిచెందినట్లు మృతుడి సొదరుడు బాణోత్ హనుమంతు ఫిర్యాదులో పేర్కొంటు పోలీస్‌స్టేషన్‌లో అందించిన మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు. మృతుడికి 3సంవత్సరాల కూతురు సంతానంగా ఉంది.

## మృతుడి కుటుంబానికి క్వింటా బియ్యం వితరణ

గార్ల, జూలై28 (ప్రభాతవార్త):



మండల పరిధి పుల్లూరు గ్రామంలో ఇటీవల మృతిచెందిన గుండ్లపల్లి ఎల్లయ్య కుటుంబానికి ఇల్లందు నియోజకవర్గ శాసనసభ్యులు కోరం కనకయ్య 1క్వింటా బియ్యం అందజేశారు. మృతుడి దశదిన కర్మలలో బాగంగా ఆదివారం మృతుడి కుటుంబాన్ని మండల వ్యవసాయ సొసైటి చైర్మన్ వల్లమూడి దుర్గాప్రసాద్, కాంగ్రెస్‌పార్టి మండల అధ్యక్షులు ధనియాకుల రామారావు, ఇల్లందు వ్యవసాయ మార్కెట్ మాజి చైర్మన్ భూక్య నాగేశ్వరావు, నాయకులతో కలిసి పరామర్శించారు. ఈసందర్భంగా మృతుడి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్ళు అర్పించారు. కుటుంబానికి క్వింటా బియ్యం అందజేసి తమ ప్రగాఢ సానుభూతి సంతాపాన్ని తెలియజేసి దైర్యంగా ఉండాలని మనోధైర్యం అందించారు. నాయకులు కీసర మోహన్‌రెడ్డి, భాను, మాళోత్ సురేష్, కాంట్రాక్టర్ బాణోత్ రవి, లింగాల నాగేష్, నెల్లూరు శ్రీను, జాటోత్ రమేష్, షేక్ యాకూబ్‌పాష, చాంద్‌మల్, కోలకుమార్ గౌడ్, జగదీష్‌రెడ్డి, తదితరులున్నారు.

## వీరభద్రస్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే మురళినాయక్

కురవి, జూలై28, (ప్రభాతవార్త



భద్రకాళి సమేత వీరభద్రస్వామి వారిని మహబూబాబాద్ ఎమ్మెల్యే భూక్య మురళినాయక్ కుటుంబ సమేతంగా ఆదివారం దర్శించుకున్నారు. ఆలయ వంశపారం పర్య అర్చకులు పెనుగొండ అనిల్‌కుమార్ సాదరగా ఆహ్వానించి ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించి తీర్థప్రసాదాలు అందజేశారు. అనంతరం ఆలయ సాంప్రదాయం ప్రకారం ఎమ్మెల్యే దంపతులను సత్కరించారు. ఎమ్మెల్యే వెంట సతీమణి ఉమ, కుమారుడు ఉన్నారు.

## రేపటితో ముగియనున్న రైతుభీమా సవరణల గడువు

బయ్యారం, జూలై28, (ప్రభాతవార్త




మండలంలో కొత్తగా పట్టాదారు పాస్‌పుస్తకాలు వచ్చిన రైతులు రైతుభీమా కోసం ధరఖాస్తు చేసుకోవాలని ఏవో రాంజి తెలిపారు. 18నుండి 59సంవత్సరాల లోపు వయసు కలిగిన రైతులు అర్హులన్నారు. నేటి వరకు మండలంలో 154మంది రైతులు కొత్తగా రైతుభీమా చేసుకున్నారన్నారు. నూతనంగా చేసుకునే వారు రైతుభీమా ఎన్‌రోల్‌మెంట్ ఫారం, భూమిపట్టాదారు పాస్‌పుస్తకం, బ్యాంకు ఖాతా పుస్తకం, ఆధార్‌కార్డు, నామిని ఆధార్‌కార్డు జీరాక్స్ ప్రతులను ఆగస్టు 5వ తేదీ లోపు మీమీ క్లస్టర్లలో వ్యవసాయ శాఖలో అందజేయాలని తెలిపారు. అలాగే గతంలో రైతుభీమా కొరకు ధరఖాస్తు చేసుకున్న రైతులు ఏమైనా ఇతరత్రా కారణాల వల్ల మార్పులు చేర్పుల కోసం ఈ నెల 30న చివరి తేది అని రైతులు గమనించి మార్పులు చేర్పులు చేసుకోవాలన్నారు.

## ఇండియన్ ఆయిల్ బంక్‌లో చోరీ

దేవరుప్పుల, జూలై 28 (ప్రభాతవార్త :

అర్ధరాత్రి బంక్‌లో డీజిల్‌కోసం ఆటోలో వచ్చిన వ్యక్తి చోరికి పాల్పడిన సంఘటన దేవరుప్పుల మండలకేంద్రంలోని సూర్యాపేట నుంచి జనగామకు వెళ్లే రహదారిలో ఉన్న ఇండియన్ ఆయిల్‌బంక్‌లో చోటుచేసుకుంది. సంఘటనకు సంబంధించి బాధితులు చేసిన ఫిర్యాదుమేరకు పోలీసులు తెలిపిన వివరాలు ఇలా ఉన్నాయి... మండలకేంద్రంలోని ఇండియన్ ఆయిల్‌బంక్‌కు అర్ధరాత్రి డీజిల్‌కోసం ఆటోలో వచ్చిన గుర్తుతెలియని వ్యక్తి డీజిల్‌కోసం అటూ ఇటూచూసి తిన్నగా బంక్ కార్యాలయంలోకి వెళ్లినట్లు తెలిపారు. బంక్‌లో పనిచేసే నరేష్, నర్సింహా ఇద్దరు అక్కడ నిద్రిస్తుండగా వారిని గుర్తుతెలియని వ్యక్తి డీజిల్‌పోయాలని లేపగా వారు ఎంతకీ లేవకపోవడంతో ఇదే అదనుగా పక్కనే ఉన్న టేబుల్‌డ్రాలో డబ్బులు కనిపించే సరికి సదరు వ్యక్తి డబ్బులకట్ట పట్టుకుని అక్కడినుంచి ఉడాయించినట్లు తెలిపారు. కాగా, ఉదయం నరేష్, నర్సింహులు లేచి టేబుల్ డ్రాలో డబ్బులు కనిపించక పోవడంతో ఒక్కసారిగా ఖంగుతిని బంకు యజమాని రవీందర్‌కు ఫోన్‌లో విషయం తెలియచేయడంతో వెంటనే సీసీ ఫుటేజ్‌లో గుర్తుతెలియని వ్యక్తి చోరికి పాల్పడినట్లు తెలిసింది. రవీందర్ సూచనమేరకు నరేష్, నర్సింహులు ఇద్దరు కలిసి స్థానిక పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసునమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.



# మహబూబాబాద్ వార్త

మహబూబాబాద్, మరిపెడ, కురవి, గార్ల

## బిగ్ టివి న్యూస్ ఆధ్వర్యంలో కంబాలపల్లిలో హెల్త్‌క్యాంపు

బయ్యారం, జూలై28, (ప్రభాతవార్త



వర్షాకాల నేపథ్యంలో సీజనల్ వ్యాదుల పట్ల మండల ప్రజలు పరిసరాల పరిశుభ్రత పాటిస్తూ ఆరోగ్యంగా ఉండాలని ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. ఆదివారం మండలంలోని కంబాలపల్లి గ్రామంలో గార్ల, బయ్యారం బిగ్‌టివి న్యూస్ ప్రతినిధి పిల్లల నర్సింహారావు ఆధ్వర్యంలో మెగ్ హెల్త్‌క్యాంపు నిర్వహించారు. ఈ శిభిరానికి హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడుతూ వర్షాకాలంలో దోమలు, ఈగల వలన వచ్చే మలేరియా, డెంగ్యూ, చికెన్‌గునియా, మెదడువాపు, బోదకాలు, వాంతులు విరోచనాలపై వైద్యసిబ్బంది ప్రజలకు పూర్తి అవగాహన కల్పించాలన్నారు. ప్రజలందరు వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాల్లో నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలన్నారు. ప్రజలు తమతమ ఇండ్ల పరిసరాల్లో చెత్తాచెదారం లేకుండా నీటి గుంటలు లేకుండా చూసుకోవాలన్నారు. సీజన్‌లో వచ్చే వ్యాదుల పట్ల ప్రజలు వైద్యులను సంప్రదించి వైద్యం తీసుకోవాలని సూచించారు. వైద్యులు, ఏఎన్ఎంలు, హెల్త్ సూపర్‌వైజర్లు, ఆశా వర్కర్లు, మండల నాయకులు పాల్గొన్నారు.

## మున్సిపాలిటి నాలుగో వార్డు కౌన్సిలర్ మృతి

మరిపెడ, జూలై28, (ప్రభాతవార్త



మరిపెడ మున్సిపాలిటి నాలుగో వార్డు కౌన్సిలర్ మాచర్ల ప్రవంతి (30) ఆదివారం ఉదయం మృతిచెందారు. స్థానికులు, కుటుంబ సభ్యుల కథనం ప్రకారం ప్రవంతి ఆదివారం ఉదయం కడుపునొప్పి లేస్తుందని చెప్పడంతో ఖమ్మం ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్న క్రమంలో పరిస్థితి విషమించడంతో హైద్రాబాద్ తీసుకెళ్లాలని డాక్టర్లు చెప్పడంతో హైద్రాబాద్ తీసుకెళ్తున్న క్రమంలో మార్గమధ్యలో మృతిచెందినట్లు తెలిపారు. మృతురాలికి భర్త, ఒక కుమార్తె, కుమారుడు ఉన్నారు. కౌన్సిలర్ మృతితో మున్సిపల్ సిబ్బంది శోకసంద్రంలో మునిగిపో యారు. ప్రజాప్రతినిధిగా మంచి పేరు సంపాదించుకోవడంతో కాంగ్రెస్, టిఆర్ఎస్ పార్టీకి చెందిన పలువురు నాయకులు మృతదేహంపై పూలమాలలు వేసి సంతాపం తెలిపారు. సంతాపం తెలిపిన వారిలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఒంటికొమ్ము యుగందర్‌రెడ్డి, బిఆర్ఎస్ జిల్లా నాయకులు కుడితి మహేందర్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ గుగులోతు సింధూరకుమారి రవినాయక్, పలువురు నివాళులు అర్పించారు. అనంతరం డోర్నకల్ మాజీ ఎమ్మెల్యే రెడ్యానాయక్, మాజీ జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నవీన్‌రావు, 14మంది వార్డు కౌన్సిలర్లు, కోఆప్షన్ సభ్యులు మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు.



## వ్యవసాయ మార్కెట్ దడ్వాయి కమిటీ ఎన్నిక

మహబూబాబాద్ నెహ్రూసెంటర్, జూలై28, (ప్రభాతవార్త

వ్యవసాయ మార్కెట్ దడ్వాయి కమిటీని సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సరసాని సురేందర్‌రెడ్డి అధ్యక్షతన ఆదివారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. సంఘం అధ్యక్షునిగా చింతల ఉప్పలయ్య, ప్రధాన కార్యదర్శిగా బీసు అశోక్, ఉపాధ్యక్షులుగా మంగిలాల్, సహాయ కార్యదర్శిగా డిల్లీ రమేష్, కార్యవర్గ సభ్యులుగా రాజు, కరుణాకర్‌రెడ్డిలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

## వినియోగదారులను మోసగిస్తే చర్యలు

తొర్రూరు,జులై 28,ప్రభాతవార్త



వినియోగదారులను మోసగిస్తే చర్యలు తప్పవని వినియోగదారుల సమాచార కేంద్రం జిల్లా కన్వీనర్ డాక్టర్ వింజమూరి సుధాకర్ అన్నారు.వరంగల్ కు చెందిన రాజేశ్వరరావు రామ్ కి కంపునీ గృహ నిర్మాణ విల్లాలో రూ.56 లక్షల ఒప్పందంతో ఇల్లును కొనుగోలు చేశాడు.మొదటి రెండు విడతల్లో రూ.12 లక్షలు చొప్పున రూ.24 లక్షలు సంస్థకు చెల్లించాడు.తదనంతరం ఆ సంస్థ ఇంటి నిర్మాణాన్ని పూర్తి చేసి కొనుగోలుదారుడు రాజేశ్వరరావుకు అప్పగించింది.రిజిస్ట్రేషన్ కోసం సంస్థ ప్రతినిధులను సంప్రదించగా ముందు అనుకున్న ఒప్పందానికి విరుద్ధంగా అదనంగా డబ్బులు చెల్లించాలలని ఇబ్బందులకు గురి చేశాడు.ఇదేమని ప్రశ్నించిన బాధితున్ని ఇబ్బందులకు గురిచేశారు.అదనపు డబ్బులు చెల్లిస్తే తప్ప రిజిస్ట్రేషన్ చేయబోమని తిర కాసు పెట్టారు.వినుగు చెందిన బాధితుడు వినయోగదారుల సమాచార కేంద్రం బాధ్యున్ని సంప్రదించాడు సంస్థ తీరుపై ఫిర్యాదు చేశాడు.బాధితుని ఫిర్యాదును పరిశీలించిన వినయోగదారుల సమాచార కేంద్ర బాధ్యుడు సంస్థ ప్రతినిధులకు రెండు మార్లు నోటీసులు పంపాడు.రేరా చట్టం కింద కేసు నమోదు చేస్తామని సంస్థ ప్రతినిధులకు తెలిపారు.వినియోగదారులను మోసగిస్తే వినియోగదారుల సమాచార కేంద్రంను సంప్రదించవచ్చని,వారి సమస్యలను పరిష్కరించేందుకు చిత్తశుద్ధితో కృషి చేస్తామని తెలిపారు.

## ప్రతి ఉద్యోగికి విరమణ సహజం

తొర్రూరు,జులై 28,ప్రబాతవార్త,



ఉద్యోగ విధులు నిర్వర్తించిన ప్రతి ఉద్యోగికి విరమణ తప్పదని టిపిటిఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పి.నాగిరెడ్డి అన్నారు.ఆదివారం స్థానిక లయన్స్ భవన్‌లో ప్రభుత్వ ఉపాధ్యాయురాలు రాజసుకన్య ఉద్యోగ విరమణ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ ఉపాధ్యాయులంతా అంకిత భావం తో పని చేసి ప్రభుత్వ పాఠశాలలను కాపాడు కోవాలన్నారు.సమస్యల పరిష్కారానికి ఐక్య ఉద్యమాలే శరణ్యం అన్నారు.ఈ కార్యక్రమంలో మండల్ నోడల్ ఆఫీసర్ ఎమ్ బచ్చ్య,టిపిటిఎఫ్ మహాబాద్ జిల్లా అధ్యక్షా ప్రధాన కార్యదర్శులు శ్రీశైలం,విష్ణు వర్ధన్‌రెడ్డి,పూర్వ ప్రధాన క్యాదర్శి సూరం ఉపేందర్ రెడ్డి,జిల్లా కౌన్సిలర్లు వినోద్ రెడ్డి,సోమ గోవర్ధన్,జిల్లా బాధ్యులు కొలుపుల శ్రీనివాస్,ఉప్పలయ్య,రమేష్,ఐలయ్య మండల బాధ్యులు ఎర్పుల సైదులు,వివిధ ఉపాధ్యాయ సంఘాల నుండి బాధ్యులు వెంకటేశ్వర్లు,సతీష్ రెడ్డి, విప్లవ రెడ్డి,సుధాకర చారి, చెంద్దమౌలి, నాగమల్లయ్య, రమేష్, తిరుమలేష్,కిషన్ నాయక్,సురేందర్,విశ్రాంత ఉపాధ్యాయుల నుండి సోమిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## స్నేహితుని కుటుంబానికి రూ.25వేలు ఆర్థికసహాయం

నర్సింహులపేట,జూలై 29, ప్రభాతవార్త

మండలంలోని లోక్యతండ శివారు పాండ్య తండాకు చెందిన గుగులోతు సుదర్శన్ ఆకాల మృతి చెందటంతో విషయం తెలుసుకున్న 10వ తరగతి చిన్ననాటి స్నేహితులు బాదిత కుటుంబాన్ని పరమార్శించి రూ.25వేల ఆర్థికసహాయం అందచేశారు. దోమల యాదగిరి, గుగులోతు తిరుపతి,లక్ష్మినర్సు,సురేష్,రావుల యాకయ్య, కరుణాకర్‌రెడ్డి, కొంపెల్లి సతీష్,ఆకుతోట సతీష్,కొండబత్తిని కిరణ్,నిమ్మల సురేష్, పొన్నం శ్రీకాంత్, బారీ రమేష్,శంకర్,జంపయ్య,యాకయ్య పాల్గొన్నారు.



## డబ్బులు ఇవ్వక మోసం చేశారు

### -బిఆర్ఎస్ నాయకులపై కృష్ణారెడ్డి మండిపాటు

చెన్నారావుపేట, జులై 28, ప్రభాతవార్త



చేసిన కాంట్రాక్టు పనులకు నిధులు మంజూరైన తనకు రావాల్సిన డబ్బులు ఇవ్వక సొంత పార్టీ నాయకులు మోసం చేశారని తాజా మాజీ వైసీపీ కంది కృష్ణారెడ్డి అన్నారు. బిఆర్ఎస్‌కు గుడ్‌బై చెప్పిన అనంతరం కృష్ణారెడ్డి శనివారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో ఆ పార్టీ నాయకులపై మండిపడ్డారు. తాను 2018లో ఎల్లయ్యగూడెం తండాల్లో మిషన్ భగీరథ వాటర్ ట్యాంక్ నిర్మాణం ఓంశ్రీసాయిరాం కన్స్ట్రక్షన్ పేరా చేయడం జరిగిందన్నారు. వాటికి నిధులు మంజూరై విడుదల అయ్యాయన్నారు. 2023 డిసెంబర్లో వచ్చిన వాటిని రైతు సమన్వయ సమితి మండల కన్వీనర్ బుర్రి తిరుపతి తనకు ఇవ్వక లక్షల రూపాయలు వాడుకున్నాడన్నారు. పలుమార్లు చెప్పిన పట్టించుకోవడం లేదన్నారు. కావాలని తనను ఇబ్బందులు పెడుతున్నారన్నారు. గతంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి దృష్టికి తీసుకువెళ్లిన ఎలాంటి ఫలితం లేదన్నారు. కాంట్రాక్ట్ పనులకు పెట్టుబడి పెట్టి తీవ్రంగా నష్టపోయామన్నారు. తమ సొంత పార్టీ నాయకులు ఇలా చేయడం సరికాదన్నారు. ఇందుకు మనస్థాపం చెందే తాను పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు కృష్ణారెడ్డి పేర్కొన్నారు. కాగా కొన్ని సంవత్సరాల పాటు తనతో పార్టీలో ఉంటూ సహకరించిన బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలకు కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం

నర్సంపేట, జులై 28, ప్రభాతవార్త



పట్టణంలోని జూనియర్ కళాశాలలో 1982-84లో ఇంటర్ పూర్తి చేసుకున్న విద్యార్థులు ఆత్మీయ కలయిక ఆదివారం నర్సంపేటలో జరిగింది. ఈ సందర్భంగా ఇంటర్ చదువుతున్న నాటి రోజులను గుర్తు చేసుకున్నారు. ఇంటర్ పూర్తి చేసి 40 ఏళ్లుగా ప్రతి రెండేళ్లకోమారు కలియికను కలిపించుకుంటూ కష్టంలో ఉన్న నాటి మిత్రులను ఆదుకోవాలని నిర్ణయం తీసుకున్నారు. నాటి ఇంటర్ విద్యార్థుల కుటుంబంలో ప్రతి వేడుకలకు హాజరవుతూ అందరికి ఆదర్శంగా నిలుస్తున్నారు. అనంతరం తోటి మిత్రుల్లో రిటైర్ అయిన వారిని ఘనంగా సత్కరించారు. 40 ఏళ్ల కలయిక సందర్భంగా గుర్తు ఉండే విధంగా ఫోటోలను తీసుకున్నారు.

## మృతుని కుటుంబాన్ని మెపా పరామర్శ

దుగ్గొండి, జులై 28, ప్రభాతవార్త

మండలంలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బూసాని బుచ్చయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతుని కుమారులు స్వామి రాజేష్‌ల కుటుంబాన్ని మెపా ఆధ్వర్యంలో ఆదివారం పరామర్శించారు. మెపా టీజీ ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్ పరామర్శించి ఎలా మృతి చెందారో వివరాలు అడిగి తెలుసుకున్నారు. మృతుని కుటుంబానికి మనోధైర్యం కల్పించారు.ఈ పరామర్శలో ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు డ్యాగల శ్రీనివాస్, ముదిరాజ్ మోపా జిల్లా కార్యదర్శి పెండ్యాల కృష్ణముదిరాజ్, డివిజన్ అధ్యక్షులు పెండ్యాల యాదగిరి ముదిరాజ్, యూనియన్ గౌరవ అధ్యక్షులు కుమార్, కొలువుల రాజమల్లు, బుస్సాని స్వామి, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# తొర్రూరు వార్త

## బెల్లయ్య నాయక్‌కు సన్మానం

నెల్లికుదురు,జూలై 29,ప్రభాతవార్త



ఇటీవల కాంగ్రేస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక తెలంగాణ గిరిజన కోఆఫరేటివ్ ఫైనాన్సు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కమిటీ చైర్మెన్‌గా తేజావత్ బెల్లయ్యనాయక్ నియామకం అయ్యారు.ఈ క్రమంలో మొదటి సారిగా మానుకోట జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా కాంగ్రేస్ పార్టీ జిల్లా ఉపాధ్యక్షులు బాలాజీ నాయక్ విలేకరులతో మాట్లాడుతూ.......జిల్లా కేంద్రంలో నిర్వహించిన సన్మాన కార్యక్రమంలో తమతోపాటు మండలానికి చెందిన కాంగ్రేస్ పార్టీ సీనియర్ నాయకులు సత్యపాల్‌రెడ్డి,జిల్లా ప్రధాన కార్యదర్శి కాసం లక్ష్మారెడ్డి,మాజీ వైస్ ఎంపిపి జెల్ల వెంకటేష్‌లు బెలయ్యనాయక్‌ను శాలువాతో సన్మానించారు. ఎస్టీసెల్ మండల అధ్యక్షులు శ్రీనివాస్ నాయక్‌లతోపాటు కాంగ్రేస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బెల్లయ్యనాయక్‌కు ఎల్‌ఎచ్‌పిఎస్ సన్మానం

నెల్లికుదురు,జూలై 29, ప్రభాతవార్త



తెలంగాణ గిరిజన కోఆఫరేటివ్ ఫైనాన్సు డెవలప్‌మెంట్ కార్పోరేషన్ కమిటీ చైర్మెన్‌గా తేజావత్ బెల్లయ్యనాయక్ నియామకం అయ్యారు.ఈ క్రమంలో మొదటి సారిగా మానుకోట జిల్లా కేంద్రానికి విచ్చేసిన సందర్భంగా జిల్లా కేంద్రంలో ఘనంగా సన్మాన కార్యక్రమం నిర్వహించారు.ఈ సన్మాన కార్యక్రమంలో ఎల్‌ఎచ్‌ఎపిఎస్ మండల అధ్యక్షులు జాటోతు వీరన్ననాయక్‌తోపాటు ఎల్‌ఎచ్‌పిఎస్ సీనియర్ నాయకులు గుగులోతు నారాయణలు పాల్గొని సంఘం పక్షాన బెల్లయ్యనాయక్‌కు సన్మానించినట్లు వారు తెలిపారు.

## ఆరు గ్యారెంటీల అమలే కాంగ్రెస్ లక్ష్యం

నర్సింహులపేట, జూలై 29, ప్రభాతవార్త



కాంగ్రేస్ పార్టీ గత ఎన్నికల్లో ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయడమే లక్ష్యంగా తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ముందుకు పోతున్నారని మండల పార్టీ నాయకులు రఫీ అన్నారు.ఈ సందర్భంగా విలేకరులతో మాట్లాడుతూ... కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారెంటీల అమలులో బాగంగా నేటి వరకు ఉచిత బస్సు,రూ.5వందలకే గ్యాస్, గృహలక్ష్మి, రుణమాఫీ,రైతు భరోసాలను అమలు చేస్తుందన్నారు.ఈ క్రమంలో ఇందిరమ్మ ఇండ్ల మంజూరి,ప్రతి తండాకు రోడ్ల సౌకర్యం కల్పించడంతో ఎమ్మెల్యే డాక్టర్ రామచంద్రూనాయక్ అభివృద్ధిలో డోర్నకల్ నియోజకవర్గం దూసుకపోతుందన్నారు.

# ముగ్గురు గంజాయి సేవిస్తున్న నేరస్తుల అరెస్ట్

*వరంగల్ క్రైమ్, జూలై 28, (ప్రభాతవార్త) :*

వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని కేయుసి పోలీస్ స్టేషన్ పరిధిలో కెయుసి పోలీసులు ఆదివారం ఎస్ఐ రాజ్ కుమార్ మరియు సిబ్బంది షబ్బీర్, శ్యామ్ రాజ్, రజిని కుమార్, మరియు సతీష్ కుమార్‌లతో కలిసి ముగ్గురు గంజాయి అమ్ముతున్న దొంగలను అరెస్టు చేశారు. ఔటర్ రింగ్ రోడ్ మీదుగా రెడ్డిపురం రోడ్డు వైపు పెట్రోలింగ్ చేయుటకు వెళ్లగా పెగడపల్లి గ్రామం వద్ద చెట్ల పొదల మధ్యలో ముగ్గురు యువకులు కూర్చుని గంజాయి సేవిస్తున్నారు. వెంటనే ఆ ముగ్గురిని కేయూ ఎస్సై రాజకుమార్ ఆధ్వర్యంలో వారిని విచారించగా పుల్లూరి రాజేష్ ఖానాపూర్, పసావత్ అనిల్, రాగం పేట, ఖానాపూర్, ఆలువాల విపిన్ కుమార్ ఎల్లాయిగూడెం చిన్నారావుపేట చెందిన వారిగా గుర్తించారు. వారి వద్ద నుండి సుమారు 50 గ్రాముల ఎండు గంజాయి, 2 మొబైల్ ఫోన్లు స్వాదీనం చేసుకొని కేయూ పోలీస్ స్టేషన్‌కు తరలించి కేసు నమోదు చేసి అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించడంమైనది. ఈసందర్భంగా కేయూ ఇన్స్‌పెక్టర్ సంజీవ్ గారు మాట్లాడుతూ ప్రస్తుతం గంజాయి మీద ఉక్కుపాదం మోపడం కోసం దానిని నివారించడం కోసం మనరాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారి ఆధ్వర్యంలో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా గంజాయి మరియు ఇతర మత్తు పదార్థాలను నిర్మూలించడమే లక్ష్యంగా పోలీస్ వ్యవస్థ అహర్నిశలు కష్టపడుతుందని యువత చెడు మార్గంవైపు వెళ్లకుండా అందరు గంజాయి నిర్మూలనలో భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కేసు దర్యాప్తులో భాగమైన సిబ్బందిని కేయు సి ఇన్స్‌పెక్టర్ సంజీవ్ ఈ సందర్భంగా అభినందించారు.



# లోగుట్టు...'గుట్కా'కెరు

**-నిబంధనలను పట్టించుకోని వ్యాపారులు**

**-గుట్కా ప్రియుల డిమాండ్‌ను సొమ్ము చేసుకుంటున్న అక్రమార్కులు**

**-చూసిచూడనట్లు వ్యవహరిస్తున్న పోలీసులు**

*పరకాల- (ప్రభాతవార్త):*

నిషేధం ఉన్నా పొగాకు ఉత్పత్తులు ప్రాణాంతకమైనవి. క్యాన్సర్ ఊపిరితిత్తులు, కాలేయం భారిన పడుతున్నారు. ప్రభుత్వం గుట్కాలను నిషేధించింది. ఈ హెచ్చరికతో కొత్త మేర ప్రజల్లో చైతన్యం వచ్చినా... గించుకొని... కొందరు వ్యాపారులు గుట్టు చప్పుడు కాకుండా... గుట్కా దందా కొనసాగిస్తున్నారు. పొరుగు రాష్ట్రాల నుంచి విచ్చలవిడిగా వీటిని తీసుకువచ్చి కొత్త మార్గల ద్వారా విక్రయాలు సాగిస్తూ లక్షలు సంపాదిస్తున్నారు. కిరాణ దుకాణాలు.. అన్ని షాపులలో అడ్డూ అదుపు లేకుండా గుట్కాలను విక్రయిస్తున్నారు. పరకాల పట్టణాన్ని అడ్డాగా మల్చుకొని అక్రమ వ్యాపారం సాగుతోంది. స్థానికులతో పాటు ఇతర ప్రాంతాల నుంచి బతుకుదెరువు కోసం వచ్చిన యువకులను టార్గెట్ చేసుకొని గుట్కా వ్యాపారం సాగుతుంది. పోలీసులకు అనుమానం రాకుండా ద్విచక్ర వాహనాలపై పాను షాపులకు, కిరాణా షాపులకు హోల్‌సేల్ వస్తువులు విక్రయించే వ్యక్తుల్లా వెళ్లి గుట్కా విక్రయాలు నిర్వహిస్తున్నారు.

**-వలస కూలీలు... యువతే లక్ష్యం...**

పట్టణానికి బీహార్, ఉత్తర్‌ప్రదేశ్ తదితర ప్రాంతాల నుంచి పనుల కోసం ఇతర రాష్ట్రాల నుంచి వలస కార్మికులు పరకాలలో నివసిస్తున్నారు. బీహార్ ఒరిస్సా జార్కాండ్, ఛత్తీస్‌గడ్ తదితర ప్రాంతాల నుంచి వచ్చిన కార్మికులు గుట్కా ఎక్కువగా వినియోగిస్తున్నారు. పరిభారం అధికంగా ఉండడంతో గుట్కా మత్తులో తమ అలసటను మర్చిపోతుంటారు. ఈ క్రమంలో దిగుమతి అవుతున్న గుట్కా ప్యాకెట్లను స్థానికుల కంటే అధికంగా వారికే సరఫరా చేస్తున్నట్లు తెలుస్తోంది. పట్టణంలోని పాన్ షాపులు, కిరాణం దుకాణాల్లో గుట్కా విక్రయాలపై పోలీసులు తనిఖీలు నిర్వహిస్తే పెద్ద మొత్తంలో పట్టుబడే అవకాశాలు ఉన్నట్లు పలువురు అభిప్రాయ పడుతున్నారు.

**-జోరుగా గంజాయి దందా...**

పరకాల పట్టణంలో గంజాయి దందా జోరుగా సాగుతోంది. గంజాయి గమ్మత్తు యువతను తప్పుదోవ పట్టిస్తోంది. పేరొందిన నగరాల్లో కనిపించే హుక్కా సంస్కృతి ఇప్పుడు పల్లెలకు పట్టణాలకు ప్రకాంది. కొంత మంది యువకులు, విద్యార్థులు బానిసలుగా మారి జీవితాలను నాశనం చేసుకుంటున్నారు. ఉన్నత మధ్యతరగతి యువత సరదాగా ప్రారంభిస్తున్న గంజాయి వాడకం క్రమేపి పెరిగి వారిని బానిసలుగా మర్చాస్తుంది. కొన్నాళ్ళుగా పరకాల పరిసర ప్రాంతాల్లో గంజాయి పాటు హుక్కా మత్తు గుట్టు చప్పుడు కాకుండా సాగుతోంది. వీరిలో విద్యార్థులు అధిక శ్శాతం ఉన్నట్లు ప్రచారం జరుగుతోంది. మెడిసిన్, ఇంజినీరింగ్, పీజీ, డిగ్రీ విద్యార్థులే కాకుండా ఇంటర్ పాఠశాల విద్యార్థులు ఈమత్తు భారిన పడుతున్నట్లు తెలుస్తోంది

# మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాంకు ఘననివాళి

*రాజాపేట, (ప్రభాతవార్త) :*

మాజీ రాష్ట్రపతి అబ్దుల్‌కలాం వర్ధంతిని పురస్కరించుకుని రాజాపేటలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పాశం భాస్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. రాజాపేట శ్రీరామకృష్ణ సాయి మందిరం వద్ద ఏర్పాటు చేసిన బీజేపీ మండల విస్తృత స్థాయి సమావేశం దాచేపల్లి రాజు అధ్యక్షతన జరగగా పాశం భాస్కర్ పాల్గొని అబ్దుల్‌కలాం దేశానికి చేసిన సేవలను కొనియాడారు. అదేవిధంగా రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలు రానున్నాయని, పార్టీ బలోపేతం కావడానికి ముఖ్యంగా గ్రామాల్లో, వార్డు సభ్యులు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ఎంపీపీ, జడ్పీటీసీలు గెలవాలని, అందుకోసం కార్యకర్తల కృషి ఎంతో అవసరమని అన్నారు. గ్రామాల్లో పార్టీ పటిష్టమైతే రాబోయే కాలంలో ఎమ్మెల్యే, ఎంపీలు, పార్టీ అభ్యర్థులు సులభంగా గెలవచ్చునని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి ఊట్కూరి అశోక్‌గౌడ్, ఎల్బీనగర్ ప్రభారి ఏసిరెడ్డి రాజశేఖర్‌రెడ్డి, ఆలేరు ఇంచార్జ్ కాసుగంటి శ్రీనివాస్‌రెడ్డి, ఎస్టీ సెల్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనునాయక్, బీజేపీ జిల్లా మహిళా విభాగం అధ్యక్షురాలు బుల్లెట్ మాధురిచంద్ర, మాజీ అధ్యక్షుడు క్రాంతి బాల్‌రెడ్డి, ఓబీసీ సంఘం జిల్లా కార్యదర్శి కుమ్మరి లక్ష్మణ్, పొన్న సంతోష్, జన సిద్ధులు, శంకర్, దిడ్డినరసింహులు, తదితరులు పాల్గొన్నారు.

# ఎస్సై నాగుల ఉపేందర్‌కు ప్రజాసేవా సమితి సత్కారం

*రాజాపేట, (ప్రభాతవార్త) :*

రాజాపేట మండలం చల్లూరు గ్రామానికి చెందిన ప్రజా సేవా సమితి సభ్యులు ఆదివారం రాజాపేట సబ్ ఇన్స్‌పెక్టర్‌గా వచ్చిన నాగుల ఉపేందర్‌యాదవ్‌ను ప్రజా సేవా సమితి బృందం కలిసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షుడు మాటూరిశ్రీనివాస్‌గౌడ్, ఉప అధ్యక్షుడు దొడ్డిగ రమేష్, జనరల్ సెక్రటరి పోతరాజు శేఖర్, వర్కింగ్ ప్రెసిడెంట్ మాటూరి బాలరాజు, కో.ఆర్డినేటర్ ఘనపురం శ్రీకాంత్, మాటూరి వెంకటేష్‌గౌడ్, యాదారి సర్కిల్ ఎలక్ట్రానిక్ మీడియా 10టీవీ రిపోర్టర్ గుండ్ల వెంకటేశ్‌గౌడ్‌లు స్వాగతం పలికి సన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది, సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు. చల్లూరు, కల్వపల్లి గ్రామాలలో ప్రజా సేవా సమితి చేస్తున్న సేవా కార్యక్రమాలను తెలుసుకున్న ఎస్సై వారిని అభినందించారు.



## నేరాలు-దారుణాలు

# మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం

*ఆలేరు, (ప్రభాతవార్త) :*



ఆలేరుమున్సిపల్ పరిధిలోని 6వ వార్డు బహదూర్‌పేటలో శాంతినగర్ జంగాల కాలనీకు చెందిన కళ్లెం బాలనర్సయ్య ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. విషయం తెలుసుకున్న కాంగ్రెస్ పార్టీ 6వ వార్డు గ్రామశాఖ అధ్యక్షుడు వట్టిపల్లి శ్రీనివాస్ రూ.5వేలు, అంగడి ఆంజనేయులు 50 కేజీల బియ్యం, వట్టిపల్లి సిద్దిమల్లయ్య రూ.1000 మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో పట్టణ అధ్యక్షుడు ఎం.ఏ.ఏజాజ్, సీనియర్ నాయకులు వట్టిపల్లి సిద్దిరాజు, కుళ్ల నర్సింహులు, సత్తయ్య, వల్లపు ఉప్పలయ్య, పల్లె శ్రీనివాస్, వట్టిపల్లి లక్ష్మణ్, వినయ్, కుమార్, రాజేష్, సారయ్య, వెంకటేష్, తదితరులు పాల్గొన్నారు.

# మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించిన బీజేపీ శ్రేణులు

**-హాజరైన మహిళా మోర్చా జిల్లా అధ్యక్షురాలు మాధురిచంద్ర**

*ఆలేరు, (ప్రభాతవార్త) :*



ఆలేరు పట్టణంలోని బీసీ కాలనీలో మహిళలతో కలిసి ప్రధానమంత్రి నరేంద్రమోడీ మన్ కీ బాత్ కార్యక్రమాన్ని మహిళలతో కలిసి మాధురి చంద్ర వీక్షించారు. కార్యక్రమం అనంతరం మహిళలతో మాట్లాడుతూ .. ప్రతి నెల మన్ కీ బాత్ కార్యక్రమాన్ని వీక్షించాలని విజ్ఞప్తి చేశారు. నరేంద్రమోడీ మహిళలకు పెద్ద పీట వేస్తున్నారని, మహిళల కోసం అనేక పథకాలను తీసుకొచ్చారని గుర్తు చేశారు. మహిళా మోర్చా మహిళల సమస్యలపై పోరాటానికి సిద్ధమవుతుందని, మీరంతా కలిసి రావాలని కోరారు. ఈ కార్యక్రమంలో టౌన్ అధ్యక్షురాలు చింతకింది కీర్తి, విజయలక్ష్మి, శైలజ, ప్రమీల, శ్రావణి తదితరులు పాల్గొన్నారు.

# గౌటే ఫౌండేషన్ ఆధ్వర్యంలో బియ్యం పంపిణి

*రాజాపేట, (ప్రభాతవార్త) :*

రాజాపేటకు చెందిన ఇటీవల మరణించిన తాళ్ళపల్లి ఎల్లమ్మ కుటుంబానికి గౌటె లక్ష్మణ్ 50 కిలోల బియ్యం ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో పూసరాజు, వరిమడ్ల కనకయ్య, గుర్రం శ్రావణ్, గౌటె ప్రశాంత్, గౌటె భాస్కర్, గౌటె కృష్ణ, అరుణ్, దారుల నరేష్, తదితరులు పాల్గొన్నారు.



# అందని ద్రాక్షలా గృహజ్యోతి

మొదటి పేజీ తరువాయి

తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడానికి 6గ్యారెంటిలను ఎన్నికల హామిల్లో చేర్చి అధికారంలోకి వచ్చింది. ప్రజా పాలనలో భాగంగా గృహజ్యోతి పథకం నిరుపేద కుటుంబాలకు 200యూనిట్ల వరకు ఉచిత విద్యుత్ పథకం గృహజ్యోతి పథకం జీరో కరెంటు బిల్లు.అనేకమంది ఈ పథకానికి ధరఖాస్తు చేసుకోగా కొంతమందికి ఈ పథకం ప్రతిఫలాలు అందగా మరికొంతమందికి అమలుకాకపోవడంతో వారు తీవ్ర నిరాశలో ఉన్నారు. చిన్నగూడూరు మండలంలో 30నుండి 40శాతం గృహజ్యోతి పథకం అమలుకు అడ్డంకులు ఏర్పడ్డాయి. దీంతో వారు అనేకసార్లు కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని పలువురు ఆరోపి స్తున్నారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న ఆరు గ్యారెంటీల్లో భాగమైన గృహజ్యోతి పథకం అమలుపై అడ్డంకులను తొలగించి అందరికి అందుబాటులో ఉండే విధంగా సమ్యలు పరిష్కరించాలని పలువురు కోరుతున్నారు.

**పున్నపుర్తి వెంకటమ్మ గృహిణి**



మండలకేంద్రానికి చెందిన వెంకటమ్మ తనకు గృహజ్యోతి పథకం వర్తించలేదని తెలిపారు. పేదల కోసం ఏర్పాటు చేసిన ఈ పథకం పేదలకు అందడంలేదని ఆరోపించారు. జీరో బిల్లు అమలుకై ఎంపిడివో కార్యాలయం చుట్టూ తిరిగినా ఫలితం లేదని ఇప్పటి వరకు రూ.1030కరెంట్ బిల్లు కట్టడం జరిగిందని తెలిపారు.

**గాడిపెల్లి కృష్ణవేణి గృహిణి:**



ప్రభుత్వం అందించిన ధరఖాస్తును సక్రమంగా నింపినా అధికారులు ఆన్లైన్లో తప్పులు కొట్టడం వలన తమకు గృహజ్యోతి పథకం వర్తించట్లేదని తెలి పారు. సంబంధిత అధికారులకు పలుమార్లు చెప్పినా ఎవరు పట్టించుకోవడం లేదని తెలిపారు.

**మండల విద్యుత్ అధికారి నవ్య వివరణ**

చిన్నగూడూరు ఏఈ నవ్యను వివరణ కోరగా సర్వీస్ నెంబరు తప్పుగా రాసిన వారి వివరాలను సరిచేయడం జరుగుతుందని, స్థానిక మండల ప్రజాపరిషత్ కార్యాలయానికి వెళ్లి సంప్రదించాలని తెలిపారు. ప్రజాపాలన ధరఖాస్తుల్లో తప్పులు రాస్తే మా దగ్గర సరిదిద్దే అవకాశం లేదని మళ్లీ సెప్టెంబర్, అక్టోబర్ మాసంలో ప్రజా పరిపాలన కార్యక్రమం ఉంటుందని ఆ సమయంలో మళ్లీ ధరఖాస్తు చేసుకోవాలని తెలిపారు.

-మండల అభివృద్ధి అధికారి రామారావు వివరణ:

గృహజ్యోతి పథకం అమలులో భాగంగా ఎవరైతే విద్యుత్ సర్వీస్ నెంబరు తప్పుగా రాసారో వారివి మాత్రమే సరిదిద్దుతున్నామన్నారు. మాకు ఎలాంటి ఎడిట్ ఆప్షన్ రాలేదని సమాచారం వస్తే మండల ప్రజలకు తెలియజేస్తామని తెలిపారు.

# పేదల ఆరోగ్యానికి అధిక ప్రాధాన్యం

## -ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి

పరకాల, జులై 28, ప్రభాతవార్త

పేదల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి అన్నారు. పరకాల పట్టణంలోని క్యాంపు కార్యాలయంలో పరకాల పట్టణం, నడికూడ, పరకాల, మండలాల పరిధిలోని 71 మంఙకి రూ.18లక్షల 62వేల సిఎంఆర్ఎఫ్ చెక్కులను ఆదివారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి మాట్లాడుతూ అనారోగ్య కారణాలతో ప్రైవేటు, కార్పొరేట్ ఆసుపత్రుల్లో చికిత్స పొందిన వారికి ప్రభుత్వం తరుపున బాధ్యతగా ఆర్థిక సాయం అందజేస్తామని తెలిపారు. గత ప్రభుత్వం రోగులకు కనీసం సిఎంఆర్ఎఫ్ నిధులు కూడా ఇవ్వలేదని అన్నారు. బిఆర్ఎస్ హయాంలో సంక్షేమ పథకాలు సక్రమంగా అందక ప్రజలు చాలా ఇబ్బందులు ఎదుర్కొన్నారని ఎద్దేవా చేశారు. కానీ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన తర్వాత సీఎం రేవంత్‌రెడ్డి నాయకత్వంలో ప్రజాపాలనలో అభివృద్ధి, సంక్షేమ పథకాలు నిర్విరామంగా కొనసాగుతున్నాయని తెలిపారు. గత ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో అనాలోచిత నిర్ణయాలతో రాష్ట్రాన్ని అప్పులకుప్పగా మార్చారన్నారు. రైతులకు రుణమాఫీ చేసి రైతుల నేస్తం అని నిరూపించిన కాంగ్రెస్ పార్టీ, బడ్జెట్లో వ్యవసాయ రంగానికి దాదాపు 28 శాతం నిధులు కేటాయింపులు చేసి రైతుల పక్షపాతి అని మరోసారి నిరూపించుకుందన్నారు.



కేంద్ర ప్రభుత్వం వ్యవసాయ రంగానికి 26831 కోట్ల రూపాయలు కేటాయిస్తే కాంగ్రెస్ ప్రభుత్వం ఈ బడ్జెట్లో ఏకంగా 71684 కోట్ల రూపాయలు కేటాయించినట్లు పేర్కొన్నారు. గత ప్రభుత్వ హయాంలోని అప్పులను తీర్చడంతో పాటు సంక్షేమాన్ని కూడా మరవకుండా ముందుకు వెళ్లటం సవాలుతో కూడుకున్న పని కానీ రేవంత్‌రెడ్డి నేతృత్వంలోని ప్రజా ప్రభుత్వం ఇందిరమ్మ రాజ్యం స్థాపనే లక్ష్యంగా ముందుకు సాగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, లబ్ధిదారులు పాల్గొన్నారు.

# దళితుల సంక్షేమమే కాంగ్రెస్ ధ్యేయం

పరకాల, జులై 28, ప్రభాతవార్త

దళితుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని దళజత వర్గాలు ఆత్మగౌరవంతో బతకాలన్నదే ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి లక్ష్యమని పరకాల పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొయ్యడ శ్రీనివాస్, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు బొమ్మకంటి చంద్రమౌళి తెలిపారు. ఎస్సీల సంక్షేమానికి బడ్జెట్లో అధిక నిధులు కేటాయించినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతూ పట్టణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేసి సంబరాలు జరుపుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్, చంద్రమౌళి మాట్లాడుతూ స్వరాష్ట్ర స్వపరిపాలన, నీళ్లు, నిధులు, నియామకాల కొరకు కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణలో పదేళ్లలో ఎస్సీలకు గత ప్రభుత్వం నిర్వీర్యం చేసిందన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నేతృత్వంలో రాష్ట్ర ఎస్సీ సామాజిక వర్గానికి తొలిసారిగా బడ్జెట్లో అధిక నిధులు కేటాయించాలని తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం బడ్జెట్లో ఎస్సీల సంక్షేమానికి ప్రాధాన్యం ఇచ్చి, ఎస్సీ, ఎస్టీల సంక్షేమానికి ప్రత్యేక నిధులు 2024-2025 సంవత్సరానికి రూ.51,982 కోట్లు కేటాయింపు జరిగాయన్నారు. ఆర్థిక సంవత్సరంలో ఎస్సీ సంక్షేమానికి ప్రత్యేక నిధులు మంజూరి చేసినందుకు రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి, ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్‌రెడ్డి, రాష్ట్ర ఎస్సీ కార్పొరేషన్ చైర్మన్ నగరి ప్రీతమ్‌లకు దళిత సంఘాల తరుపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఈర్ల చిన్ని, పట్టణ ఎస్సీ సెల్ నాయకులు, ఏకు రవికుమార్, సోషల్ మీడియా రెండో వార్డు ఇంచార్జి బొచ్చు జెమిని, కాంగ్రెస్ నాయకులు బొచ్చు రవి, గొట్టె రమేష్, మడికొండ వంగల్‌రావు, ఏకు సుధీర్‌బాబు, సూదమల్ల కిషోర్‌కుమార్, నల్లి రవి, గోవింద శ్రీనివాస్, గోవింద జితేందర్, ఒంటేరు కుమార్, తుప్పటి రత్నం, నిఖిల్, తేజ, మడికొండ సంపత్ తదితరులు పాల్గొన్నారు.



# మావోయిస్టు వారోత్సవాల నేపథ్యంలో పోలీసుల విస్తృత తనిఖీలు....

కాటారం, జూలై 28, ప్రభాతవార్త



ఆగస్టు 3 వరకు సరిహద్దు ప్రాంతాలైన కాటారం సబ్ డివిజన్ పోలీసులు అప్రమత్తమయ్యారు. ఎక్కడి వాహనాలను అక్కడే నిలిపివేసి క్షుణ్ణంగా తనిఖీలు చేపడుతున్నారు. అందులో భాగంగానే కాటారం మండల కేంద్రంలో కాటారం ఎస్సై మ్యాక అభినవ్ ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. వాహన పత్రాలను పరిచూస్తూ అనుమానితులను ప్రశ్నించి వదిలేశారు. అసాంఘిక కార్యక్రమాలు తావు లేకుండా పోలీసులు గట్టి బందోబస్తు చర్యలు చేపట్టారు. ఈ తనిఖీల్లో సివిల్ పోలీసులు, సిఆర్పిఎఫ్ జవాన్లు పాల్గొన్నారు.

# అంధుడిని ఆదుకున్న పోలీసులు

మొదటి పేజీ తరువాయి

ఉద్యోగ కర్తవ్యాన్ని నిర్వర్తిస్తూ,మానవ సేవయే మాధవసేవను పాటిస్తున్న



స్థానిక ఎస్సై వెనుకబడిన వర్గాలకు ఆదుకోవడమే లక్ష్యంగా మండలంలోని పెద్దనాగారం గ్రామంలో మండలు నాగన్నకు చిన్నప్పుడే రెండుకండ్లు పోగా, వృద్ధురాలైన తల్లితో గ్రామంలో నివసిస్తున్నాడు. కానీ కుటుంబ పోషనకోసం ఖమ్మం తదితర భస్టాండ్ సెంటర్లలో అడుకుంటూ జీవనకొన సాగిస్తున్న నాగన్న శిథిలావస్థకు చేరకని ఓ వైపు కూలుతున్న చిన్నపాటి ఇల్లు ఇటీవల కురిసిన వర్షాలకు ఇంట్లో నీరు నిలిచి కూలే స్థితిలో ఉండటంతో చలించిన ఎస్సై ఉన్నతాధికారుల సూచనలు,దాతల సహకారంతో అందునికోసం ఇల్లు నిర్మించారు.ఆదివారం జిల్లా ఎస్పీ సుధీర్ రంగనాద్ కేకన్ అఇంటి గృహ ప్రవేశాన్ని కుటుంబ సభ్యులతో కలిసి చేయించారు.ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ....ఇంటి నిర్మాణానికి కృషి చేసిన ఎస్సై సతీష్‌ను అభినందించారు.జిల్లాలో గంజాయి,గుడుంబాను అరికట్టి గంజాయి రహిత జిల్లాగా మార్చేందుకు ప్రతి ఒక్కరు సహకరించాలన్నారు.రోడ్డు ప్రమాధాలు నివారించేందుకు రోడ్డు సెఫ్టీ కార్యక్రమాలు నిర్వహిస్తామన్నారు.యువత ఉజ్వల భవిష్యత్‌కై చదువుకోవడానికి అన్ని విధాలుగా సహకరి స్తామన్నారు.ఈ కార్యక్రమంలో తొర్రూరు సిఐ సంజీవ్,ఎస్సైలు సతీష్, రాజు,కాంగ్రెస్ మండల అధ్యక్షులు జినుకల రమేష్,రామకృష్ణ, రవీందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# సీసీ రోడ్లు లేక అవస్థలు

పరకాల- ప్రభాతవార్త

ప్రభుత్వాలు మారినా తమ కాలనీలో వీధి పరిస్థితి ఇంతేనని కాలనీ వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పరకాల మున్సిపల్ పరిధిలోని 12వ వార్డు ఆకులవాడ కాలనీ వీధుల్లో సీసీ రోడ్లు లేక నరకయాతన పడుతున్నామని చిన్నచినుకు పచ్చిన విధులు బురదమయంగా మారి నడవడానికి ఇబ్బందులు పడుతున్నామని, వృద్ధులు ప్రమాదాలకు గురవుతున్నారని, అధికారులు పన్నులు కట్టించుకుంటున్నారే కానీ మా సమస్యలు మాత్రం పట్టించుకోవడం లేదని, రాత్రి వేళల్లో పాములు, తేళ్ల తిరుగుతున్నాయని బయటకు వెళ్లాలంటేనే భయభ్రాంతులకు గురి కావాల్సి వస్తుందని, ఎన్నికల సమయంలో నాయకులు మా ఓట్లు అడగడానికి వస్తారే తప్ప తాఉ పడుతున్న ఇబ్బందులను పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇకనైనా అధికారులు, స్థానిక 12వ వార్డు కౌన్సిలర్ వెంటనే మా సమస్యలను గుర్తించి ఆ కాలనీల్లో సీసీ రోడ్లు నిర్మించాలని కోరుతున్నారు.